సమావేశము - VIII
వాల్యూము - I
నెం. 7

వెల : రూ. 93.00
08 అక్టోబర్, 2021
శుక్రవారం,
(శక సం. 1943,
ఆశ్వీయుజ శు. - 2)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	జీరో అవర్	...	21
3.	వాయిదా ప్రతిపాదన	...	32
4.	"రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల" పై లఘు చర్చ	...	32

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము - ఏడవ రోజు)

శుక్రవారము, అక్టోబర్ 08, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR.SPEAKER:- Please resume your seats. అందరికీ నమస్కారములు. యధావిధిగా కోవిడ్ నిబంధనలు పాటించాల్సిందిగా గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రశ్న నెం . 880(31)

సర్వశ్రీ గాదరి కిషోర్ కుమార్, కె. మహేష్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన విద్యుత్తు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో సౌర మరియు పవన విద్యుత్తు ఉత్పత్తి వివరాలు ఏమిటి;

(ఆ) వచ్చే మూడు సంవత్సరాలలో నిర్ధారించిన సౌర మరియు పవన విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యాలు ఏమిటి;

(ఇ) సంప్రదాయేతర విద్యుచ్ఛక్తి వనరుల ప్రవర్ధన కొరకు చేపడుతున్న చర్యలు ఏమిటి;

(ఈ) మునిసిపాలిటీలలో ఉండే వ్యర్థాల నుండి విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఉ) ఆ వివరాలేమిటి?

విద్యుత్తు శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి) :- (అ) తెలంగాణ రాష్ట్ర స్థాపిత సామర్థ్యం. (01.09.2021 తేదీ నాటికి)

సౌర విద్యుత్తు : 3913 మెగావాట్లు

పవన విద్యుత్తు: 128 మెగావాట్లు

(ఆ) 2022-23 నాటికి 6246 ఎం.డబ్లు సౌర విద్యుత్తు సామర్థ్యాన్ని కలిగి ఉండాలని యోచించడమయింది.

(ఇ) (1) టిఎస్ఇఆర్‌సి నోటిఫై చేసిన విధంగా "నెట్ మీటరింగ్ రెగ్యులేషన్ల" ప్రకారం సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

(2) టిఎస్ఇఆర్‌సి నోటిఫై చేసిన విధంగా పురపాలక ఘన వ్యర్థాలు (ఎరెస్‌డబ్ల్యు) మరియు ఆండిఎఫ్ ఆధారిత విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవడమవుతున్నది.

(3) రాష్ట్రంలో సాంప్రదాయేతర ఇంధన కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు వినియోగదారు అవగాహన / వినియోగదారు సౌకర్యార్థ కార్యక్రమాలను చేపట్టడమవుతున్నది.

(ఈ) అవునండీ. అట్టి ప్రతిపాదనలను ప్రోత్సహించడవు తున్నది.

(ఉ)

మంజూరైన పురపాలక వ్యర్థ 76.0 మెగావాట్లు

ఇంధన ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రాజెక్టులు	38.4 మెగావాట్లు
ప్రస్తుతం నిర్వహణలో ఉన్నవి	19.8 మెగావాట్లు

శ్రీ గాదరి కిషోర్ కుమార్ :– అధ్యక్షా, సౌర మరియు పవన విద్యుత్తుకు సంబంధించి 2014 సంవత్సరం వరకు ఉన్న సామర్థ్యం తరువాత ఈ ఏడు సంవత్సరాల్లో వచ్చిన అభివృద్ధి ఏమిటి, ఈ లక్ష్యాలు 2022 నాటికి 6246 మెగావాట్లుగా పెట్టుకున్నామని అంటున్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో దాదాపుగా 2500 మెగావాట్ల సామర్థ్యం పెరిగిందని అన్నారు. ఆ ప్రణాళిక ఏ విధంగా రూపొందించే అవకాశం ఉందనే అంశాలపై మంత్రిగారు స్పష్టత ఇస్తే బాగుంటుంది. రూఫ్‌టాప్ సోలార్‌కి సంబంధించి ఏమైనా ప్రోత్సాహకాలు ఉంటే ఎలాంటి ప్రోత్సాహకాలు ఉన్నాయనే వివరాలను సభ దృష్టికి తీసుకువస్తే బాగుంటుంది. నెట్ మీటరింగ్ ద్వారా ఎన్ని కిలోవాట్లు లేదా మెగావాట్ల వరకు వినియోగదారులకు అనుమతి ఇస్తారనే అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

ప్రభుత్వ భవనాలకు సంబంధించి సోలార్ ప్లేట్లను పెట్టుకుని సోలార్ విద్యుత్తును పెంచే ప్రతిపాదన ఏమైనా ఉందా? గతంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లేట్లను అమర్చడం వంటి ఆలోచన ఏమైనా చేశారా అనే విషయంలో స్పష్టత ఇస్తే బాగుంటుంది. సోలార్‌కి సంబంధించిన పాలసీ, విండ్ ఎనర్జీకి సంబంధించిన పాలసీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అడాప్ట్ చేసుకున్నదా అనే వివరాలను ఇస్తే బాగుంటుందని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. మహేష్‌రెడ్డి :– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత విద్యుత్తు సమస్యలను శాశ్వతంగా తీర్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యుత్తు అనేది నిత్యావసర వస్తువుతో సమానం. ఒక్క నిమిషం విద్యుత్తు లేకపోతే ఉండలేని పరిస్థితులు ఉన్నాయి. మన ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్తు సమస్యను తీర్చి శాశ్వత పరిష్కారం చేసింది. కొత్తగా సోలార్ మరియు పవన విద్యుత్తు అవసరాలను మొదట్లో పెంచాము. తరువాత రానున్న మూడేళ్లకాలంలో సామర్థ్యాన్ని పెంచాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రణాళిక చేస్తున్నారు. ప్రైవేటు పరిశ్రమలు, పెట్రోల్ బంకుల వారు ఎంతోమంది రూఫ్‌టాప్‌ని చేసుకుంటున్నారు. ఇప్పుడు గృహ అవసరాలకు కూడా ఇస్తున్నాము. దానిని ఇంకా పెంచే విధంగా సబ్సిడీలేమైనా ఇస్తున్నామా, ఈ సామర్థ్యాన్ని ఏ విధంగా పెంచుతామో గౌరవ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:– అధ్యక్షా, 2023 నాటికి ఏయే ప్రాజెక్టులను చేపడుతున్నారని గౌరవ సభ్యులు అడిగారు. 2023 నాటికి "ఎన్‌టిపిసి", "సెకి(Solar Energy Corporation Of India Ltd)" ద్వారా 2092 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి ఇవ్వడానికి వాళ్లు సంసిద్ధత వ్యక్తం చేశారు. వారితో ఒప్పందం కూడా చేసుకోవడం జరిగింది. రూఫ్‌టాప్ మరియు ఇతర పద్ధతుల ద్వారా 261 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవాలని ప్రణాళిక పెట్టుకోవడం జరిగింది. రూఫ్‌టాప్ మరియు నెట్ మీటరింగ్‌కి సంబంధించి ప్రోత్సాహకాలు ఉన్నాయా అని గౌరవ సభ్యులు అడిగారు. రూఫటాప్‌లో 3 కిలో వాట్ల వరకు పెట్టుకునే గృహ వినియోగదారులకు 40 శాతం సబ్సిడి ఇవ్వడం జరుగుతున్నది. 3 నుండి 10 కిలో వాట్ల వరకు పెట్టుకున్న వినియోగదారులకు 40 శాతం సబ్సిడి ఇవ్వడం జరుగుతున్నది. అయితే ఒక కిలోవాట్ నుండి ఒక మెగావాట్ వరకు నెట్ మీటరింగ్ పద్ధతి ద్వారా పెట్టుకునే అవకాశం ఏ వినియోగదారులకైనా ఉంది. కానీ, సబ్సిడీ మాత్రం 3 కిలోవాట్ల వరకు 40 శాతం, 10 కిలోవాట్ల వరకు 20 శాతం సబ్సిడి ఉంది. ఆ పైన సబ్సిడి లేదు. వాళ్లు సొంతంగానే పెట్టుకోవాల్సి ఉంటుంది. నెట్ మీటరింగ్‌లో గృహ వినియోగదారులకు సంబంధించి వారు ఎంతైతే లోడ్ కావాలని అప్లికేషన్ పెట్టి తీసుకుంటారో ఆ విధంగా వాళ్లు ఇల్లు నిర్మించుకున్నప్పుడే 5 మెగావాట్ల విద్యుత్తు అవసరముంటుందని అప్లికేషన్ పెట్టుకుని అనుమతి తీసుకుంటే 5 కిలోవాట్ల వరకు సోలార్ పద్ధతిలో నెట్ మీటరింగ్ ద్వారా పెట్టుకోడానికి అనుమతులు లభిస్తాయి. ఎవరైతే నెట్ మీటరింగ్ ద్వారా ప్రొడ్యూస్ చేసి మాకు సప్లై చేస్తారో వాళ్లు ఉత్పత్తి చేసిన విద్యుత్తు గ్రిడ్‌కు వెళుతుంది.

వాళ్లు వాడుకున్నప్పుడు గ్రిడ్ నుండి వాళ్లకు మరల విద్యుత్తు వస్తుంది. ఒకటే మీటర్ ద్వారా రెండు అవకాశాలు ఉంటాయి. చివరిగా వాళ్లు నెల నెలా ఎంత విద్యుత్తును వాడుకున్నారు, ఎంత విద్యుత్తును గ్రిడ్‌కు రిటన్ ఇచ్చారనే విషయాలు ఆ నెట్ మీటరింగ్‌లో నమోదు అవుతాయి. వాళ్లు గ్రిడ్‌కి సప్లై చేసిన దానిని తీసేసి మిగిలిన విద్యుత్తు వినియోగానికి మేము బిల్లు ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ ఏదైనా కారణంచేత వినియోగదారులు ఎక్కువ విద్యుత్తును వినియోగించుకోకపోతే, ఇంటికి తాళం పెట్టుకుని ఎక్కడికైనా వెళ్లడం వంటివి జరిగినప్పుడు వారు సప్లై చేసిన విద్యుత్తు ఎక్కువ ఉంటే, ఆరు నెలలకు ఒకసారి మదింపు చేసి ఆరు నెలల తరువాత వారికి అడ్జెస్ట్ చేయడం జరుగుతుంది. మిగిలిన డబ్బులు వారికి ఇవ్వడం జరుగుతుంది.

10.10 ఉ. నెట్ మీటరింగ్ విధానం ఎక్కడా చిన్న ఇబ్బంది లేకుండా చాలాబాగా పని చేస్తున్నది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కూడా నెట్‌మీటరింగ్ వ్యవస్థ ద్వారా రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్తు విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. హైదరాబాద్ మరియు ఇతర ప్రాంతాలలోని అనేక ప్రభుత్వ ఆఫీసులలో రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేయడం జరుగుతున్నది. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లల్లో, కొన్ని స్కూళ్లల్లో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని స్కూళ్ల నుంచి విద్యాశాఖమంత్రిగారికి, మాకు కూడా పిటిషన్లు వస్తున్నాయి. స్కూళ్లల్లో కరెంటు బిల్లు కట్టలేకపోతున్నాము, విద్యుత్తు కట్ చేస్తున్నారని చెప్తున్నందున అన్ని పాఠశాలలకు కూడా రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్తు విధానాన్ని ప్రోత్సహిస్తున్నాము. గౌరవ శాసన పరిషత్తు, శాసన సభ సభ్యుల నియోజకవర్గాలకు సంబంధించిన గ్రామాలలో వారి నిధుల నుంచి కూడా రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది. ఈ విధంగా సభ్యులందరూ ప్రోత్సహిస్తే గ్రామాలలోని పాఠశాలలలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 40శాతం ఏసిడిపి నిధులు కూడా పాఠశాలలకే ఉపయోగించమని చెప్పడం జరిగింది. గౌరవ శాసన పరిషత్తు, శాసన సభ సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ రకంగా సహకరించడం ద్వారా గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించినట్లు అవుతుంది అదే విధంగా వాళ్ల సమస్యను కూడా పరిష్కరించినవాళ్లవుతారు. రాబోయే కాలంలో తప్పకుండా గ్రీన్ ఎనర్జీని పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

విండ్ ఎనర్జీని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి చాలా తక్కువ అవకాశాలు ఉన్నాయి. అది డిపెండబుల్ పవర్ కాదు పైగా ఒక్కొక్కసారి గ్రిడ్ కూడా దెబ్బతినే అవకాశం ఉన్నది. ఎందుకంటే అనుకోకుండా గాలి రావడం వల్ల విద్యుత్తు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది సడన్‌గా విద్యుత్తు ఉత్పత్తి తక్కువ కావడం జరుగుతుంది. పవన విద్యుత్తును ప్రోత్సహించే రాష్ట్రాల వారే ఇబ్బందిపడుతున్నారు. చాలా తక్కువ ప్రాంతాలలోనే దీనిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. హైదరాబాదు, రంగారెడ్డి చుట్టు ప్రక్కల ఉన్న మెదక్ జిల్లాలలో నేషనల్ విండ్ ఎనర్జీ వారు సర్వే చేయడం జరిగింది. ఈ ప్రాంతాలలో భూముల ధరలు బాగా ఎక్కువగా ఉన్నందున వాయబుల్ కాదు కాబట్టి ఎవరూ కూడా ముందుకు రావడం లేదు. సోలార్ విద్యుత్తునే రాష్ట్రంలో ఎక్కువగా ప్రోత్సహించడం జరిగింది.

మున్సిపల్ వ్యర్థాల నుంచి ఇంధన ఉత్పత్తికి సంబంధించిన ప్రతిపాదనలు వస్తున్నాయి. జవహర్‌నగర్‌లో మాత్రమే దాదాపు పంతొమ్మిదిన్నర మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాము. దానికి సంబంధించి ఇతర ప్రతిపాదనలు వచ్చాయి కానీ, ఎందుకో వాళ్లు ఉత్సాహంగా ముందుకు రాలేకపోతున్నారు. ఇంకా కొంత ఆర్ అండ్ డి జరుగుతున్నది. తక్కువ ఖర్చుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఆలోచన చేస్తున్నారు. చాలా మంది ఎంక్వైరీస్‌కి వచ్చి వెళుతున్నారు. ప్రభుత్వం ఎంత ప్రోత్సహించినా చాలా మంది ముందుకు రావడం లేదు. తప్పకుండా మున్సిపల్ వ్యర్థాల నుంచి ఇంధనం ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే, ఇది ప్రపంచమంతా ఎదుర్కొంటున్న పెద్దసమస్య. మొదలు స్మశానవాటికలకు సంబంధించి మొదటి సమస్య అయితే,

మున్సిపల్ వ్యర్థాలను ఏమి చేయాలనే మరో పెద్ద సమస్యగా మారింది. డిస్‌పోజల్ ద్వారా వందలు వేల ఎకరాలు ఆక్రమించుకుంటూ పోతున్నారు. మానవులు ప్రతి రోజూ వారి నివాసం నుంచి 30శాతంపైగా వేస్ట్ వస్తున్నది. దీనికి సంబంధించి కూడా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆర్ అండ్ డి ప్రకారం ముందుకుపోతాము. కొత్తగా ఏమైనా ప్రతిపాదనలు వస్తే వీలైనంతమేరకు ఖర్చు తగ్గిస్తూ, టెక్నాలజీ గురించి చెప్పడానికి ఎవరు ముందుకు వచ్చినా ప్రోత్సహించడానికి మేము సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.806(32)

సర్వశ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి, వి.ఎం.అబ్రహం, రాథోడ్ బాపూరావు, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) 2021, వానాకాలంలో మార్కెటింగు సీజనులో రైతుల నుండి పత్తిని సేకరించడానికి తీసుకున్న చర్యలేమిటి;

(ఆ) దేశంలో పత్తి సేకరణలో తెలంగాణ రాష్ట్రం ఏ స్థానంలో ఉంది;

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు (శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి) :- (అ) 2021 వానాకాలం మార్కెటింగు సీజనులో పత్తి సేకరణ కోసం ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

(i) రాష్ట్రంలోని అన్ని (376)జిన్నింగ్ మిల్లులను పత్తి సేకరణ కేంద్రాలుగా నోటిఫై చేయడం.

(ii) 2021-22సీజన్‌కుగాను పత్తికి కనీస మద్ధతు ధర (ఎమ్ఎస్‌పి) కార్యకలాపాల నిమిత్తం ఆన్‌లైన్ కాటన్ సాఫ్ట్‌వేర్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్‌ను సమకూర్చడం.

(iii) కనీస మద్ధతు ధరను (ఎమ్ఎస్‌పి) సాధించడానికి వాస్తవ సగటు నాణ్యతను (ఎఫ్ఏక్యూ) నిర్వహించడం కోసం రైతులకు అవగాహన కల్పించడం.

(ఆ) గత రెండు సంవత్సరాలుగా కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(CCI) ద్వారా పత్తి సేకరణలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది.

(ఇ) గత రెండు సంవత్సరాల పత్తి సేకరణ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) 2019-20 మార్కెటింగు సీజనులో, 11,749 కోట్ల విలువైన 21.62 లక్షల మెట్రిక్ టన్నుల(LMTs) పత్తిని 9,14,794 (తొమ్మిది లక్షల పధ్నాలుగు వేల ఏడు వందల తొంభై నాలుగు) మంది రైతుల నుండి సేకరించడమయింది.

(ii) 2020-21 మార్కెటింగు సీజనులో, 10,167 కోట్ల విలువైన 17.89 లక్షల మెట్రిక్ టన్నుల (LMTs) పత్తిని 5,49,136 (అయిదు లక్షల నలభై తొమ్మిది వేల నూట ముప్పై ఆరు) మంది రైతుల నుండి సేకరించడమయింది.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువగా పత్తి పంటను పండిస్తున్నారు. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులను చూస్తుంటే మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ లేని పక్షంలో ప్రభుత్వమే ప్రొక్యూర్‌మెంట్ చేసి సిసిఐ ద్వారా కొనుగోలు చేసి రైతులకు కొంత సహకారాన్ని అందించింది. ప్రత్తిని నిన్న రూ.7,500లకు కొనుగోలు చేయడం జరిగింది. జిన్నింగు పరిశ్రమల వారు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అందులో ప్రధానంగా పరిశ్రమలకు సంబంధించిన ఇన్‌సెంటివ్స్ పెండింగులో ఉన్నాయి. దాదాపు ఒక్కొక్క పరిశ్రమకు కోటి రూపాయల వరకు ఇవ్వాలని చెబుతున్నారు. గతంలో సిసిఐ కొనుగోలు చేసినందున పరిశ్రమ మీద ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉండేది. ఈసారి మాత్రం వ్యాపారస్తులే ట్రేడింగ్ చేయాలి కాబట్టి వారికి ఇన్‌సెంటివ్స్‌ను త్వరగా చెల్లించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పవర్ టారిఫ్ విషయంలో అడిషనల్‌గా పవర్ కన్స్యూమ్ చేయడం వల్ల ఒక్కొక్క మిల్లుకు సుమారు రూ.30లక్షల రూపాయల పెనాల్టీలు ఇంపోజ్ చేయడం జరిగింది. గతంలో గౌరవ మంత్రిగారి దృష్టికి కూడా తీసుకెళ్లినప్పుడు పెనాల్టీలను

డ్రాప్ చేస్తామని చెప్పారు. ఇంతవరకు అది అమలు కాలేదు. పవర్ టారిఫ్ విషయంలో ప్రక్కరాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో జిన్నింగ్ ఇండస్ట్రీలకు ఒక యూనిట్‌కు రెండు రూపాయల చొప్పున తక్కువ ధరకు ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు అది అమలుకాలేదు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. కాటన్ కార్పొరేషన్ సంస్థ వారందరూ కలిసి ఒక అసోసియేషన్ పెట్టుకున్నారు. దానికి ఒక ఎకరం భూమిని ఇస్తే బాగుంటుంది. కేంద్రప్రభుత్వ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ద్వారా ఒక ల్యాబ్‌ను, ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మిల్లర్స్‌కు అదే విధంగా రైతులకు అనుసంధానంగా ఉండడానికి ఆ అసోసియేషన్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రభుత్వ ధరకు ఒక ఎకరం స్థలం కేటాయించమని వారు కోరుతున్నారు. టెక్స్‌టైల్ ఇండస్ట్రీ వాళ్లే ఆర్థిక సహకారాన్ని అందిస్తారు కాబట్టి ఈ విషయంపై ఆలోచన చేయమని కోరుతున్నారు.

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఏమంటే, రైతులకు అవగాహన లేకపోవడం వల్ల మాయిశ్చర్ ఎక్కువగా జిన్నింగ్ ఇండస్ట్రీలకు వరకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంలో ట్రేడర్స్ దాన్ని ఆసరాగా చేసుకుని ధరలు కట్ చేస్తున్నందున ప్రతి సీజన్ మొదలులోనే ప్రతి గ్రామపంచాయతీలలో మాయిశ్చర్ పర్సన్‌టేజ్ దానికి సంబంధించిన వివరాలు ఎప్పుడు మార్కెట్ ఆన్‌లో ఉంటుంది, ఆఫ్‌లో ఉంటుందనే విషయాన్ని విస్తారంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంటుంది.

10.20 ఉ. వ్యాపార వర్గాలు దీనిని ఆసరాగా చేసుకుని రైతులకు నష్టం కలిగించే అవకాశవుంటుంది. వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖ అనుసంధానంతో రైతులు మరియు అక్కడ ఉండే ఇండస్ట్రీస్‌తో మార్కెటింగ్ శాఖను ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఉన్న రైతులకు మేలు జరుగుతుంది. కాబట్టి దయచేసి ప్రభుత్వం ద్వారా రావలసిన ప్రోత్సాహకాలు తొందరగా ఇస్తే బాగుంటుందని తెలియజేస్తూ, ఈ అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. వి.ఎం. అబ్రహం :– ధన్యవాదాలు అధ్యక్షా. మన తెలంగాణ రాష్ట్రంలోని రైతులు దాదాపు 60 లక్షల 30 వేల ఎకరాలలో పత్తి ఎక్కువగా పండిస్తున్నారు. అయితే, పత్తి పండించే రైతులు మన రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారు? వ్యాపారస్తులు పత్తి రైతులకు గుర్తింపు కార్డుల కోసం క్యూఆర్ కోడ్ ఇస్తున్నారా? ఎందుకంటే డూప్లికేట్ వాళ్లు చాలా మంది వస్తున్నారు. అదే విధంగా కౌలు రైతులకు కూడా గుర్తింపు కార్డు ఏమైనా ఇస్తున్నారా? కొనుగోలు కేంద్రాలలో చాలా మంది రైతులు రోజుల కొద్దీ ఉంటున్నారు. అలా ఎక్కువ రోజులు ఉండకుండా ఏమైనా అదనపు సిబ్బందిని ఇస్తున్నారా? వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ మరియు మార్కెటింగ్ శాఖల నుండి సిబ్బందిని కలెక్టర్ ద్వారా అపాయింట్ చేసి కొనుగోలు చేస్తున్నారు. త్వరితగతిన కొనుగోలు చేయడానికి ఇంకా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అటువంటి వారికి ఆన్‌లైన్‌లో కొనడం గాని, అలాగే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ప్రభుత్వం రైతులకు 8 నుండి 12 తేమ శాతం ఉంటే మద్దతు ధర ఇస్తున్నారు. ఒకవేళ తడిసిన లేదా రంగుమారిన పత్తిని మార్కెట్‌కు తీసుకుని వస్తే, వాటికి మద్దతు ధర ఇస్తారా? 8 నుండి 12 శాతానికంటే తక్కువ తేమ శాతం ఉంటే, వారికి ఇంకేమైనా ప్రోత్సాహకాలు ఇస్తారా? రైతులు చాలా వరకు పల్లెటూర్ల నుండి వస్తుంటారు. వాళ్లకు అన్ని విషయాలు తెలియవు. వారికి తేమశాతం ఎంత ఉండాలి, ఎప్పుడు మార్కెట్‌కి తీసుకు రావాలని అవగాహన కల్పించడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా తెలియజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రాథోడ్ బాపూరావు:– అధ్యక్షా, రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో రైతులు ఎక్కువగా పత్తి పండిస్తారు. బోథ్ నియోజకవర్గంలోని 9 మండలాలలో దాదాపు 1 లక్ష 30 వేల ఎకరాలలో వానాకాలంలో పత్తి పంటను సాగు చేస్తారు. సుమారు 10 లక్షల క్వింటాళ్ల పత్తిని పండించే

అవకాశాలుంటాయి. కాబట్టి పత్తిలో మైసర సమస్య ఒకటి ఉంది. మా ఆదిలాబాద్ జిల్లాలో 12 శాతం తేమ రావాలంటే డిసెంబరు వరకు వీలు కాదు కాబట్టి 18 శాతం తేమ ఉండాలని డిమాండు చేస్తున్నారు. అందువల్ల మా జిల్లాకు ప్రత్యేకంగా 18 శాతానికి వారు కొనుగోలు చేసే విధంగా మంత్రిగారు వారికి సిఫారసు చేయాలని కోరుతున్నాను. అలాగే మా దగ్గర బీమ్‌పూర్, తలమడుగు, తాంసి అనే మండలాలు ఉన్నాయి. రైతులు ఆదిలాబాద్ నుంచి 30, 40 కిలోమీటర్ల దూరంలో ఉన్నారు. రైతులు అక్కడి నుంచి పంటలు అమ్మడానికి రావాలంటే చాలా కష్టమవుతుంది. కాబట్టి సూంకిడియా అనే గ్రామంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అక్కడ రెవెన్యూ శాఖ ద్వారా 5 ఎకరాల భూమిని తీసుకుని సిసిఎల్ఏకు పంపడం జరిగింది. గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు మరియు గౌరవ మంత్రి గారు మా మీద దయయుంచి వెనుకబడ్డ ప్రాంతం మీద సూంకిడియాలో ఒక మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాగే 2021 వానాకాలంలో మార్కెట్ సీజన్‌లో రైతుల నుండి పత్తి సేకరణ కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? అలాగే పత్తి సేకరణలో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఏ స్థానంలో ఉంది? ఆ వివరాలు తెలియజేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. థాంక్యూ.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ గండ్రా వెంకటరమణా రెడ్డి గారు, డా. అబ్రహం గారు, శ్రీ బాపూరావు రాథోడ్ గార్లు కొన్ని విషయాలు లేవనెత్తారు. నేను ఇంతకుముందు మనవి చేసినట్లే, పత్తికి ఈసారి కనీస మద్దతు ధర రూ.6,025/-లుగా CCI ప్రకటించడం జరిగింది. అయితే, అదృష్టవశాత్తు కరోన సమయంలో దేశంలో ఉండే పత్తి నిల్వలన్నీ కూడా అంతర్జాతీయ మార్కెట్‌లోకి వెళ్లిన తరువాత మన భారత పత్తికి డిమాండ్ ఉంది. అందులో తెలంగాణ పత్తికి బాగా డిమాండ్ ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు పలు సందర్భాలలో ప్రస్తావించడం జరిగింది. భారత పత్తిని అమ్మేటప్పుడు క్వాలిటి రీత్యా తెలంగాణ పత్తిని ముందు ఉంచి అమ్ముకునే పరిస్థితి ఇవ్వాళ భారతదేశానికి ఉంది. ఈ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పత్తి నాణ్యత ప్రమాణాల రీత్యా పత్తికి అటువంటి డిమాండ్ ఉంటుంది. కాబట్టి మొత్తంగా భారతదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే పత్తి అంతా కూడా దేశం నుంచి మొత్తం వెళ్లి పోయింది. ప్రస్తుతం దేశంలో ఖాళీగా ఉంది. కాబట్టి ఇప్పుడు పత్తికి డిమాండ్ పెరిగింది. అందుకే ఈ స్థితిని అంచనా వేసే గత సంవత్సరం వానాకాలంలో మనం ప్రారంభించే కంటే ముందే గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయ శాఖకు ఆదేశాలిచ్చి, రాష్ట్రరైతాంగానికి కూడా పిలుపునిచ్చి, తెలంగాణలో వీలైనంత విస్తారంగా పత్తిని పండించాలి, భవిష్యత్తులో బాగా డిమాండ్ ఉంటుందని చెప్పడం జరిగింది.

దురదృష్టవశాత్తు మనం ఆశించినంత పరిమాణంలో ఈసారి రాలేదు. మనం 65, 70 లక్షల ఎకరాలకు తీసుకుపోవాలని ఆశించాం. వ్యవసాయ శాఖను కూడా సన్నద్ధం చేశాం. కాని రెండు కారణాల చేత ఆశించినంతగా రాలేదని మనం అనుకుంటున్నాం. మనకు ఇప్పుడు వచ్చిన సమాచారాన్ని బట్టి వర్షాలు ఈసారి కొంత ఆలస్యంగా రావడం కారణంగా పత్తి వేసే రైతాంగం కొంత తగ్గారు. దాదాపు 7,8 లక్షల ఎకరాలలో తగ్గిపోయింది. దానితోపాటు రెండవ బలమైన కారణం ఏమిటంటే, వర్షాలు బాగా వచ్చి, కాళేశ్వరం మరియు ఇతర ప్రాజెక్టులు పుష్కలంగా నీళ్లు వచ్చిన తరువాత ఎక్కువ మంది రైతులు వానాకాలంలో వరికి మళ్లినారు. ఈ రెండు కారణాల చేత మనం ఆశించిన దానికంటే తక్కువ పరిమాణంలో 46 లక్షల 25 వేల ఎకరాల పత్తి పంట వచ్చింది. కాని మనం 65,70 లక్షల ఎకరాలకు తీసుకుపోవాలని ఆశించాం. ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ శాసన సభ్యులకు, ప్రజానీకానికి ప్రత్యేకంగా రాష్ట్రరైతాంగానికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. అనుభవాలను, పరిస్థితులను, మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేస్తున్న సూచనను మన్నిస్తే, రైతాంగ ప్రజలకు మేలవుతుంది.

కనీస మద్దతు ధర రూ.6,025/-లు ఉంటే, వరంగల్ మార్కెట్‌లో ఈ రోజు ఉదయం కోట్ అయినటువంటి ధర

రూ.7,235/-లు. అంటే కనీస మద్దతు ధర కంటే కూడా రూ.1,235/-లు ఒక క్వింటాల్ మీద పత్తి ఎక్కువగా పోతున్నది. కాబట్టి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మోతాదులో పత్తి వేసుకోవడానికి అవకాశాలున్నాయి, డిమాండ్ ఉంది, మన నేలలు పండుతాయి, మనకు చాలా ఉపయోగపడుతుంది. దానిమీద మనందరం దృష్టి పెట్టవలసిన అవసరముంది. భవిష్యత్తులో వీలైతే కోటి ఎకరాల దాకా మనం తెలంగాణలో పత్తిని తీసుకుని పోయినా సరే, రైతాంగానికి కనీస మద్దతు ధర కంటే పైన్నే ధర వస్తుంది. తెలంగాణలో సాగునీటి వనరులు పెరిగాయి కాబట్టి వర్షాధారంగా ఉండే పత్తికి అడపాదడపా మధ్యలో ఒకవేళ డ్రై సీజన్ వచ్చినా కూడా భూగర్భ జలాల్తో, కాలువల ద్వారానో, చెరువుల ద్వారానో మనకు ఉండే నీటి సామర్థ్యాన్ని వినియోగించుకుని పత్తికి రెండు, మూడు తడులు కట్టుకుంటే వచ్చే దిగుబడి కూడా 4,5 క్వింటాళ్ల ఎకరాలు పెరుగుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

గత అనుభవంలో కూడా కొంత మంది రైతులు మధ్యలో నీళ్లు కట్టుకుంటే అద్భుతంగా పత్తి వచ్చింది. 12, 13 క్వింటాళ్లు వస్తుందని నీళ్లు కట్టి బాగా చేసుకునే రైతులకు 20 క్వింటాళ్ల వరకు పత్తి వచ్చింది. గౌరవ శాసనసభ్యులు డా. అబ్రహం గారు, కృష్ణమోహన్ రెడ్డిగారి నియోజకవర్గాలలో రైతులు పత్తి విస్తారంగా వేస్తారు. సీడు పత్తి ఎక్కువగా ఉంటుంది, కమర్షియల్ పత్తి కూడా ఉంటుంది. అక్కడ 15, 16 క్వింటాళ్లు వస్తుందని అనుకున్న చాలా మంది రైతులకు 20 క్వింటాళ్ల వరకు పత్తి వచ్చింది. అది నేను స్వయంగా చూశాను. భవిష్యత్తులో అవసరమని డ్రిప్ పెట్టుకుంటే ఇంకా అద్భుతమైన పంట వచ్చే అవకాశముంది. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతా ప్రమాణాల రీత్యా నెం.1లో ఉంది. గత సంవత్సరం దిగుబడిలో నెం.2లో ఉన్నాం. ఈసారి దిగుబడిలో నెం.3 ఉండే అవకాశముంది. అందుకు కారణం మన విస్తారం తగ్గడమే. కాని నాణ్యతా ప్రమాణంలో నెం.1గా ఉన్నాం. ఇవ్వాళ దేశంలో నెంబర్ వన్‌గా మహారాష్ట్ర కోటి ఎకరాలలో ఉంది. మనం కూడా కోటి ఎకరాల వరకు పత్తిని తీసుకుపోతే తెలంగాణ రాష్ట్రం వ్యవసాయపరంగా మరింత ఉజ్వలంగా ఉండటానికి అవకాశముంటుంది. మన రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. అదే విధంగా మార్కెటింగ్ శాఖ ద్వారా ఇప్పటికే క్యూఆర్ కోడ్ అనే గుర్తింపు కార్డులను ఇవ్వడం జరుగుతున్నది. అదే విధంగా పత్తి జిన్నింగ్ మిల్లులలో మార్కెటింగ్ శాఖ తరఫున ప్రభుత్వం సిబ్బందిని deploy చేయడం జరిగింది.

10.30 ఉ. వరి ఇతర ధాన్యాలు కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాలు గ్రామాలలో కాకుండ, పత్తికి కొనుగోలు కేంద్రాలు అనేవి నోటిఫైడ్ ఏరియాల్లోనే ఉంటుంది. ఆ నోటిఫైడ్ ఏరియాస్ ఏవి అంటే జిన్నింగ్ మిల్లులు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కంటే ముందు కేవలం 70,80 జిన్నింగ్ మిల్లులు కూడా లేవు, ఉన్న వాటివరకైన సంపూర్ణ సామర్థ్యంతో లేవు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వరుసగా పత్తి విస్తీర్ణాన్ని పెంచుకుంటూ పోయే క్రమంలో, మొన్న నోటిఫై చేసే నాటికి, పదిహేను రోజుల క్రితం వరకు 376 జిన్నింగ్ మిల్లులు కొనుగోలు కేంద్రాలుగా ఉన్నాయి. మరో 20,25 జిన్నింగ్ మిల్లులు మరో 20 రోజులలో ప్రారంభోత్సవానికి తయారవుతున్నాయి. జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం కూడా పెరిగింది. ఈ జిన్నింగ్ మిల్లుల దగ్గరనే ప్రధానంగా పత్తి కొనుగోలు జరుగుతుంది. కొన్ని చోట్ల వ్యవసాయ మార్కెట్లో కొనుగోళ్లు జరిగినప్పటికి కూడా అంతిమంగా మొత్తం కాటన్ జిన్నింగ్ మిల్లుకి తరలించబడుతుంది కాబట్టి, జిన్నర్స్ కూడా ఏవిధంగా అయితే వడ్లను ప్రభుత్వం ఇస్తే కస్టమ్ మిల్లింగ్ చేసి ఇస్తారో, జిన్నింగ్ మిల్లులు కూడా సాంప్రదాయ పద్ధతులలో అత్యధిక శాతం సిసిఐ కొనుగోలు చేసిన పత్తి మొత్తం జిన్నింగ్ మిల్లులకి ఇస్తే వారు దానిని ప్రాసెస్ చేసి వారికి బేల్స్ ఇచ్చేటటువంటిది ఆనవాయితీ అధ్యక్ష. యంయస్‌పి రేటు కంటే తక్కువకు అమ్ముడైనప్పుడు మాత్రమే సిసిఐ కొనుగోలు చేస్తారు. అల్రెడి యంయస్‌పి కంటే రూ.1235 రూపాయలు అదనంగా ఉంది. కాబట్టి సిసిఐ కొనుగోలు చేసే అవసరం లేదు. ఆ పరిస్థితి రాదనే భావిస్తున్నాం. ఈసారి జిన్నర్సే కొనుగోలు చేసే అవకాశం ఉంది. జిన్నర్స్‌ను సిసిఐ వేసే టెండర్స్‌లో పాల్గొనాల్సిందిగా కోరాము. ఈ సభ ద్వారా జిన్నర్స్‌కు ఒక

విజ్ఞప్తి చేస్తున్నా. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయాభివృద్ధిలో, పారిశ్రామికాభివృద్ధిలో మీరు భాగస్వాములు కాబట్టి ప్రభుత్వ సూచనను సిసిఐ సూచనను మన్నించి తక్షణం టెండర్స్‌లో మీరు కూడా భాగస్వాములు కావాలి,ఫైనలైజ్ చేసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా జిన్నర్స్‌కు సంబంధించిన అంశాలు గౌరవ సభ్యులు శ్రీ వెంకటరమణా రెడ్డిగారు ప్రస్తావించారు. ప్రభుత్వం జిన్నర్స్ కోరిన ఇన్సెంటివ్స్ – పవర్ సబ్సిడీ మీద కావచ్చు, జీఎస్టీ మీద కావచ్చు, అదేవిధంగా లాక్‌డౌన్ సమయంలో మూడు నెలలు మూత పడడం వల్ల అప్పటి విద్యుత్తు బకాయిలను మాఫీ చేయాలని వారు కోరడం జరిగింది. అదేవిధంగా వారు ఒక ఎకరం పొలం వారి అసోసియేషన్ కోసం అడిగారు. ఇటువంటి అన్ని అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వం వాటిని సానుకూలంగానే ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. మరొక్కసారి రాష్ట్రరైతాంగానికి చేసే విజ్ఞప్తి ఏమంటే మనం నాణ్యతా ప్రమాణాలను విధిగా పాటించాల్సిందే. గౌరవ సభ్యులు అడిగినట్లు మా ప్రాంతంలో వర్షం ఎక్కువ పడుతుంది కాబట్టి అక్కడ తేమను ఎక్కువగా అమోదించాలంటే కుదరదు. దానికి నియమనిబద్ధత ఉంది. తప్పకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తేనే మనం హక్కుగా యంయస్‌పి రావాలని కోరుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి నాణ్యత పాటించే విషయంలో వ్యవసాయశాఖ చేస్తున్న ప్రయత్నాలకు మీరు కూడా మద్దతు ఇచ్చి రైతాంగానికి అవగాహన కల్పించే చర్యలకు మనం పూనుకోవాలి. శుద్ధమైన పంటలు పండించి, ఆకర్షణీయమైన ధరలు పొందాలి. నాణ్యతా ప్రమాణాలను పాటించకుంటే, కనీస మద్దతు ధర పొందడానికి అవకాశం కోల్పోతాము. ధన్యవాదాలు.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు పరిశీలనలో ఉన్నదని అన్నారు. జిన్నర్స్ విషయంలో కరోనా సమయంలో కరెంటు వాడకపోయినా వారిపై పెనాల్టీ వేశారు. 450 కోట్ల రూపాయలు రైతులకు, జిన్నర్స్‌కు మధ్య అనుసంధానం జరగాలంటే ఇన్‌టైమ్‌లో ఈ సీజన్ మొదలయ్యేలోపు ఇస్తే వారికి మేలు జరుగుతుందని కోరుతున్నాను. కాటన్ తరువాత వచ్చిన సీడ్ నార్త్ ఇండియాకు ఇక్కడ నుంచి ఎక్స్‌పోర్ట్ అవుతుంది. మన దగ్గర సరిపడా ఇండస్ట్రీస్ లేవు దానివల్ల ఒకేసారి జిన్నింగ్ అయిన తరువాత గింజలన్ని స్టోర్‌కావడం, కమిలిపోవడం జరుగుతున్నాయి. దానివల్ల రైతుకి నష్టం జరుగుతుంది. కాబట్టి అలాంటి ఇండస్ట్రీస్‌ని ఇక్కడ ప్రమోట్ చేయడానికి తెలంగాణ రాష్ట్రం ఏమైన ప్రత్యేమైన ఇన్సెంటీవ్స్ ఇచ్చి మన రాష్ట్రంలో ఆ ఇండస్ట్రీస్ పెడితే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిర్దిష్టంగా ఎప్పటి వరకు జిన్నింగ్ వారికి పేమెంట్స్ ఇప్పిస్తారు, విద్యుత్తు చార్జీలపై పెనాల్టీను తీసేస్తామని చెప్పారు, అది అమలు కాలేదు. దయచేసి అమలు చేయించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వి.యం. అబ్రహాం:– అధ్యక్షా, 2014–15వ సంవత్సరంలో 84 కేంద్రాల ద్వారా 187.94 క్వింటాళ్ల పత్తి కొనడం జరిగింది. 2015–16వ సంవత్సరంలో 84 కేంద్రాల ద్వారా 31 లక్షా 53 వేల క్వింటాళ్ల పత్తి కొనడం జరిగింది 2016–17వ సంవత్సరంలో తగ్గింది. ఇప్పుడు కూడా సిసిఐ కొన్నదానికంటే, మద్దతు ధర కంటే ప్రైవేటులో ఎక్కువ ధర వస్తుంది కాబట్టి, అంతర్జాతీయ మార్కెట్‌కు డైరెక్టుగా అమ్మడానికి వీలుందా? జిన్నింగ్ సెంటర్స్‌లో వర్షం వచ్చినప్పుడు రైతులు పత్తిని భద్రపరచడానికి ఏమైన అవకాశం ఉందా? అగ్నిప్రమాదాన్ని అరికట్టే విధంగా ఏమైనా చర్యలు తీసుకున్నారా తెలపాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. నిరంజన్ రెడ్డి:– అధ్యక్షా, రైతులు పత్తిని మార్కెట్‌కు తరలించేటప్పుడు ముందుస్తు జాగ్రతలు తీసుకోవాలని మనం వారిని చైతన్య పరుస్తున్నాం. రైతాంగానికి సబ్సిడీ పై విరివిగా టార్పాలిన్లు కూడా ఇచ్చాము. ఏ రైతు కూడా టార్పాలిన్లు లేకుండా పత్తిని మార్కెట్‌కు తీసుకురారు. వారు ఖచ్చితంగా టార్పాలిన్లు కప్పుకొని వస్తారు. అదేవిధంగా జిన్నింగ్ మిల్ ఆవరణలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుంది. కాబట్టి రైతుకు వ్యక్తిగతంగా ఎలాంటి నష్టం వాటిల్లదు. ఖచ్చితంగా వారికి కాంపెన్‌సేట్ అవుతుంది. కొనుగోలు తరువాతనే జిన్నింగ్

మిల్లులో స్టాక్ అవుతుంది కాబట్టి, రైతుకు రావాల్సిన సొమ్ము వచ్చేస్తుంది. అక్కడ జరిగే ప్రమాదం వల్ల రైతుకు ఎలాంటి నష్టం ఉండదు. ధన్యవాదాలు.

ప్రశ్న నెం. 878(33)

శ్రీ లావుడ్య రాములు, ఎం.ఎల్.ఏ:- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సింగరేణి (మండలం)లో పేరేపల్లి గ్రామం నుండి చీమలవారిగూడెం వరకు నదిపై రోడ్-కం-బ్రిడ్జ్‌ని మంజూరు చేయాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

(ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని చేపట్టడమవుతుంది?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ యర్రబెల్లి దయాకర్ రావు):- (అ) ఈ ప్రతిపాదనను పరిశీలించడమవుతుంది.

(ఆ) పరిశీలించిన తర్వాత పరిగణనలోకి తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎల్. రాములు నాయక్:- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని సింగరేణి మండలంలో రేగుల గూడ గ్రామ పంచాయతీలో చీమలవారిగూడలో సుమారు నాలుగువందల కుటుంబాలు ఆదివాసీ సోదరులు ఉంటారు. గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలన సౌలభ్యం కొరకు తండాలు, గూడాలుగా విభజన సందర్భంగా ఈ గ్రామ పంచాయతీ ఏర్పాటు చేశారు. ఈ గ్రామానికి మధ్యలో బుగ్గవాగు ఉంది. వర్షాకాలంలో నీళ్లు రావడం వల్ల వ్యవసాయ కార్యక్రమాలకు, ఇతర రాకపోకలు జరపడానికి అంతరాయం ఏర్పడుతుంది. ఆ ఆదివాసీ సోదరులు చీమలవారిగూడెం నుంచి మైదాన ప్రాంతానికి రావాలంటే పేరేపల్లికి రావాలి. అక్కడి పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉంది. కాబట్టి ప్రభుత్వం దానిని దృష్టిలో పెట్టుకుని అక్కడ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. బ్రిడ్జి నిర్మించడం వల్ల రైతులు పండించే వ్యవసాయ పంటలు, రాకపోకలు సాగించడానికి అవకాశం ఉంటుంది. అక్కడ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లైతే పేరేపల్లి, ఉసిరికాయల పల్లి, భాగ్యనగర్ తండా అదేవిధంగా ఇల్లందు పోవడానికి కూడా మార్గం సుగమం అవుతుంది కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే మరో మండలం కొణజాల మరియు ఏనుకూరు మండలాల మధ్యలో ఉన్న వంతెన పై నుంచి నీరు ప్రవహించడం వల్ల వర్షాకాలంలో రాకపోకలు స్థంభించిపోతాయి. కాబట్టి దానిపై కూడా దృష్టి సారించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

10.40 ఉ. **శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:-** స్పీకర్ సార్, గౌరవనీయులు రాములు గారు చెప్పిన విషయం వాస్తవమే. సింగరేణి మండలం, పేరేపల్లి గ్రామం నుంచి చీమలగూడెం వరకున్న నాలుగు కిలోమీటర్ల బిటి రోడ్డు అది. 12 సిడి వర్క్స్ కూడా ఉన్నాయి, ఎస్ఇ గారిని పంపించి మొత్తం రూ.5 కోట్లకు ఎస్టిమేట్స్ తీసుకోవడం జరిగింది. కంజెర్ల మండలంలోని రోడ్ల గురించి కూడా వారు చెప్పారు. గౌరవ సభ్యులు వాటి వివరాలు ఇస్తే వాటిని కూడా చేస్తాం. మొన్ననే ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. వరదలకు దెబ్బతిన్న రోడ్లు, రెన్యువల్స్ మొత్తం చేయమన్నారు. గౌరవ సభ్యులు ప్రస్తావించిన రోడ్లను వాటిల్లో ఇన్‌క్లూడ్ చేస్తామని వారికి నేను హామీ ఇస్తున్నాను.

ప్రశ్న నెం.747(34)

సర్వశ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తూరుపు జయప్రకాశ్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పోడెం వీరయ్య, మాధవనేని రఘునందన్‌రావు, అబ్రహాం వి.ఎం., టి.రాజాసింగ్ ..ఎంఎల్ఏలు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక పంటలు తీవ్రంగా దెబ్బతిన్నందున రైతులకు భారీ నష్టాలు కలిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) రైతులు ఎకరా ఒక్కింటికి రూ.15000/- వరకు నష్టపోయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రభుత్వం రూ.1.00 లక్ష వరకు పంట రుణాల మాఫీ చేస్తామనే తమ హామీలను 2018వ సంవత్సరం నుండి అమలుపరచని విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే దానికి గల కారణాలేమిటి, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి;

(ఉ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంట బీమా పథకాన్ని అమలు పరచకపోవడానికి అలాగే పెట్టుబడి రాయితీని విడుదల చేయకపోవడానికి గల కారణాలేమిటి?

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి):-

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఉ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

పాయింట్ నెం.ఇ వద్ద "భారీ వర్షాల వల్ల పంట నష్టాలకు" సంబంధించి 747 ప్రశ్నకు సమాధానం

ఋణం తీసుకునే రైతులకు గతంలో పంట బీమా తప్పనిసరిగా ఉండేది. అయితే, భారత ప్రభుత్వం ఈ పంట బీమా పథకాన్ని పునర్ వ్యవస్థీకరించి, రైతులకు, రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టాలకు విడిచిపెట్టింది. పునర్ వ్యవస్థీకరించిన పిఎంఎఫ్‌బివై అమలు చేయని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, జార్ఖండ్, పంజాబ్, తెలంగాణ మరియు పశ్చిమ బెంగాల్.

తెలంగాణ రాష్ట్రంలో పంట బీమా పథకం అమలు స్థితి ఈ క్రింది విధంగా ఉంది.

1. 2016 – 17, 2017–18 సంవత్సరాల పంట బీమా క్లైయింలు పరిష్కరించబడ్డాయి. 2018–19 మరియు 2019–20 సంవత్సరాల క్లైయింలు ఇంకా పరిష్కరించవలసి వుంది.
2. 2018–19 మరియు 2019–20 సంవత్సరాలకు గాను క్లైయింల సెటిల్‌మెంట్‌లపై బీమా కంపెనీలు (469.11 కోట్ల మేరకు) గణనీయమైన లాభాలు ఆర్జించినట్లు ఈ క్రింది సంఖ్యలు తెలుపుతున్నాయి.
3. ఈ రెండు సంవత్సరాల క్లైయింలు పరిష్కారం కాలేదు. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల ప్రీమియం వాటా 47077/- కోట్ల రూపాయలు చొప్పున బీమా కంపెనీలకు విడుదల చేయవలసి ఉంది.
4. రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ విడుదల అయ్యాక మాత్రమే భారత ప్రభుత్వం తమ ప్రీమియం సబ్సిడీ వాటాను విడుదల చేస్తుంది. రాష్ట్ర, కేంద్ర వాటా ప్రీమియం సబ్సిడీలు విడుదలయ్యాకే రైతుల పంట బీమా క్లైయింలు పరిష్కారమవుతాయి.

తెలంగాణలోని పిఎంఎఫ్‌బివై వివరాలు

మొత్తం లక్షలలో

సంవత్సరం	బీమా చేసిన రైతుల సంఖ్య	రైతుల ప్రీమియం	రాష్ట్ర వాటా ప్రీమియం సబ్సిడీ	కేంద్ర వాటా ప్రీమియం సబ్సిడీ	క్లైయింలు	లబ్ధిపొందిన రైతులు
2016-17	975786	11374.39	9836.725	9836.725	17850.01	235436
2017-18	1110480	19046.78	24443.24	24443.24	63915.04	446354
2018-19	809494	15855.39	19872.81	19872.81	42800.00	285000
2019-20	1046573	24222.95	32445.39	32445.39	55000.00	310000

వివరణ: 2018-19, 2019-20 సంవత్సరాలకు క్లెయిమ్‌లను పాక్షికంగా పరిష్కరించవలసి ఉంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, రాష్ట్రంలో ఒకవారం క్రితం పెద్ద ఎత్తున వచ్చిన గులాబ్ తుఫాను వల్ల చాలా చోట్ల వేసిన పంటలు ముంపుకు గురై రైతులు పెద్ద ఎత్తున నష్టపోయిన మాట వాస్తవం. ఉదాహరణకు నాకు తెలిసిన రెండు మండలాల వివరాలను మీదృష్టికి తీసుకొస్తున్నాను. మంథని శాసనసభ నియోజకవర్గంలో మేడారం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఉండడం వల్ల వాటి నీళ్లతోబాటు వచ్చిన వర్షంతో ఆ పరిసర ప్రాంతాలలో దాదాపు 15వేల ఎకరాలలో పంటలు ముంపుకు గురయ్యాయి. ఈ సంవత్సరంలోనే అక్కడ మూడుసార్లు ముంపుకు గురయ్యాయి. ఆవిధంగా జరగడం వల్ల ఆ భూముల్లో వేసిన పంటను రైతులు నష్టపోయారు. కరెంటు పోల్స్ క్రింద పడిపోయాయి, అక్కడ వేసిన మోటర్లు కూడా పనికి రాకుండా పోయాయి. అలాగే నా మథిర శాసనసభ నియోజకవర్గంలో మథిర మండలం, చిల్కూరు గ్రామంలో వరదల వల్ల దాదాపు వెయ్యి ఎకరాలు ముంపుకు గురయ్యాయి. అక్కడ ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టం మునిగిపోయి పనికి రాకుండా పోయింది. నాకు తెలిసిన రెండు ఉదాహరణలు మాత్రమే చెప్పాను, రాష్ట్రంలో చాలా చోట్ల ఈ విధంగా పంటలు ముంపుకు గురయ్యాయి. రైతులు పెద్ద ఎత్తున పంటలను నష్టపోయారు. మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, ఆవిధంగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? నాకు తెలిసి 2015 నుంచి ఈనాటి వరకు రాష్ట్రంలో వచ్చిన వరదల వల్ల జరిగిన పంట నష్ట పరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఒకేఒకసారి రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015లో బహుశా నష్ట పరిహారం క్రింద ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం, ఆ తర్వాత ఇప్పటి వరకు ఇవ్వలేదు. మీద్వారా ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమంటే, ఎంత నష్టపోయామో కనీసం అంచనా వేసి కేంద్రానికి పంపిస్తే, కేంద్ర ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం క్రింద కొంత షేర్ వస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొంత వాటా కలిపితే, పూర్తిగా నష్ట పరిహారం ఇవ్వకపోయినా, అది కొంత సహాయపడుతుంది. మళ్లీ రెండోసారి పంట వేసుకోవడానికి ఉపయోగపడుతుంది కాబట్టి నష్టపరిహారం అంచనా వేయాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం ద్వారా ఎటువంటి సహాయం అందడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలోనే ఉన్నారు, వారికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. వెంటనే నష్టాన్ని అంచనా వేసి, ఎంత పంట నష్టం జరిగింది, ఎంత మంది రైతులు నష్టపోయారో తెలియజేయాలి. రెండు – మన రాష్ట్రంలో 52 శాతం కౌలు రైతులే ఉన్నారు. వ్యవసాయం చేసి పంట పండించే 52 శాతమున్న కౌలు రైతులకు ఎలాగూ రైతుబంధు మొత్తం రావడం లేదు కాబట్టి, అటువంటి కౌలు రైతులు పండించిన పంట నష్టాన్ని అంచనా వేసి వారికి సహాయం అందించగలిగితే మళ్లీ వాళ్లు నిలదొక్కుకుని రెండో పంట వేసుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి తప్పనిసరిగా ఈ కౌలు రైతులను దృష్టిలో పెట్టుకోవాలి. గతంలో కూడా ఒకసారి విజ్ఞప్తి చేశాం. రైతు బంధు పంట పండించే వారికి వర్తింపజేయండి, ఎక్కువ పంట పండించడానికి, ప్రోత్సహించడమే దీని ఉద్దేశం కాబట్టి, ఆ కౌలు రైతులకు వర్తింపజేస్తే వాళ్లు ఇంకా ఎక్కువ పండిస్తారు, ప్రోత్సహించినట్లుగా ఉంటుంది కాబట్టి దయచేసి ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకోండి. దీంతోబాటు పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం ఇప్పించవలసిందిగా వారికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. రఘునందన్ రావు:- అధ్యక్షా, అనుకోని విపత్తులు వచ్చి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నదా? చేస్తే ఎంత మంది రైతులకు గత ఏడు సంవత్సరాల నుంచి ఈ ఫసల్ బీమా పథకం క్రింద ఇన్సూరెన్స్ కట్టడం జరిగింది? ఈ ఏడు సంవత్సరాలలో సంభవించిన విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు ఏమైనా సహాయం అందించగలిగామా? ఆ వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా, 2018 నుంచి లక్ష రూపాయల వరకు పంట రుణ మాఫీ అమలు జరిగిందా? అయితే, ఎంత మంది రైతులకు రుణ మాఫీ చేశారు? మాఫీ కాకుండా ఎంత మంది రైతుల రుణాలు పెండింగులో ఉన్నాయి? రూ.50వేల వరకు పంట రుణ మాఫీ చేస్తున్నట్లు ఆర్థిక మంత్రిగారు ప్రకటన చూశాం. అసలు రైతు పంట రుణ మాఫీకి సంబంధించి

ఎంత మంది రైతులకు ఎంత రుణాలు మాఫీ అయ్యాయి, ఎంత పెండింగులో ఉన్నాయో తెలియజేయాలని మీద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.వి.ఎం. అబ్రహాం:- అధ్యక్షా, రైతులను కంటికి రెప్పలా కాపాడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. రైతులు బాగుంటే దేశం బాగుంటుంది, రైతు దేశానికి వెన్నెముక అనే విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. రైతుల పంట రుణ మాఫీ పథకం, 2018 క్రింద రూ.25 వేల వరకున్న బకాయిలను రైతులందరికీ మాఫీ చేయడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటి వరకు 2,96,575 మంది రైతులకు సంబంధించి మొత్తం రూ.408.38 కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగింది. రెండో విడత రుణ మాఫీ 15.8.2021 నుంచి అమలు చేయడానికి , రూ.50వేల వరకున్న రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేయడానికి ప్రభుత్వం జీ.ఓ.నెం.401, తేదీః 6.8.2021 ని జారీ చేయడం జరిగింది. ఇంకా మిగిలిపోయిన రైతులందరి రుణాలను కూడా మాఫీ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇంకా ఎంత మంది రైతులు మిగిలిపోయారు, ఎప్పటి లోగా వారి రుణాలను మాఫీ చేస్తారో చెప్పాలని మీద్వారా మంత్రిగారిని సమాధానం కోరుతున్నాను.

10.50
ఉ.

جناب ٹی۔راجا سنگھ(JANAB T.RAJA SINGH): اسپیکر صاحب! تلنگانہ میں 2015-16 میں قحط سالی کی وجہ سے کسانوں کا بہت نقصان ہوا۔ حکومت نے assessment کرکے مرکزی حکومت کو ایک رپورٹ بھیجی تھی تو مرکزی حکومت نے 99 کروڑ روپے حکومت تلنگانہ کو بھیجے تھے تا کہ کسانوں کی فوری طور پر مدد کی جائے۔ لیکن حکومت نے فوری طور پر وہ پیسے کسانوں کو نہ دے کر ایک سال تک ان پیسوں کو روکے رکھا، اس کے بعد کسانوں کو وہ پیسے دیئے گئے۔ پچھلے سال بھی ہمارے تلنگانہ میں 50% سے زیادہ بارش ہوئی جس کی وجہ سے کسانوں کا بہت نقصان ہوا۔ ابھی حال ہی میں گلاب طوفان کی وجہ سے بھی ہمارے کسانوں کا بہت نقصان ہوا۔ فصل بیمہ یوجنا 2017ء میں مرکزی حکومت کی جانب سے کسانوں کے لئے لائی گئی تھی جو کسانوں کے لئے بہت فائدہ مند رہی ۔ حکومت تلنگانہ کی جانب سے اس اسکیم کا premium نہ دینے کی وجہ سے کسانوں کا بہت نقصان ہوا۔ حال ہی میں مرکزی وزیر زراعت جناب نریندر سنگھ تومر صاحب نے کہا تھا کہ حکومت تلنگانہ کے اوپر دو سال کا تقریباً 800 کروڑ premium بقایا ہے جو ادا نہیں کیا گیا جس کی وجہ سے آج کسانوں کا نقصان ہو رہا ہے اور انہیں اس اسکیم سے استفادہ کا موقع نہیں مل رہا ہے۔ ساتھ ہی ساتھ رعیتو بندھو کے تحت حکومت نے کسانوں کا دو فصلوں میں 10,000 روپئے کا ایک اچھا سا تعاون کیا ہے، جس کے لئے میں حکومت کا شکریہ ادا کرتا ہوں ۔ لیکن بیج، مشنری اور ڈگنگ پر نہ ہی کوئی سبسیڈی دی گئی اور نہ ہی ان پٹ سبسیڈی دی گئی۔ حکومت کی جانب سے رعیتو بیمہ کی سہولت دی جا رہی ہے۔ زیادہ تر کسان فصلوں کے نقصان کی وجہ سے پریشان ہیں۔ اگر حکومت صحیح طریقہ سے فصل بیمہ یوجنا کا فائدہ کسانوں کو پہنچائے تو کسان نہیں مریں گے۔ اگر ہم کسانوں کی فصلوں کے نقصان پر غور کرکے ان کا مالی تعاون کریں تو کسانوں کا کافی حد تک تعاون ہوگا ۔ ساتھ ہی ساتھ جیسا کہ میرے ساتھی نے ایک بات کہی ہے کہ کسانوں کے لئے ایک لاکھ روپئے تک کا قرضہ معاف کرنے کا حکومت کا وعدہ تھا، لیکن صرف 25 ہزار روپئے ہی ان کا قرض معاف کیا گیا اور باقی رقم کسانوں کے اوپر ہی چھوڑ دی گئی۔ شکریہ۔

శ్రీమతి డి. అనసూయ:- అధ్యక్షా, సెప్టెంబర్ మాసంలో కురిసిన గులాబ్ తుఫాను మూలంగా మరీ ముఖ్యంగా మన రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలతో పెద్దఎత్తున పంట నష్టం జరిగింది. దీనికి సంబంధించి మూడున్నర లక్షల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లుగా వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిసింది, అది నిజమేనా, అయినచో నష్టపోయిన రైతులను ఏ రకంగా ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుందో తెలియజేయాల్సిందిగా కోరుతూ, ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ప్రాంతాలన్నీ అటవీ ప్రాంతాలు. ఈ ప్రాంతాలలో సోయాబిన్, పత్తి, వరి, జొన్న వంటి పంటలు నష్టపోయాయి. అయితే, ఈ ప్రాంతాలలో ఎక్కువ అటవీ గ్రామాలు, ఏజెన్సీ గ్రామాలున్నాయి. ఆ రైతాంగానికి పట్టాలు లేనందున వారికి రైతుబంధు కూడా రావడం లేదు. కాబట్టి ఇలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకునే దిశగా ఏమైనా ప్రణాళికలు తయారు చేస్తున్నదా లేదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

అదే విధంగా గడచిన ఏడు సంవత్సరాలుగా ఎక్కువ మొత్తం చూస్తే ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రావడం లేదు. నిన్న గాక మొన్న హైకోర్టు కూడా రైతులను ఏ రకంగా ఈ ప్రభుత్వం ఆదుకోవాలనుకుంటుందనే విషయాన్ని కూడా ప్రశ్నించడం జరిగింది. పట్టాలు లేనటువంటి రైతులు పంట బీమా,

రైతుబంధు రాని రైతులు వేలాది మంది ఉన్నారు. రైతులకు పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రత్యేకంగా ఆలోచించి ఆ రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఏక కాలంలో రుణమాఫీ అనేది ఇప్పటివరకు ఎంత మందికి వర్తింపజేశారనేది వ్యవసాయ శాఖామాత్యులు చెప్పాలి. మా దగ్గర ఉండే రామప్ప చెరువు కింద వందలాది ఎకరాలలో పంట నష్టం జరిగింది. వీరందరిని కూడా ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.మెతుకు ఆనంద్:– అధ్యక్షా, ఏదైనా రాష్ట్రం గానీ, దేశం గానీ అభివృద్ధి చెందాలంటే మూడు రంగాలలో అభివృద్ధి చెందితే ఆ దేశం గానీ, రాష్ట్రం గానీ కచ్చితంగా అభివృద్ధి చెందుతుంది. అవి (1) విద్య (2) వైద్యం (3) వ్యవసాయం. ఇది గుర్తించిన మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారనే విషయం మనందరికీ బాగా తెలుసు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రైతు వేదికలను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగింది. అయితే, ఈ రైతు వేదికలను ఏ విధంగా వాడుకుంటున్నారు? దీనికి సంబంధించి అవగాహన కల్పించడం గురించి ప్రభుత్వపరంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అనేది చెప్పాలి. అట్లాగే ప్రతి అయిదు వేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను నియమించిన మాట వాస్తవమేనా? అట్లాగే ఒకే పంట వేస్తే దిగుబడి వంటి ఇతరత్రా ఇబ్బందులు ఎదురవుతాయి కాబట్టి పంట మార్పిడికి సంబంధించిన విషయంలో ప్రభుత్వపరంగా ఏ విధంగా అవగాహన కల్పిస్తున్నారు, ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారనేది చెప్పాలని కోరుతున్నాను.

చివరగా సకాలంలో పంటలు వేస్తేనే లాభసాటిగా ఉంటాయి కాబట్టి ఆ దిశగా ప్రభుత్వమేమైనా చర్యలు తీసుకుంటుందా అనేది తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మల్లు భట్టివిక్రమార్క గారు ప్రస్తావించిన అంశాలలో మొదటగా గులాబ్ తుఫాను వల్ల జరిగిన పంట నష్టానికి సంబంధించి సభ్యులు అడిగారు. వాస్తవంగా వర్షాలు రావడం, కొద్దిపాటి ఎక్కువ రావడం, కొన్ని సందర్భాలలో భారీగా రావడం, మరికొన్ని సందర్భాలలో అతి భారీగా రావడం వంటివి మనం చూస్తుంటాము. అయితే, ఎప్పుడు వర్షం ఏ రకంగా వస్తుందనేది వ్యవసాయ శాఖ గానీ, భారత వాతావరణ శాఖ (IMD) ప్రామాణికతల ప్రకారంగా ఏ మోతాదులో ఏ రకమైన వర్షం వచ్చినప్పుడు అది వ్యవసాయ శాఖ దానిని స్వీకరించి నష్టాన్ని అంచనా వేయడం కోసం దేశానికి సంబంధించి కొన్ని ప్రామాణికతలుంటాయి. అట్లా తీసుకున్నప్పుడు ఈ సంవత్సరం ఇంతవరకు కురిసిన మొత్తం వర్షం 757.2 మిల్లీ మీటర్లు. ఇది సాధారణ వర్షపాతం. దీనికి గాను అదనంగా కురిసినటువంటిది 30 శాతం అంటే 1వెయ్యి 20.80 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే కేవలం ముప్పై శాతం నమోదైంది.

IMD యొక్క నిబంధనల ప్రకారంగా ఒక సెంటీ మీటరు వర్షం పడితే దానిని స్వల్ప వర్షపాతమంటాము. 2 నుంచి 6 సెంటీ మీటర్ల వర్షం పడితే దానిని సాధారణ వర్షపాతం కింద గుర్తిస్తాము. 7 నుంచి 11 సెంటీ మీటర్ల వర్షం పడితే భారీ వర్షపాతమంటాము. 12 నుంచి 20 సెంటీమీటర్ల వర్షం పడితే దానిని అతి భారీ వర్షపాతంగా మరియు 21 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షం పడితే అత్యంత భారీ వర్షపాతంగా మనం పరిగణిస్తాము. జూలై మాసంలో కురిసిన వర్షాన్ని పరిశీలిస్తే ఒక్కరోజు మాత్రమే మొత్తం 19 జిల్లాలలో ఈ వర్షపాతం నమోదైంది. అదే విధంగా సెప్టెంబర్ మాసంలో 19 సెంటీ మీటర్లకు మించి పడిన వర్షం కూడా ఒక్కరోజు మాత్రమే 18 జిల్లాలలో నమోదైంది. ఈ రెండు సందర్భాలు మినహాయిస్తే ఈ సీజన్ మొత్తంలో కూడా మొత్తం సాధారణ వర్షమే కురిసింది. జిల్లాలలో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల నివేదిక ప్రకారంగా జూలై మరియు సెప్టెంబరు మాసాలలో పంటలకు ఎక్కడైనా కొంత నష్టం కలిగితే, నష్టమంటే రెండు మూడు రకాలుగా ఉంటుంది. కురిసిన వర్షం అలాగే ఆ పొలంలోని పంట రెండు, మూడు రోజులు మునిగిపోయి ఉంటే ఆ పంట తేరుకునే అవకాశముండదు. ఒక్కొక్కసారి 20, 25 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనా ఆ ఒక్కరోజులోనే వాటరంతా వెళ్లిపోయి (రిసీడ్) అయి ఉంటే మళ్లీ ఆ పంట

కోలుకుంటుంది. ఒకవేళ తాత్కాలికంగా సదరు పంటకు పురుగులు, చీడల బెడద లాంటిది వచ్చే అవకాశముంటే తక్షణం రైతాంగం సస్యరక్షణ చర్యలు చేపడతారు, క్రాప్ కూడా రెస్టోర్ అవుతుంది. ఎక్కడైనా ఒకటి, అర చోట ఆ పంట పనికి రాకుండా పోయే పరిస్థితి ఉంటుందంటే తక్షణం రైతులు దానిని ఇంకొక పంటతో రిప్లేస్ చేస్తారు. కాబట్టి ఒకటి, రెండు వర్షాలు పడిన సందర్భంలో నీళ్లు నిల్వ లేకుండా ఉండి సడన్‌గా ఫ్లాష్ మాదిరిగా వచ్చిపోయే సందర్భాలలో అది మొత్తం పంట నష్టానికి దారి తీస్తుందనడం సరైంది కాదని నేను మనవిచేస్తున్నాను.

11.00 ఉ. అధ్యక్షా, అదేవిధంగా ఈ అనుబంధంలో జిల్లా వ్యవసాయ అధికారులు పంపించిన ప్రాథమిక అంచనాల వివరాలను సభకు సమర్పించడం జరిగింది. సమయానుసారంగా వర్షాలు కురిసిన చోట రైతులు తక్షణమే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గానీ, అనుసరించవలసిన పద్ధతుల మీద కూడా ఎక్కడికక్కడ క్రియాశీలకంగా వ్యవసాయాధికారులు వారికి సూచనలు, సలహాలు ఇచ్చే పని కూడా జరుగుతోంది. ఇది అత్యంత శాస్త్రీయంగా ఏ సీజన్‌కు, ఆ సీజన్‌కు జరుగుతున్న ప్రక్రియ.

అలాగే కాంగ్రెస్ సభ్యులు అంటున్నది ఏమిటంటే, రాష్ట్రంలో ఉన్నటువంటి రైతుల్లో 52 శాతం కౌలు రైతులున్నారని అన్నారు. ఇది పూర్తిగా సత్య విరుద్ధమైనటువంటిది, వాస్తవ విరుద్ధమైనటువంటి అంశం. మనం రైతుబంధు ఇస్తున్నాం farmer to farmer total accounts ఉన్నాయి. మొత్తం డేటా ఉంది రాష్ట్రవ్యవసాయ శాఖ దగ్గర. భారతదేశంలోని ఏ రాష్ట్రం దగ్గర కూడా ఇంత నిక్కచ్చిగా, ఇంత శాస్త్రీయంగా తయారు చేసిన డేటా లేదు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత ఇంకా సంపూర్ణంగా, భూ రికార్డుల ప్రక్షాళన తరువాత ప్రతి రైతు యొక్క ప్రతి భూమి నమోదై ఉంది. రెవెన్యూ రికార్డుల్లో నమోదైనటువంటి భూమికి తోడుగా, ఒకవేళ ఏ రైతులదైన రెవెన్యూ రికార్డుల్లోకి ఏ కారణం చేతనైనా రాకపోయినా అటువంటి రైతులది సాగు అయ్యే చోట ఏ పంట వేశారనే విషయాలు నమోదై ఉన్నాయి. ఆ లెక్కతీస్తే ఇవాళ్ల మనం ఇస్తున్నటువంటి రైతుబంధులో సన్న, చిన్నకారు రైతులకే మనం ఇచ్చేటువంటి రూ.15వేల కోట్ల రైతుబంధు డబ్బులు 92శాతం రైతాంగం సన్న, చిన్నకారు రైతులే ఉన్నారు. కాబట్టి, వారు చెప్పేటువంటి ఈ 52శాతం కౌలు రైతులు ఎక్కడినుండి వస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. వారు చెప్పేటువంటిదైతే వాస్తవం కాదు.

ఒకవేళ వారి దగ్గర ఏదైనా మండలానికి సంబంధించి గానీ, గ్రామానికి సంబంధించి గానీ, నియోజకవర్గానికి సంబంధించిన కౌలు రైతుల వివరాలు గనుక ఉంటే, సమర్పించమనండి. తప్పకుండా దానికి జవాబు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. లేదు అధ్యక్షా లేదు. మొత్తంగా కౌలు రైతులు లేరా అంటే, నేను ఆ మాట అంగీకరించను. కానీ, కౌలు యొక్క శాతం ఏదైతే ఉందో అది చాలా తక్కువ. తెలంగాణలో తలసరి భూమి కలిగినటువంటి వారి యొక్క శాతం భారతదేశంలోనే అతి ఎక్కువ. ఆంధ్రప్రాంతంతోనో, వేరో ప్రాంతంతోనో పోలిస్తే ఇక్కడ జరిగేటువంటి వ్యవసాయంలో కౌలు రైతులు అధికంగా ఉన్నారనేటువంటి భ్రమకు మనం ఎవ్వరం గురి కావాల్సిన అవసరం లేదనేది నా మనవి.

ఒకవేళ కౌలు రైతులు ఎక్కడైనా ఏ మోతాదుల్లోనైనా ఉంటే, అది ఏ సంవత్సరానికి, ఆ సంవత్సరానికి పంట కాపు మీద తీసుకుంటారు. ఒక సంవత్సరం తీసుకుంటారు, మరో సంవత్సరం మార్చుకుంటారు. ప్రతి సంవత్సరం అది రెన్యువల్ అవుతుంటుంది వారి యొక్క ఇష్టాఇష్టాలనుబట్టి. రైతు యొక్క ఇష్టాన్ని బట్టి, కౌలుకు చేసేటువంటి వారి ఇష్టాన్ని బట్టి ఉంటుంది. ఎవరైనా చేయలేనటువంటి ల్యాండ్‌లార్డ్స్ గానీ, నాలాంటి వారిమి గానీ సేద్యం చేయలేని పరిస్థితి ఉంటే, ఆ సంవత్సరానికి ఎవరికో ఇస్తాం, చేయించుకుంటాం. అది వారి ఇద్దరి మధ్య ఉండె అండర్‌స్టాండింగ్ తప్ప, అచ్చంగా కౌలు రైతులని నామకరణం చేసి ఆంధ్రాలో ఏ రకంగానైతే వ్యవహారికంగా ఉందో ఆ పద్ధతిలో తెలంగాణలో లేదు.

అదేవిధంగా వారు ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు. రైతులకు జరిగేటువంటి నష్టానికి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుండి అసలు ఏమి ఇవ్వలేదనే మాట చెప్పినారు, అది వాస్తవం కాదు. ఒక మనవి

అధ్యక్షా. ఒకసారి ఇవ్వడమే కాదు, 2009 నుండి 2014 దాకా వారి ప్రభుత్వ హయాంలో పెండింగ్ ఉన్నటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి పాత బకాయిలను తీర్చడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో తెలంగాణ ప్రభుత్వం రూ.668కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీని అందజేయడం జరిగింది. ఇది యాథార్థం, మేము ఇచ్చి ఉన్నాం. ఇవ్వనేలేదంటే, దానికి మనం చెప్పేది ఏముంటుంది.

అదేవిధంగా, లోన్ వేవర్ క్రింద ఇంతవరకు ఎంతమందికి ఇచ్చారని గౌరవ సభ్యులు శ్రీ వి.ఎం. అబ్రహం గారు అడిగారు. 4,07,000 రైతంగానికి రూ.733కోట్లు అందజేయడం జరిగింది. మిగిలినటువంటి రూ.1500కోట్లు 8,67,000 వంది రైతంగానికి ఇవ్వడానికి ప్రాసెస్ ఇప్పటికే ప్రారంభమైంది. ఇస్తానే ఉన్నాం, అది కంటిన్యూయస్ ప్రాసెస్, అది జరుగుతోంది. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ రాజాసింగ్ గారు మరియు శ్రీ రఘునందన్ రావు గారు ప్రస్తావించిన అంశం, ముఖ్యమైన అంశం.

ఈ అంశాన్ని ప్రతి సందర్భంలో బయట, శాసనసభ వెలుపల అనేక సందర్భాల్లో దానిని ఒక అంశంగా తీసుకొని తరచుగా మాట్లాడుతున్నారు కొంతమంది సభ్యులు, కొన్ని పార్టీల వాళ్లు. ఇది బీమాకు సంబంధించినటువంటి అంశం. కొన్ని ఆసక్తికరమైన అంశాలున్నాయి. నేను తమరి ద్వారా సభ ముందు ఉంచి గౌరవ సభ్యుల అవగాహన కోసం, అదేవిధంగా బయట ఉండేటువంటి ప్రజలు గానీ, రైతాంగం గానీ, ఎవరైనా కొన్ని అపోహలు కలిగిఉంటే వారు గానీ, ఇతరత్రా ఎవరైనా వాస్తవాలు గ్రహించడం కోసం ఈ విషయాల్ని తమ ముందు ఉంచుతున్నాను.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అనే పథకాన్ని ప్రస్తుతం ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తరుణంలో 2016-17, 2017-18 రెండు సంవత్సరాలకు సంబంధించినటువంటి బీమా ప్రీమియం తెలంగాణ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం చెల్లించింది. రైతులకు వచ్చేటువంటి ఇన్స్యూరెన్స్ డబ్బులు వచ్చేశాయి. అలాగే 2018-19, 2019-20 ఈ రెండు సంవత్సరాలకు సంబంధించినటువంటి క్లెయిమ్స్ సెటిల్ కావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేటువంటి డబ్బులు వారు చెప్పినట్లు వాస్తవంగానే వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా కొన్ని చెల్లించింది, ఇంకా కొన్ని చెల్లించేది కూడా ఉంది. ఇంకా చెల్లించాల్సిన కొన్ని నిధులు ఈసారి బడ్జెట్‌లో పెట్టాం. అవి కూడా చెల్లిస్తాం, వాటికి ఇక సమస్య లేదు.

ఉన్న విషయం ఏమిటంటే, ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం వారే ఈ ఇన్స్యూరెన్స్‌ను ఒకసారి రెవ్యూ చేసుకొని వారు తీసుకువచ్చినటువంటి ఒక కొత్త విధానం ఏమిటంటే రైతులు గానీ, రాష్ట్రప్రభుత్వాలు గానీ ఖచ్చితంగా వాళ్లు ఇన్స్యూరెన్స్ చేసుకోవాలనే నిబంధనను మేమ పెట్టడం లేదు. మేం మ్యాన్‌డేటరీ చేస్తలేం. ఇది ఆప్షనల్ చేశాం మీ ఇష్టం ఉంటే చేసుకోండి, లేదంటే లేదని కేంద్రమే ప్రకటించింది.

గౌరవ సభ్యులు శ్రీ రాజాసింగ్ గారు మరియు రఘునందన్ రావు గారు దీనిమీద దృష్టి పెట్టాలి. కేంద్ర ప్రభుత్వమే ఇది ఆప్షనల్ చేసింది. పైగా ఇంకొక విషయం. మనమే కాదు అధ్యక్షా, దేశంలో progressive agricultural statesగా పిలవబడుతున్నటువంటి పంజాబ్, హర్యానా, వెస్ట్ బెంగాళ్ గానీ, సాక్షాత్ ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి గుజరాత్ రాష్ట్రం గానీ, ఆంధ్రప్రదేశ్ గానీ, మరో రాష్ట్రం గానీ ఇవన్నీ కూడా దీని నుండి బ్యాకప్ అయ్యాయి. అప్షనల్ చేశారు కాబట్టి, మ్యాన్‌డేటరీ లేదు కాబట్టి, కచ్చితంగా చేసుకోవాలనే నిబంధన లేదు కాబట్టి. రెండవ విషయం - అత్యంత ఆసక్తి కలిగించేటువంటి విషయం ఏమిటంటే, ఇన్స్యూరెన్స్ చేసినప్పుడు మనం ఏమి ఆశించి చేస్తాం అధ్యక్షా. రైతులకు మేలు జరగాలని కదా మనం చేసేది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాల్సిన తీరు అది కదా. కానీ, కేంద్ర ప్రభుత్వం చాలా విచిత్రంగా దీనివల్ల రైతంగానికి మేలు జరుగుతుందా, లేదా అనే విషయాన్ని పక్కకుపెట్టి, మేము ఒక నిబంధన పెట్టాం, ఒక పాలసీ తెచ్చాం మీరు చేస్తరా? లేదా అన్నట్లు ఇంపోజ్ చేసింది.

మనం చేశాం, కానీ దాని పర్యవసనాలు ఒకసారి ఆలోచించి చూస్తే అధ్యక్షా. 2018-19, 2019-20లో

మనం ప్రీమియం రూపంలో రూ.470.77కోట్లు చెల్లించడం జరిగింది. అదేవిధంగా ఒక్కమాటలో చెప్పాలంటే మొత్తంగా ఇప్పటిదాకా బీమా కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు కలిపి రూ.989.81కోట్లు ప్రీమియంగా చెల్లిస్తే రైతాంగానికి వచ్చింది ఎంతా అంటే రూ.817.65కోట్లు. అంటే, రూ.172కోట్లు మన ప్రభుత్వం నుండి, మన రైతుల నుండి ఇన్స్యూరెన్స్ కంపెనీలకు పోయాయి, మన రైతులకు మేలు జరగలేదు.

ప్రతి సంవత్సరం ఇన్స్యూరెన్స్ మీరు కడతలేరు, రైతులకు నష్టం జరుగుతోంది, ఇన్స్యూరెన్స్ కట్టడం లేదని గగ్గోలు పెడుతున్నారు గానీ, వాస్తవంలోకి పోయి పరిశీలించేటువంటి ప్రయత్నం చేయడం లేదు. వాస్తవంగా జరగాల్సింది ఏమిటంటే, ఇన్స్యూరెన్స్ మీద ఒక విధాన నిర్ణయం చేయాలన్నప్పుడు ఈ దేశంలో వ్యవసాయాన్ని కేంద్ర ప్రభుత్వం తన చేతులోకి తీసుకున్నది. కాబట్టి, విధానాలు చేసేటువంటి నిర్ణయాలను కేంద్రం ఆలోచన చేసి మొత్తం ఈ దేశంలో farm wise, farmer wise ఇన్స్యూరెన్స్ చేయడానికున్న అవకాశాల మీద వాళ్లు అధ్యయనం చేయాలి. అది చేయకుండా గుండుగుత్తగా ఇన్స్యూరెన్స్ చేసేస్తే, ఒకే ఊర్లో వారు పెట్టినటువంటి పారామీటర్స్ ప్రకారంగా అది అట్రాక్ట్ అవుతలేదు. వాళ్లు గ్రూప్ ఇన్స్యూరెన్స్ పెట్టేశారు, ఏరియా ఇన్స్యూరెన్స్ పెట్టేశారు, కెలామిటీ ఇన్స్యూరెన్స్ పెట్టేశారు. దాంట్లోకి రైతులు రావడం లేదు. అంటే మనం డబ్బులు కట్టడమే తప్ప, ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ వచ్చేటువంటి అవకాశం మనకు లేదు. వస్తే కూడా మనం కట్టినదానికంటే తక్కువ వస్తుంది.

ఇన్స్యూరెన్స్‌లో పలు విభాగాలు మనం చూస్తుంటాం. ఉదాహరణకు యాక్సిండెంట్స్ అయితే దాంట్లో, మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ అయినటువంటి వారిది case to case ఉంటుంది. కాబట్టి, ఆ ఇన్స్యూరెన్స్ కంపెనీ వారు ఒక మనిషిని డిప్యూట్ చేసి వివరాలు తీసుకుంటారు. అక్కడ సాధ్యం అవుతుంది person to person. అదేవిధంగా ఫైర్ యాక్సిడెంట్ అయినా, ఒక దొంగతనం అయినా ఇటువంటి వాటన్నింటినీ individual గా చేస్తారు. కానీ, దేశంలో ఉండేటువంటి మొత్తం రైతులకు సంబంధించినటువంటి ఇన్స్యూరెన్స్ చేయాలంటే, ఇన్స్యూరెన్స్ కంపెనీ చేయలేదు, సాధ్యం కాదు. మరి ఎవరు చేయాలంటే, కేంద్ర ప్రభుత్వం చేయాలి. కేంద్ర ప్రభుత్వం చేయాలంటే ఏం విధానం రావాలి? Farmer to farmer, farm to farm insure చేసుకుంటే ఆ వివరాలను నమోదు చేసుకొని, దానిని Actuarial Science అంటారు. ఉన్నటువంటి స్థితిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసి farm to farm property, అక్కడ ఉండేటువంటి పంటను అంచనా వేసుకొని దానిమీద వారు ప్రీమియంను నిర్ణయించేటువంటి శాస్త్రీయత అభివృద్ధి కావాలి. ఇవేవి చేయకుండా గుండుగుత్తగా పెట్టారు. కేంద్రానికి కూడా అర్థం అయ్యింది ఏమిటంటే, వారు బయటకు కమిట్ కాలేదు. మనం కట్టినదానికంటే కూడా వచ్చేది తక్కువ ఉంది. కాబట్టి, దీనిని ఆప్షనల్ చేసేద్దామని చేశారు. ఈ సందర్భంలో కూడా మనం అలాగే కట్టి నష్టపోవాలా, ఏమి చేయాలి. దానికి కొత్త విధానం కావాలా ఏమిటి అని దానిమీద చర్చ జరగాలి. దానికోసం మనం కేంద్రంతో మాట్లాడాలి. కేంద్రానికి ఆ విజ్ఞప్తి చేయాలి తప్ప, అదేదో నెపం రాష్ట్ర ప్రభుత్వం మీద పెట్టి, రాష్ట్రం చేయనందుకే ఇది అయినట్లు ఈ రకంగా మాట్లాడటం సత్య దూరం.

11.10 ఉ. ఇన్సూరెన్సు పాలసీలలో పలు విధానాలు ఉంటాయి. రోడ్డు ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు ఇలాంటి వాటికి నేరుగా ఇన్సూరెన్సు కంపెనీ వాళ్ళే చెల్లిస్తారు. కానీ దేశంలో ఉన్నటువంటి రైతులకు ఇన్సూరెన్సు చేయాలంటే ఇన్సూరెన్సు కంపెనీ చేయలేదు. అది కేంద్రప్రభుత్వం చేయాలి. Farmer to farmer, farm to farm ఇన్సూరెన్సు చేస్తే ఆ వివరాలను నమోదు చేసుకుని, ఉన్నటువంటి స్థితిని, పంటని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసి దానిమీద వాళ్ళు ప్రీమియంను నిర్ణయించే శాస్త్రీయత అభివృద్ధి కావాలి. ఆ విషయం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి. కేంద్రానికి విజ్ఞప్తి చేయాలి. ఆ నెపాన్ని రాష్ట్రప్రభుత్వం మీద పెట్టి, రాష్ట్రం చేయనందుకే ఇలా అయిందని మాట్లాడటం సత్యదూరం అధ్యక్షా.

తెలంగాణ రైతాంగం అప్పులు చేయకుండా బాగుపడాలనే ఇన్వెస్టిమెంటు సబ్సిడీ ఇస్తున్నాము. రైతుబంధు పథకం గౌరవ ముఖ్యమంత్రిగారి మానసపుత్రిక. ప్రపంచంలోనే ఎక్కడా ఇటువంటి పథకానికి అంకురార్పణ జరగలేదు. ఏదేశంలో అయినా ఈ రకమైన ఇన్వెస్టిమెంటు సబ్సిడీ ఉందా?

రైతు అనేవాడు ఎలాంటి అప్పులు లేకుండా వ్యవసాయాన్ని చేసుకోవాలనేదే మన విధానం. అటువంటి సందర్భంలో రైతులు అప్పుల ఊబిలో మునిగిపోయారు, రైతులను ఆదుకోవాలి లాంటి నెగిటివ్ చర్చ చేస్తే ఆ చర్చ రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంచేవిధంగా ఉండదు.

భవిష్యత్తులో ఇన్స్యూరెన్సుకి సంభంధించిన వ్యయవిధానాలపై కేంద్రప్రభుత్వంతో చర్చ జరిపి, పార్లమెంటులో కూడా దానిమీద చర్చ జరగాలి. రాష్ట్రప్రభుత్వం తరపునుంచి కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు పలు దఫాలుగా ఈ ఇన్సూరెన్సు పాలసీ అనేది అశాస్త్రీయంగా ఉంది దీనిమీద ఏదైనా చేయాలి అనే ఆలోచన వెలిబుచ్చినారు. దానికి కూడా భవిష్యత్తులో తప్పకుండా ఒక పరిష్కారం వస్తుందని నేను ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు:– అధ్యక్షా. నేను దాదాపు 40 సంవత్సరాలనుంచి చట్టసభల్లో ఉన్నాను. పార్లమెంటులో కూడా ప్రతీ సమావేశంలో అనేక రాష్ట్రాలకు చెందినటువంటి గౌరవ పార్లమెంటు సభ్యులు ఈ విషయంలో చాలా గొడవ చేస్తారు. బీహారులో చాలా భయంకరమైన వరదలు వస్తాయి. గోసీ, గండకీ అనే నదులు గంగానదిలో కలిసే సమయంలో గంగానది నిండుగా ప్రవహిస్తూంటే బ్యాక్‌వాటరు వచ్చేస్తాయి. ములుగు శాసనసభ్యురాలు అనసూయగారు చెప్పింది వంద శాతం కరెక్టు. చిన్నచిన్న ఉపనదులు గోదావరిలో కలిసే క్రమంలో గోదావరి మామూలుగా ఉంటే ఈ నీళ్ళు పారుతూ వెళ్ళిపోతాయి. అదే గోదావరి కొద్దిగా ఉధృతంగా ఉన్నాకానీ దానిలో ప్రవాహం పెరిగి బ్యాక్‌వాటర్ వచ్చేస్తాయి. నిరంతరంగా కురిసే వర్షం, ఈ బ్యాక్‌వాటర్ కలిసి పంటలన్నీ మునిగిపోతాయి. ఆ నీళ్ళు ఒక్కరోజుకు మించి పంటలలో ఉంటే పంటలు మొత్తం చెడిపోతాయి. పంట చేతికి రాకుండా పోతుంది. కొన్ని గంటలు ఉంటే వెంటనే కొన్ని పిచికారీలు చేస్తే పంటను రక్షించే అవకాశం ఉంటుంది.

ఇక్కడ రెండు విషయాలు సంస్కరించబడవలసిన అవసరం ఉంది. కేంద్రంలో ఏపార్టీ అధికారంలో ఉంది అనేది ముఖ్యం కాదు. ప్రభుత్వంలో ఎవరైనా అధికారంలో ఉండొచ్చు. కాంగ్రెసుపార్టీ వారిది తప్పు అనినేను అనడం లేదు. ఆ వ్యవస్థే, ఆ పద్ధతే తప్పుగా ఉంది. శాసనసభ్యులు తప్పుగా చెపుతున్నారని నేను అనడం లేదు. ఎందుకంటే రైతులులేని నియోజకవర్గాలు ఉండవు. శాసనసభ్యులు నియోజకవర్గాలలో పర్యటనకు వెళ్ళినపుడు రైతులు వారితో మొర పెట్టుకుంటారు కాబట్టివారు ఇక్కడకొచ్చి ప్రశ్నిస్తున్నారు, ప్రశ్నించవలసిందే.

ఉదాహరణకు హైద్రాబాదులో వర్షానికి వరదలు వచ్చి చాలా నష్టం జరిగింది. అలాగే శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డిగారు కూడా మా నియోజకవర్గంలో కూడా జల్‌పల్లి అనే ప్రాంతంలో చాలా నష్టం జరిగింది, మా వాళ్ళను ఆదుకోవాలి అని చాలా గొడవ చేశారు. పరిస్థితిని అంచనావేసి దాదాపు రూ.8000 కోట్లు నష్టం జరిగిందని కేంద్రానికి నివేదిక పంపాము. ఎనిమిది రూపాయలు కూడా ఇవ్వలేదు.

ఇక్కడ ఏమి జరుగుతుందంటే, ఫైనాన్స్ కార్పోరేషన్‌వారు చేసే కేటాయింపులలో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే కొంత డబ్బు అందుబాటులో ఉండాలి అనే ఉద్దేశ్యంతో డిజాస్టర్ మేనేజ్ మెంట్ అని ఇంకొక పద్దును పెట్టారు. అది అన్ని రాష్ట్రాలకు ఇస్తారు. మనకు కూడా ఇస్తారు. మన బడ్జెట్ కేటాయింపులలో కూడా అది ఉంటుంది. కావాలంటే గౌరవ సభ్యులు బడ్జెట్ పేజీలు చూసుకోవచ్చు.

ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా తాత్కాలిక అంచనా, వాస్తవ అంచనా అని రెండు అంచనాలు ఉంటాయి. తాత్కాలిక అంచనాల కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తారు. కానీ కతంతా కేంద్రం దగ్గరే ఉంది. అనాదిగా, స్వతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచీ ఇదేకథ. కేంద్రంప్రభుత్వం కేంద్ర బృందాన్ని పరిశీలించడానికి పంపిస్తుంది. ఆ బృందం రావడమే చాలా ఆలస్యంగా వస్తారు. కొన్ని సందర్భాలలో అయితే మునిగి పోయిన పంటపోయి, మళ్ళీ పంట

ఈనుతున్నప్పుడు వస్తారు. మొన్న హైద్రాబాదులో వరదలు వచ్చినపుడు వారు రానేలేదు. గౌరవ శాసనసభ్యులకు నా మనవి ఏమిటంటే కొన్ని చర్చలు చాలా ఔన్నత్యంతోని కూడుకుని జరగాలి. చాలా గొప్పగా జరగాలి. కాంగ్రెసు హయాంలో బకాయిలు ఉన్న ఆరుకోట్లు మేము చెల్లించాము అని మంత్రిగారు చెప్పారు. మీరు చెల్లించాల్సిందే. మీ బాధ్యత అది. కాంగ్రెసు హయాంలో జరిగినా ఇప్పుడు ప్రభుత్వం మారిపోయి మీరు వచ్చారు కాబట్టి మీరు చెల్లించాల్సిందే. అది యదావిధిగా జరిగిపోవల్సిందే.

అధ్యక్షా. రెండు విషయాలను చెపుతాను. నేను కూడా రైతునే. ఈరోజు కూడా నాకు వ్యవసాయం ఉంది. నేను అనుభవపూర్వకంగా రెండు విషయాలను చెపుతున్నాను. ఫసల్ బీమా, ఇతర బీమాలు అన్నీ బోగస్. స్వామినాధన్, అశోక్ గులాటి లాంటి పెద్దపెద్ద వ్యవసాయ నిపుణులు కేంద్రానికి అనేక రికమండేషన్లు చేశారు. కానీ దాన్ని ఎన్నడూ కేంద్రం పట్టించుకోలేదు.

రెండవది రైతులలో ఒకరకమైన నిరాశ వచ్చేసింది. దిక్కులేక అప్పుకోసం బ్యాంకుకు పోతే, వాళ్ళు ప్రీమియం కట్ చేసుకుంటారు. కేంద్రం పెట్టిన విధానాలు ఎట్లా ఉంటాయంటే, మండలం మొత్తం మునిగిందా, గ్రామం మొత్తం మునిగిందా. గ్రామం మొత్తం మునిగితేనే ఇస్తాము అంటారు. గ్రామం మొత్తం ఎట్లా మునుగుతుంది. ఒక పక్క కొట్టుకుపోవచ్చు, ఇంకొకపక్క మంచిగా ఉండొచ్చు. అదికూడా మునిగితేనే ఇస్తాం అంటారు. ఇట్లా వేలికేస్తే కాలికేస్తారు, కాలికేస్తే వేలికేస్తారు. అసలు పంటల బీమా అనేదే ఈ దేశంలో శాస్త్రీయంగా లేదు. దానికి ఎక్కడా న్యాయం జరుగడంలేదు. వచ్చే సమావేశాలలో ఈ అంశాన్ని పెట్టినట్లయితే అధ్యయనపూర్వకంగా మంచి చర్చ చేసి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిద్దాం.

అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలు ఈ చిల్లర విషయాలని పక్కన పెట్టి నిజమైన ఆలోచనలవైపు పురోగమిస్తున్నారు. మనం ఇంకా ఇక్కడనే కొట్టుకుని చస్తున్నాము. ఇది కరెక్టు కాదు. భారతదేశం చాలా పెద్ద దేశం. ఇంత పెద్ద దేశంలో పంటలు పండడము అనేది వర్షాలు కురవడం మీద ఆధారపడి ఉంటుంది. కొన్ని సందర్భాలలో వర్షం కురవక క్షామ పరిస్థితులు రావచ్చు. కరువు ఏర్పడొచ్చు. కొన్ని పరిస్థితుల్లో వర్షం ఎక్కువ కురిసి అతివృష్టివచ్చి పంటలు కొట్టుకుపోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఆహారం అనేది మానవుడి ప్రాథమిక అవసరం కాబట్టి ఆహార కొరత లేకుండా ఏ దేశం అయినా బఫర్ స్టాక్ అని పెట్టుకుంటుంది.

11.20 ఉ. అప్పుడు ఏం జరుగుతుంది? ఏ రాష్ట్రం కూడా ముందుకు రాదు. పండిన కొద్దిపాటి పంటను వాళ్ల కోసం పెట్టుకుంటారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశాన్ని కాపాడాలంటే, దేశ యావన్మంది ప్రజలకు ఆహారధాన్యాలు సమకూరాలంటే, వాటి కొరత రాకూడదంటే ఆ బాధ్యతను రాజ్యాంగం కేంద్రం మీద పెట్టింది. దానిలోంచి పుట్టిందే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్ల దగ్గర బఫర్ స్టాక్స్ పెట్టాలి, వాళ్లు దేశంలో గోదాములు కట్టాలి. ఈ రోజు అత్యధిక గోదాములు కలిగి ఉన్నది ఎవరంటే మన ఎఫ్‌సిఐయే. వాళ్ల గోదాములు దేశవ్యాప్తంగా ఉంటాయి. ఈ రాష్ట్రంలో ఉంటాయి, ఆ రాష్ట్రంలో ఉండవు అనేది లేదు. భారతదేశం అంతటా ఉంటాయి. ఎందుకు? ఎక్కడ కొరత ఏర్పడ్డా, ఒక చోట నుండి మరొక చోటికి తరలించి, ప్రజలకు ఆహారధాన్యాలు అందించాలి కాబట్టి, ఆ బాధ్యత కేంద్రం మీద ఉంది. స్టేట్ గవర్నమెంట్లలో ఇప్పుడా మెకానిజమే లేదు. స్టేట్ గవర్నమెంట్ దగ్గర గోదాములుండవు, ఆ నిర్వహణ సామర్థ్యం ఉండదు, శాస్త్రీయంగా వాటిని వారు కాపాడలేరు. ఎందుకంటే వారికి ఆ పద్ధతి లేదు కాబట్టి. రాష్ట్రప్రభుత్వాలు ఏమి చేస్తాయి? రైతులకు మద్దతు ధర ఇప్పించి, మా రైతులకు నష్టం వస్తే నిలబడి సహాయం చేస్తాయి. బీమార్ వచ్చింది కాబట్టి రైతులను కాపాడుకోవాలి కాబట్టి అన్ని గ్రామాల్లో పంటను కొన్నాం, ఆలస్యమైనా కొన్నాం. కారణం ఏమిటి? రైతులు నష్టపోకూడదనే ఉద్దేశం. ఇప్పుడు కేంద్రం చేతులెత్తేస్తున్నది. మేము కొనం, మేం తీసుకోం అంటే ఎటుపోవాలి? అందుకే నేను మొన్న రెండు రోజులు ఢిల్లీలో ఉండి, ఆ మంత్రిగారికి చెప్పాను – మీ పద్ధతి కరెక్టుగా లేదు. మేము సంవత్సరానికి ఇంత తీసుకుంటాము అని చెబితే, ఆ ప్రకారంగా పంట వేసుకుంటారు. ఇప్పుడు నాట్లు పడి, కోతల

సమయంలో కౌనము అంటే ఆ విధానం మంచిది కాదు, మార్చమని చెప్పాము. వారు అందుకు తగినట్లు చేస్తున్నారు.

నేను ఏమంటున్నానంటే ఈ బీమా పద్ధతిని రైతులు తీసుకోవడం మానివేస్తున్నారు. ప్రీమియం మేము కట్టమండీ, మాకు ఏం లాభం, మమ్మల్ని దోచి, ఇన్సూరెన్సు కంపెనీలకు పెట్టడమే తప్ప, మాకు వచ్చే లాభమేమీ లేదు అని రైతుల్లో కూడా నిరసన ఉంది. దీని గురించి ఒక నిర్మాణాత్మక నిర్ణయం రావలసి ఉంది. దాని గురించి అన్ని శాసన సభలు చర్చించాల్సిందే, కేంద్రం చర్చించాల్సిందే. ఒక కాంక్రీట్ విధానం రావాలి. బ్లేమ్ గేమ్ కంటే అసలు విషయం పట్టుకుని, చేయాల్సింది చేయడం మంచిది.

రెండవ అంశం. మిత్రులు భట్టిగారు చెప్పిన విషయం గురించి. మేము స్పష్టంగా మా ప్రభుత్వం యొక్క పాలసీని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాం. రైతుల యొక్క భూములను అతి చిన్న స్థాయి అధికారులు, గతంలో పటేల్, పట్వారీల రూపంలో, మొన్నటి దాకా వీఆర్వోల రూపంలో చాలా అరాచకం చేశారు. తెలంగాణలో భూముల విలువలు లక్షలు, లక్షల్లో పెరిగిపోతుంది కాబట్టి హత్యలు జరిగి, పెద్ద గందరగోళం జరిగే పరిస్థితి ఉంది కాబట్టి మేము ధరణి పోర్టల్ తెచ్చాము. దాని వల్ల చాలా రిలీఫ్ వచ్చింది. మనమే చూశాము, అబ్దుల్లాపూర్ మెట్ దగ్గర ఒక వ్యక్తి వెళ్లి తహసీల్దార్ మీద పెట్రోలు పోసి, అతను కూడా కాల్చుకుని, చనిపోయాడు. ఇటువంటి విపరీతమైన పరిణామాలకు దారి తీస్తుంది కాబట్టి మేము ఈ ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చాము. అనేక లక్షలాది రిజిస్ట్రేషన్లు మంచిగా జరుగుతున్నాయి. విదేశాల నుండి వచ్చిన వారు కూడా చూసి, చాలా ఆశ్చర్యపడి, దాన్ని మెచ్చుకుంటున్నారు.

ఇక కౌలు రైతుల విషయంలో మేము ఒకటే చెప్పాము. గతంలో హైకోర్టులు జడ్జిమెంట్లు ఇచ్చాయి భట్టి విక్రమార్కగారూ. భూమి కాపాడుకునే రైతును ఈ కౌలు రైతుల పేరు మీద మేము బలి చేయదలచుకోలేదు. ఆ కాలమ్స్ అన్నీ మేము తీసేశాము. కౌలుకు సంబంధించిన వ్యవహారం ప్రైవేటు వ్యక్తికి, ఆ రైతుకి సంబంధించిన విషయం. ఎందుకంటే ఇందులో కంటిన్యూటీ ఉండదు. నాకు పది రూపాయలు ఎక్కువిస్తే నేను చేస్తాను. రేపు ఇంకొకరు ఇరవై రూపాయలు ఎక్కువిస్తే వారికి ఆ కౌలును ఇవ్వొచ్చు. నాకే ఇవ్వాలని లేదు. ఈ కౌలుదారు మారినప్పుడల్లా రాసుకుంటూ పోవడం ప్రభుత్వం పని కాకూడదని మేము తీసివేశాం. మేము స్పష్టంగా చెబుతున్నాము. రైతులు, కౌలుదారులు, వాళ్లు, వాళ్లు చూసుకుంటారు. ప్రభుత్వానికి దానితో సంబంధం లేదు. మేము కౌలు రైతుల విషయాన్ని పట్టించుకోము. మేము ఇంత స్పష్టంగా చెబుతున్నాము. మాకు ఆ స్పష్టత ఉంది కాబట్టి. ఎందుకు పట్టించుకోము, మాకు మానవీయత లేదా అంటే అట్లా కాదు. అసలు రైతులు నష్టపోవద్దనేది మా పాలసీ. అసలు రైతు తాత, ముత్తాతల నుండి వారసత్వంలో వచ్చిన తన భూమిని కష్టపడి కాపాడుకుంటాడు. అవసరమైతే ఉపవాసం ఉంటాడు కాని, భూమిని అమ్ముకోడు. అలా కాపాడుకోబడే భూమిని గద్దల్లా తన్నుకుపోయే పైరవీకారుల పాలు కాకూడదని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మేము పట్టించుకోవడం లేదు కాని, మరొకటి కాదు.

గౌరవ సభ్యురాలు అనసూయగారు అటవీ హక్కులు, పోడు భూముల గురించి చెప్పారు. అలా కొన్ని లేని పరిస్థితులు ఉంటే, వాళ్లు తీవ్రంగా నష్టపోయిన ప్రత్యేక సందర్భాలు ఉంటే తప్పకుండా వాటిని సానుభూతితో పరిశీలించి వాళ్లను కూడా ఆదుకునే ప్రయత్నం చేయాలి. అంతవరకేగాని ఒక పద్ధతి పెట్టి, నిబంధన పెట్టి మళ్లీ కౌలు రైతులను అఫీషియలైజ్ చేస్తే, అసలు రైతులకు మోసం వస్తుంది కాబట్టి మేము వద్దని అంటున్నాము. అంతకు మించి ఏమీ లేదు. కౌలు రైతులు మాకు పనికిరాని వాళ్లు, వాళ్లు ఉండనేకూడదని మేము అనడం లేదు. కౌలు రైతులు ఉంటారు. నిజంగా ఎక్కడైనా కౌలు రైతులు చాలా దారుణంగా నష్టపోతే, లేదా గిరిజన రైతుల కన్నా చాలా దారుణంగా నష్టపోతే మన శాసన సభ్యులు ఊరుకోరు. తప్పకుండా వస్తారు. సిఎంని కలుస్తారు, మంత్రులను కలుస్తారు, జిల్లా కలెక్టర్లని కలుస్తారు. జిల్లాపరిషత్తు మీటింగుల్లో మాట్లాడతారు, శాసన సభలో మాట్లాడతారు. అంత తీవ్రత ఉంటే ప్రభుత్వం కూడా తప్పకుండా మానవీయ కోణంలో ఆదుకుంటుంది.

మొట్టమొదట ఆర్వోఎఫ్ఆర్ భూములకు రైతుబంధు లేకుండె. తరువాత మన గౌరవ శాసనసభ్యులు, ట్రైబల్ శాసనసభ్యులు అందరూ చెప్పారు. సార్ ఆర్వోఎఫ్ఆర్ పట్టా ఉంది అంటే, తీసుకురండి అన్నాను. జోగు రామన్నగారు అప్పుడు అటవీ శాఖ మంత్రిగా ఉన్నారు. వారికి ఎక్కువ అనుభవం ఉంటుంది. వారి జిల్లాలో పోడు భూములు ఎక్కువ ఉంటాయి. ఇది న్యాయం సార్, చెయ్యాలి మనం అని నాతో ఫైట్ చేశారు. మేము ముందుకు పోయినం, చేసినం. ఇప్పుడు మూడు లక్షల మంది రైతులకు రైతుబంధు వస్తున్నది, రైతుబీమా వస్తున్నది. అన్ని రకాలుగా ఆదుకుంటున్నాము.

నేను మొన్ననే సభలో హామీ ఇచ్చాను. ఈ మూడవ వారం నుండి మన శాసన సభ్యులు క్లెయిమ్స్ తీసుకుంటారు. ఈ పార్టీ, ఆ పార్టీ అని లేదు. శాసన సభ్యుల ఆధ్వర్యంలోనే ఆ యొక్క గ్రామ కమిటీలు వేసి, క్లెయిమ్స్ అన్నీ తీసుకుని మనం జమ చేసుకుందాం. ఒక నెల లోపు అది ప్రాసెస్ అయిపోతుంది. సంతోషంగా పట్టాలిచ్చుకుందాం. వాళ్లని కూడా రోల్స్ మీదకు తెచ్చుకుందామని నేను మనవి చేస్తున్నాను. ఒక్కటే మాట నేను మనవి చేస్తున్నాను. రైతాంగం కొరకు ఎక్కడా జరగనన్ని మంచి పనులు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. మంచి వ్యవసాయీకరణ జరిగింది. మంచి ఫలితాలు వస్తున్నాయి. గౌరవ శాసన సభ్యులను నేను కోరేదల్లా ఏమిటంటే మీ మీ ప్రాంతాల్లో కౌలు రైతులే కావచ్చు, పేద గిరిజన రైతులే కావచ్చు అంత తీవ్రంగా నష్టపోతే, వందో, రెండు వందల కోట్లో అయితే, ఆదుకోలేనంత దుస్థితిలో రాష్ట్రప్రభుత్వం లేదు. తప్పకుండా మానవీయ కోణంలో ఆలోచించి, మా గౌరవ శాసన సభ్యులు ఏ పార్టీకి చెందిన వారైనా సరే, ఏ ప్రాంతానికి చెందిన వారైనా సరే, ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాండి. వ్యవసాయ శాఖ మంత్రిగారికి చెప్పండి. అవసరమొస్తే సీనియర్ ఆఫీసర్ల బృందాన్ని పంపించి, ఎస్టిమేషన్ వేసి, వాళ్లకు కూడా ఇతరులతో పాటు న్యాయం చేసే ప్రయత్నం చేద్దాం అధ్యక్షా.

(Applause from the treasury benches)

మిస్టర్ స్పీకర్:– సమయం ఇప్పటికే 11.25 అవుతున్నది. హౌజ్ బిజినెస్ కూడా చాలా ఉంది.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:– సార్, అంతిమంగా ఇప్పుడు వారు చెప్పినవన్నీ బాగున్నాయి. తప్పనిసరిగా కౌలు రైతులు నష్టపోయినప్పుడు తమరి దృష్టికి తీసుకుని వస్తాము. ఇప్పుడు గులాబ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏదైనా సహాయం చేస్తున్నామా, లేదా? ఎన్యూమరేషన్ చేయిస్తున్నామా, లేదా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:– హండ్రెడ్ పర్సెంట్ చేస్తున్నామండీ. ఆల్‌రెడీ ఆదేశాలు జారీ చేశాము. మా దగ్గర సమాచారం ఉంది. వ్యవసాయ శాఖకు, జిల్లా కలెక్టర్లకు చెప్పడం జరిగింది. చీఫ్ సెక్రటరీగారే స్వయంగా సమీక్షిస్తున్నారు. Those reports are being prepared. తప్పకుండా ఆ నివేదికల ప్రకారం ఎంత మేరకు సాయం చెయ్యాలో చేస్తాము. కేంద్ర ప్రభుత్వ నివేదికలు భలే గమ్మత్తుగా ఉంటాయి. వాళ్ల ఫార్మాట్ చూస్తే మీరు పరేషాన్ అవుతారు. అన్నీ కథలు, కథలుగా ఉంటుంది. మునిగిందా, ఎంత లెవెల్ మునిగింది అని పెద్ద కథలు, కథలుగా ఉంటుంది. శల్య పరీక్ష చేసినట్లు. ఆ రిపోర్ట్‌లన్నీ వాళ్లు పెట్టే నిబంధనల్ని సాటిస్‌ఫై చేసే విధంగా తయారుచేసి, ఆ రికార్డులు పంపిస్తారు. It is under way. గులాబ్ తుఫాన్ వల్ల అనేక రకాలుగా నష్టాలు జరిగాయి. ఒక్క పంటలే కాదు, పాపం కొన్ని గుడిసెలు పోయినాయి. కొంత మంది పాత ఇండ్లు కూలిపోయాయి. అందరికీ సంబంధించిన నివేదికలు తయారవుతున్నాయి. రైతుల గురించి కూడా తయారవుతున్నది. మనం చెయ్యగలిగిన సహాయం ఉన్నట్లయితే తప్పకుండా చేస్తాం అధ్యక్షా.

MR. SPEAKER:- Question Nos.741 and 847 are postponed at the request of the Members. Now, the Question Hour is over.

ప్రకటన

గౌరవ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా ఈరోజు టీ విరామం సమయంలో శాసనసభ మెంబర్స్ లాంజ్‌లో భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు గారి చిత్రపట ఆవిష్కరణ జరుగును. కావున గౌరవ ఫ్లోర్ లీడర్లు మరియు గౌరవ సభ్యులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా కోరడమైనది.

GOVERNMENT RESOLUTION

MR. SPEAKER:- I request the Hon'ble Chief Minister to move the Resolution.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, నిన్ననే మనం శాసన సభలో చర్చ చేశాము. 2021 సెన్సెస్, అంటే జనాభా లెక్కలు కూడా చేయబోతున్నారు. కాబట్టి various Legislative Assemblies, various Political Parties కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపిస్తున్నాయి. నిన్న మన సభలో కూడా యునానిమస్‌గా అన్ని పార్టీలు మనం కూడా విజ్ఞప్తి చేయాలని చెప్పారు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలు అత్యధికంగా యాభై శాతం వరకు ఉన్నారు. కాబట్టి వాళ్లకు ఇంకా అనేక రంగాలలో న్యాయం జరగాలనే ఆలోచన మన రాష్ట్రంలో కూడా ఉంది. నిన్న అందరం కూడా ఏకగ్రీవ తీర్మానం పంపుదామనుకున్నాం కాబట్టి, జనాభా గణనలో ఈ బీసీల కుల గణన కూడా చేయాలని చెప్పి నేను ఈ తీర్మానం ప్రతిపాదిస్తున్నాను.

Speaker Sir, I beg to move that:

"In view of the upliftment of poorer sections of the society, it is necessary to maintain accurate statistics for taking up various welfare measures for benefiting the poorest of the poor. The Second Telangana State Legislative Assembly hereby, with a view to ensure that the provisions of clause (4) of Article 15, clause (5) of Article 15 and clause (4) of Article 16 regarding the socially and educationally backward classes of citizens, as also the provisions of clause 6 of Article 243D and clause 6 of Article 243T regarding backward classes of citizens urges the Central Government that the caste wise census of the backward classes of citizens be conducted while holding the General Census for 2021."

MR. SPEAKER:- Resolution moved. The question is:

"In view of the upliftment of poorer sections of the society, it is necessary to maintain accurate statistics for taking up various welfare measures for benefiting the poorest of the poor. The Second Telangana State Legislative Assembly hereby, with a view to ensure that the provisions of clause (4) of Article 15, clause (5) of Article 15 and clause (4) of Article 16 regarding the socially and educationally backward classes of citizens, as also the provisions of clause 6 of Article 243D and clause 6 of Article 243T regarding backward classes of citizens urges the Central Government that the caste wise census of the backward classes of citizens be conducted while holding the General Census for 2021."

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted unanimously.

జీరో అవర్

11.30 ఉ.

శ్రీ కాలె యాదయ్య:- అధ్యక్షా, మా నియోజక వర్గంలో ఎక్‌మామిడి, మంగాన్‌పల్లి కుమ్మరిగూడ గ్రామాలు ఇందిరాగాంధీ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ద్వారా40–50 సంవత్సరాల క్రిందట దాదాపు 600 ఎకరాల భూమి ఇచ్చారు. అటవీ శాఖ వారు బాగా సతాయించడం వలన వాళ్లకు ఇప్పటి వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు లేవు. పట్టాదారు పాసు పుస్తకాలను ఇవ్వడంతోబాటు రెవెన్యూ రికార్డుల ప్రకారం హక్కులను కల్పించాలని కోరుతున్నాను. మా ప్రాంతం మీదుగా మూసీ ప్రవహిస్తున్నందున అక్కడ పూర్తిగా పేరుకుపోయిన మట్టి దిబ్బలు, ముళ్ల పొదల వలన మూసీ నది ఇరుప్రక్కల ఉన్న కిలో మీటర్ల కొద్దీ పొలాల్లోని పంటలు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మూసీ నది ప్రక్షాళన చేసి అక్కడ ఉన్న రైతులను కాపాడాలని కోరుతున్నాను. వికారాబాదు ఆళ్లంపల్లి నుండి గండిపేట వరకు దాదాపు 40 కిలో మీటర్ల పొడవు మూసీ నదిని ప్రక్షాళన చేసి అక్కడి రైతుల బాగు గురించి చెక్‌డ్యాములను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఆళ్లంపల్లి, కొత్తగాడి, పిల్లిమడుగు, చెంచల్‌పేట, అత్తాపూర్, నారిగూడ, రావులపల్లి, బూల్కాపూర్ ప్రాంతాలకు చెక్ డ్యాములు మంజూరు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ కాలె యాదయ్యగారు చెప్పిన అంశాన్ని

నోట్ చేసుకున్నాను. మంత్రిగారు మరియు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టుల నిర్మాణంలో, కెనాల్స్ ద్వారా, ప్రాజెక్టుల ద్వారా నీళ్లు తీసి పంటలకు అందించే విషయంలో కెనాల్స్ త్రవ్వే సందర్భంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా, ప్రతిపక్ష నాయకులు పెట్టిన అనేక ఇబ్బందులను అధిగమించి ప్రజలకు నీళ్లు అందాలి, తద్వారా పంటలు పండాలని చేస్తున్న కార్యక్రమం. ఆ క్రమంలో లేటెస్ట్‌గా తవ్విన కాలువలకు రాళ్లు పాతించాలి. రైల్వే ప్రాపర్టీకి ఏ విధంగా రాళ్లు పాతి ఉంటాయో, ఆ విధంగానే రిజర్వ్‌డ్ ఫారెస్ట్‌కి సంబంధించిన ప్రాపర్టీకి కూడా ఆర్.ఎఫ్ అని ఉన్న రాళ్లను ఇరుప్రక్కల పాతించడం వలన రైతులు ఆ స్థలాన్ని ఆక్రమించకుండా ఉంటుంది. మెయింటెనెన్స్‌కు సులభంగా ఉండడంతోబాటు మొక్కలు నాటడానికి కూడా బాగుంటుంది. కాబట్టి, ఆ కార్యక్రమాలను తక్షణమే చేయాల్సి ఉంది. దేవాదుల ప్రాజెక్టును ఎప్పుడో నిర్మాణం చేసి పైప్‌లైన్ ద్వారా నీళ్లు వస్తాయి. ఆ పైప్‌లైన్ ఇరుప్రక్కల ఉన్న మెయింటెనెన్స్ స్థలమంతా రైతులు దున్ని ఆక్రమిస్తున్నారు. అక్కడ మట్టి తీసి పైపుల మీద కూడా తడి పొలాలను చేశారు. అక్కడి మట్టి కొట్టుకుపోవడం వలన ప్రెషర్‌కి అక్కడి పైప్‌లైన్లు పైకి లేస్తున్నాయి. ఒకపక్క ముఖ్యమంత్రిగారు ల్యాండ్ అక్విజిషన్ చేసే సమయంలో ప్రతిపక్ష నాయకులు పెట్టిన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పట్టుదలతో ప్రాజెక్టుల నిర్మాణం చేసుకుంటూ ప్రజావ్యాప్తి తెస్తుంటే ప్రతిపక్షాలు దీని మీద ఎక్కడా మాట్లాడడం లేదు. అడ్డగోలు మాటలు మాట్లాడతారు. కానీ, ఇది ప్రజల ఆస్తి దీనిని కాపాడాలి, రాబోయే తరాలకు బ్రతుకుతెరువు కోసం ఉన్న ఆస్తి, ప్రజలకు జీవనాధారం, దీనిని ప్రొటెక్ట్ చేయాలని ఏ యాత్రలోనూ మాట్లాడరు. ఆ విధంగా ప్రజలకు పనికి వచ్చే అనేక అంశాలు ఉన్నాయి. ఇది రాబోయే తరాలకు పనికి వచ్చేది కాబట్టి, తక్షణమే సర్వే చేయించి రిజర్వ్‌డ్ ఫారెస్ట్‌కు ఏ విధంగా రాళ్లు పాతించారో అదే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు కూడా ఒక సింబల్‌ను ఇచ్చి ప్రొటెక్ట్ చేసి మొక్కలు నాటించాలని కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిగారు ఇరిగేషన్ కెనాల్స్‌పై మొక్కలు నాటించే విషయాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

డా. మెతుకు ఆనంద్:- అధ్యక్షా, వికారాబాదు జిల్లా కేంద్రమైన వికారాబాదు పట్టణంలో ఉన్న జూనియర్ కాలేజీకి సంబంధించిన సమస్యల గురించి తమరి ద్వారా గౌరవ విద్యా శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. ఈ జూనియర్ కాలేజీల్లో తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో బోధన జరుగుతున్నది. 22 సెక్షన్లు, 800 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ, తరగతి గదులు 7 మాత్రమే ఉన్నాయి. అకామడేషన్ పరంగా చాలా ఇబ్బంది జరుగుతున్నది. మెట్ల మీద, కారిడార్‌లో కూర్చోపెట్టి తరగతులు నిర్వహించాల్సి వస్తున్నది. షిఫ్టుల వారీగా తరగతులు నిర్వహించినా చాలా ఇబ్బంది జరుగుతున్నది. కాబట్టి, అకామడేషన్‌కి సంబంధించిన సమస్యను దృష్టిలో పెట్టుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతకు ముందే దీని గురించి 2 కోట్లా, 30 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది. కానీ, ఒక కోటి రూపాయలు మాత్రమే విడుదల అయ్యాయి. ఇంకా ఒక కోటి 30 లక్షల రూపాయలు విడుదల కావాల్సి ఉంది. కాబట్టి, ఆ మొత్తాన్ని విడుదల చేయించాలని కోరుతూ, ఉర్దూ జూనియర్ కాలేజీలో గణితం మరియు హిందీ భాషకు సంబంధించి లెక్చరర్ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, ఆఫీసు సబార్డినేట్ పోస్టులు మంజూరు చేయించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ జూనియర్ కాలేజీల్లో ఉన్నటువంటి బోటనీ, ఇంగ్లీషు గెస్ట్ లెక్చరర్ ఫ్యాకల్టీని రెన్యూవల్ చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మతి పి. సబిత :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు డా. మెతుకు ఆనంద్ గారు ప్రస్తావించిన వికారాబాద్ జూనియర్ కాలేజీకి సంబంధించిన సమస్యల గురించి నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కృష్ణా నదిపై మా జిల్లాలో అనేక ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. అందులో భాగంగా మొదటిది మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, రెండవది డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. నా నియోజకవర్గంలో గుడిపల్లి గట్టు నుండి జంగారెడ్డిపల్లి వరకు 160 కిలో మీటర్ల కాలువ వచ్చింది. జంగారెడ్డిపల్లి నుండి మాడుగుల మండలంలో నాగిళ్ల వరకు 60 కిలో మీటర్ల కాలువ వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కాలువకు రూ.180 కోట్లు మంజూరు చేశారు. ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది. పనులు మొత్తం పూర్తి అయ్యాయి. అక్కడి రైతులు పొలాల్లో మొక్కలు నాటితే కూడా రైతులను ఒప్పించి చేయిండం జరిగింది. ఈ 60 కిలో మీటర్ల కాలువ కింద నాగర్‌కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి చారుగొండ మండలం, వెల్దండ మండలం, రంగారెడ్డి జిల్లాలో ఉన్న మారెళ్ల మండలం ......

మిస్టర్ స్పీకర్ :- మీరు జీరో అవర్‌లో ఉపన్యాసాలు ఇస్తే ఎలా? ఇబ్బంది ఏమి ఉందనేది చెప్పండి.

శ్రీ జి. జైపాల్ యాదవ్ :- అధ్యక్షా, రైతులకు సంబంధించి చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము. ఆమన్‌గల్ మండలంలో కొన్ని గ్రామాల్లో నాలుగేళ్ల క్రితం 250 ఎకరాలకు రైతులకు డబ్బులు ఇచ్చేది ఉంది. డిండి ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి ఎర్రవల్లి రిజర్వాయరు 50 శాతం పనులు పూర్తి అయ్యాయి. దాని కింద సేరపరిడపల్లి, బైరాపూరు, చందనాయపల్లి, గోకారం, ఎర్రవల్లి రైతులు కూడా సుమారు 1200 ఎకరాలు ఆ రిజర్వాయరు కింద పోయింది. నేను మొన్న ఆ ప్రాంతం పర్యటించినప్పుడు రైతులు ప్రొటెస్ట్ చేశారు. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమంటే, అక్కడి రైతులు మనకు ఉదారంగా మంచి మనసుతో భూములు ఇచ్చారు. మన ప్రాజెక్టులు, కాలువలు పూర్తి అయ్యాయి. రైతులకు రావాల్సిన భూమి యొక్క నష్ట పరిహారానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు మంచి మనసుతో అంగీకరించి చేసినట్లైతే ఆ ప్రాంత రైతులు సంతోషిస్తారని తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ జైపాల్ యాదవ్ గారు వారి నియోజకవర్గంలో రైతుల ల్యాండ్ అక్విజిషన్‌కి సంబంధించిన విషయాన్ని ప్రస్థావించారు. నోట్ చేసుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

11.40 ఉ. **శ్రీ బి. కృష్ణ మోహన్ రెడ్డి :-** అధ్యక్షా, బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చాలి. 2015వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రిగారు వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని చల్లప్ప కమీషన్‌ను ఏర్పాటు చేయగా, 2016వ సంవత్సరంలో సంబంధిత రిపోర్టును కమీషన్ ఇవ్వడం జరిగింది. 2017వ సంవత్సరం శాసనసభలో బిల్లును కూడా ప్రవేశపెట్టడం జరిగింది. మా నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రానికి చిట్టచివర ఉంటుంది. ఒక వైపు ఆంధ్రప్రదేశ్ మరొకవైపు కర్ణాటక బార్డర్ ఉన్నది. కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల శాసనసభలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చమని ప్రతిపాదనలు పంపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపాదనలు పంపడం జరిగిందని చెబుతున్నారు. ఈ విషయంపై సమాధానం తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు కృష్ణమోహన్‌రెడ్డిగారు బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రస్తావించిన విషయాన్ని ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. నోట్ చేసుకున్నాను. ప్రభుత్వ పరిశీలనలో ఉందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో వరద కాలువ, కాకతీయ కాలువలు ప్రవహిస్తాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన కోరిక ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అధికారులతో వరద కాలువ చెరువులో ఉన్న శాసనసభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరదకాలువ పైకి నీళ్లు పోవాలంటే ఏ విధంగా చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. ఇంతవరకు ఆ విషయంలో చొరవ తీసుకోలేదు. అధికారులను వెంటనే సర్వే చేయమన్నారు, నేను కూడా చెప్పినప్పటికీ

ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నా నియోజకవర్గంలో దాదాపు ఎనిమిది నుంచి తొమ్మిది గ్రామాలు వరద కాలువపైన ఉంటాయి కాబట్టి సంబంధిత విషయంపై చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు విద్యాసాగర్‌రావుగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీమతి డి.అనసూయ:- అధ్యక్షా, 2006వ సంవత్సరంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారి ఆధ్వర్యంలో పేదలకు పని కల్పించడం జరిగింది. గత 15 సంవత్సరాలుగా ఆ పథకం కింద 7,651 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేస్తున్నారు. 18 నెలలు క్రితం వాళ్లు సమ్మె చేశారని వారిని విధుల నుండి తొలగించడం జరిగింది. ఇందులో 2,000 మంది మహిళలు, 3,600 మంది దళితులు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు తండ్రి పాత్రలో ఉన్నారు కాబట్టి దయచేసి వాళ్లను ఉద్యోగాల నుంచి తొలగించకుండా కొనసాగించమని కోరుతున్నారు. అందులో దాదాపు 52 మంది చనిపోవడం జరిగింది. వాళ్లు ఏమైనా నియమాలను అతిక్రమించి ఉంటే వాళ్ల తరఫున నేను చేతులెత్తి దండం పెట్టి కోరుతున్నాను. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా తెచ్చుకున్నది ఉద్యోగాలను కల్పించడం కోసం కాబట్టి వాళ్లను ఖచ్చితంగా ఉపాధిలోకి తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు అనసూయగారు ప్రస్తావించిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రిగారికి తెలియజేస్తాము.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! ہماری پارٹی کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے اسی ہاؤز میں ٹھہر کر کہا تھا کہ اردو کو دوسری سرکاری زبان کا موقف دیا جائے جس پر عمل آوری کی گئی۔ میں اس کے لئے شکریہ ادا کرتا ہوں، مگر ہم چاہتے ہیں کہ اردو کے ساتھ مکمل انصاف ہو۔ ہمارے مغل پورہ میں ایک مدرسہ ہے جس کا نام جامعۃ المومنات ہے۔ ایک Women's Muslim Minority Educational Institute ہے جس میں دو ڈگریز ہوتے ہیں۔ ایک اردو منشی اور مولوی کورس ہے جو ایس ایس سی کے مماثل ہوتا ہے۔ اسی طرح اردو منشی کامل کورس ہے جو انٹرمیڈیٹ کے مماثل ہوتا ہے۔ Article 29 and 30 کے تحت یہ جو کورسس ہیں، اگر ان کورسس کو ہم ایس ایس سی اور انٹرمیڈیٹ کے مماثل قرار دے دیتے ہیں تو بہتر ہوگا اور ہمارے بچے بھی تعلیم حاصل کرسکیں گے۔ ایک اور اہم بات یہ ہے کہ اردو ٹیچرس کے جو ڈی آر ڈی پوسٹس تھے، اس کا 2017ء میں نوٹیفکیشن آیا تھا جس کا نمبر 52 and 53 of 2017 ہے جس میں 900 پوسٹس ہیں۔ ابھی تک 365 پوسٹس پُر کردیئے گئے جبکہ 535 پوسٹس ابھی باقی ہیں۔ تو میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ اس میں ایس جی ٹی اردو جو نوٹیفائی ہوئے وہ 636 ہیں اور جو پُر کئے گئے وہ 301 ہیں جبکہ 335 بچ گئے۔ اسی طرح Urdu Language Pandit کے 26 پوسٹس تھے جن میں سے 9 کو پُر کیا گیا اور 17 بچ گئے۔ ایس اے اردو کے 28 تھے، 12 پُر کئے گئے جبکہ 16 بچ گئے۔ ایس اے میتھس اردو کے 38 تھے، 6 پُر کئے گئے اور 32 بچ گئے۔ ایس اے سوشیل اردو کے 43 تھے، 18 پُر کئے گئے اور 25 بچ گئے۔ ایس اے بائیولاجکل سائنس اردو کے 34 تھے، 10 پُر کئے گئے اور 24 بچ گئے۔ ایس اے فزیکل سائنس اردو کے 53 تھے، 5 پُر کئے گئے اور 48 بچ گئے۔ اسی طرح پی ٹی اردو کے 42 تھے، 4 پُر کئے گئے، 38 بچ گئے۔ ایسے جملہ 535 پوسٹس ہیں۔ اگر فوری طور پر ان پوسٹس کو پُر کردیا جائے تو ہم سمجھیں گے کہ اردو کے ساتھ انصاف ہوا۔ 2017ء سے لے کر آج ہم 2021ء میں آچکے ہیں، مہربانی کرکے آپ ان پوسٹس کو فوری طور پر پُر کردیجئے۔ بہت بہت شکریہ۔

శ్రీమతి పి.సబిత:- అధ్యక్షా, గౌరవశాసనసభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ఎల్.రావులు నాయక్:- అధ్యక్షా, వైరా నియోజకర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. అందులో జూలూరుపాడు మండలంలో ఇంత వరకు జూనియర్ కళాశాల లేదు. 90 శాతం అక్కడ గిరిజనులు నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నది. విద్యను ప్రోత్సహించడంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్య దేశానికే ఆదర్శప్రామాణికంగా ఉన్నది. అనేక మంది గిరిజన పిల్లలు పదవ తరగతి చదివి చదువు మానుకుని కూలీలుగా పని చేసుకుంటున్నారు. కావున యుద్ధప్రాతిపాదికన వెంటనే జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి, విద్యాశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి పి.సబిత:- అధ్యక్షా, గౌరవశాసనసభ్యులు రాములునాయక్‌గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్:- అధ్యక్షా, జాతీయ రహదారి హైదరాబాదు నుంచి విజయవాడకు వెళ్లే దారిలోనే కోదాడ నియోజకవర్గం ఉంటుంది. శాస్త్రీయ లోపం, ఇంజనీర్ల వైఫల్యం వల్ల కోదాడ నియోజకవర్గంలో మాదారం గ్రామం నుంచి మొదలుపెట్టుకుని ముకుందాపురం, ఆకుపాముల, కొవరబండ, కటుకమ్మగూడెం గ్రామాలలో అనునిత్యం ప్రమాదాలు జరిగి అనేక కుటుంబాలు చనిపోతున్నాయి. ఒక మనిషి చనిపోయిన తర్వాత వారి మీద ఆధారపడి జీవించే ఆడవాళ్లు, పిల్లలు అనాథలుగా మారిపోతున్నారు. అక్కడ సర్వీసు రోడ్డు, సబ్‌వేలు లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు చనిపోతున్నారు. నేషనల్ హైవే మీద ఇంజనీర్ల వెఫల్యం వల్ల సుదీర్ఘ ప్రాంతాల నుంచి ప్రయాణిస్తున్న ప్రయాణికులు కూడా చనిపోతున్నారు. ఈ విషయంపై అనేకసార్లు నేషనల్ హైవే అథారిటీ వాళ్లకు జిఎమ్ఆర్ సంస్థ వాళ్లకు వినతిపత్రాలు ఇచ్చి ఫిర్యాదులు చేయడం జరిగింది. అధికారుల చెవులు చిల్లులు పడేట్లు మా నోర్లు బొంగురుపోయేట్లు మొత్తుకున్నా కానీ ఇంతవరకు ఎటువంటి ప్రతిఫలం లేదు. ఇప్పటికీ ప్రజలు రోడ్ల మీద దీక్షలు చేస్తున్నారు. కనీసం రోడ్డు మీదకు వెళ్లిన మనిషితిరిగి ఇంటికి వస్తాడో లేదో అనే అనుమానం వ్యక్తం అవుతున్నది. ఆకుపాముల గ్రామంలో రోడ్డుకు అటువైపుకు స్కూల్ పిల్లలు పొద్దున పోతే సాయంత్రం ఇంటికి తిరిగి క్షేమంగా వస్తారా లేకపోతే శవానికి అన్ని ఏర్పాట్లు చేయాలా అనే భయాందోళన మధ్యలో ఆకుపాముల, కట్టమ్మగూడెం గ్రామ ప్రజలు ఉంటున్నారు. నేషనల్ హైవే పూర్తి అయినప్పటి నుంచి ఇప్పటివరకు అనేకసార్లు ఫిర్యాదులు చేశాము. జిల్లా కలెక్టర్ సమావేశంలో అధికారులతో మాట్లాడినా ఇంతవరకు ఎటువంటి స్పందన లేదు. ఆ గ్రామ ప్రజల ప్రాణాలు రక్షించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్‌గారు నేషనల్ హైవే మీద జరుగుతున్న ప్రమాదాలు, రోడ్ సేఫ్టీ గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము వెంటనే నేషనల్ హైవే వారిని సంప్రదిస్తాము.

11.50 ఉ. **శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి :-** ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యమంత్రి గారి ఆలోచనల నుంచి వచ్చినవాగుల మీద చెక్ డ్యాములు నిర్మించాలనుకోవడం చాలా మంచి కాన్సెప్ట్. నా నియోజకవర్గంలో కోయిల్‌సాగర్ నుంచి రామన్‌పాడు వరకు నిజాలపూర్ నుండి సరళాసాగర్ వరకు ఉన్న రెండు పెద్ద వాగుల మీద ఫస్ట్ ఫేజ్ క్రింద చెక్‌డ్యాములు నిర్మించడం జరిగింది. ఇప్పటికే ఆ పనులు పూర్తయినాయి. ఒక్కొక్కదగ్గర 2 కిలోమీటర్ల వరకు నీళ్లు ఆగడం వల్ల రైతాంగం చాలా సంతోషంగా ఉన్నారు. అయితే, సెకండ్ ఫేజ్ క్రింద మిగిలిపోయిన చెక్ డ్యాములను టేకప్ చేయాలని రీసెంట్‌గా ముఖ్యమంత్రి గారిని నేను రిక్వెస్ట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు గోదావరి 130 కిలోమీటర్ల వరకు ఎలాగైతే సజీవంగా ఉందో, అదేవిధంగా ఈ వాగులన్ని సజీవంగా ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి సెకండ్ ఫేజ్ క్రింద మిగిలిపోయిన చెక్ డ్యాములను టేకప్ చేయవలసిందిగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు సెకండ్ ఫేజ్ క్రింద మిగిలిపోయిన చెక్ డ్యాముల నిర్మాణం గురించి చెప్పారు. నోట్ చేసుకున్నాను. ముఖ్యమంత్రి గారికి విషయాన్ని తెలియజేస్తాం.

శ్రీ హనుమంత్ షిండే:- అధ్యక్షా, ఈ వర్షాకాలంలో కంటిన్యూగ కురుస్తున్న వర్షాలకు జుక్కల్ నియోజకవర్గంలో 41 పంచాయతీరాజ్ రోడ్లు పాడైపోయాయి. 27 కిలోమీటర్ల మేర potholes, 72 కిలోమీటర్ల మేర సర్ఫేస్ డ్యామేజ్ జరిగింది. అదే విధంగా సిడి వర్క్స్‌కి సంబంధించి 19 కల్వర్టులు డ్యామేజ్ అయినాయి. 5 బ్రిడ్జిలకు అప్రోచెస్ డ్యామేజ్ అయినాయి. 7 బ్రీచ్‌లు అయినాయి. జుక్కల్ నియోజవర్గంలోని రోడ్లు మరియు కల్వర్టుల పరిస్థితికి సంబంధించి డిటేల్డ్ రిపోర్టు తెప్పించుకుని FDRలో

మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా. నా డోర్నకల్ నియోజకవర్గంలో 20 వేల జనాభా పైగా ఉంటారు. అక్కడ పురపాలక సంఘం, మండల కేంద్రం కూడా ఉంది. ఇప్పటి వరకు అక్కడ ఇంటర్మీడియెట్ కాలేజ్ లేదు. దాని గురించి ఎన్నో సార్లు అడగడం జరిగింది. ఇక్కడ పదవ తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియెట్ కోసం ఖమ్మం గాని, మహబూబాబాద్ గాని పోవలసి వస్తోంది. ఎస్సీ, ఎస్టీ జనాభా కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వెంటనే ఇంటర్మీడియెట్ కాలేజ్‌ని మంజూరు చేయాలని కోరుతున్నాను. అలాగే మరిపెడ మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేసుకోవడానికి సరిపోను స్థలం ఉంది. కాబట్టి అక్కడ వెంటనే డిగ్రీ కాలేజ్ నిర్మాణం కొరకు డబ్బులు మంజూరు చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- గౌరవ శాసనసభ్యులు శ్రీ రెడ్యానాయక్‌గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

శ్రీ ఎం. భూపాల్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మంజీరా నది కర్ణాటక నుంచి మా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎంటర్ అవుతుంది. అయితే, సింగూరు ప్రాజెక్టు నిండు కుండలాగ ఉండటం మూలంగా మంజీరా నది ప్రవాహం పెద్ద ఎత్తున వచ్చి, స్ప్రెడ్ అయిపోయి నాలుగైదు రోజుల వరకు ఆ పంటలన్నీ అందులోనే మునిగిపోయి ఉన్నాయి. సుమారుగా 15 వేల ఎకరాల పంటలు మొత్తంగా మునిగిపోయి ఉన్నాయి. కాబట్టి ఆ పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, మా నారాయణఖేడ్‌లో వచ్చిన అధిక వర్షాల వల్ల రహదారులు, కల్వర్టులు బాగా పాడై పోయాయి. పంచాయతీ రాజ్ శాఖ గాని, ఆర్ అండ్ బి శాఖ గాని టెంపరరీ రిపేర్ కొరకు డబ్బులు మంజూరు చేసి, తర్వాత పర్మినెంట్‌గా వాటి మరమ్మతులు చేపట్టాలని మీద్వారా మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బిగాల గణేశ్:- అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో మూసీ నది ఏ విధంగానైతే ప్రవహిస్తుందో మా నిజామాబాద్ నగరంలో కూడా పులాంగ్ నాలా అదే విధంగా ప్రవహిస్తుంది. ఆ విషయం తమరికి కూడా తెలుసు. మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా బ్రిడ్జీలన్నీ తాకుతూ పోయినాయి. కొన్ని లో లెవల్ కాజ్‌వే పైనుంచి కూడా పోయినాయి. ఈ విషయం గురించి ఇంతకుముందు కూడా నేను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. మిషన్ కాకతీయలో భాగంగా ఏ విధంగానైతే చెరువుల పూడిక తీశారో, అదే విధంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు అలాట్ చేసి, పులాంగ్ నాలాని పూడిక తీసివేసినట్లయితే ఆ నీళ్లు వెడల్పుగా పారి, ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉంటుంది. కాబట్టి ఈ నాలా అంతా కూడా desiltation చేయాలని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బిగాల గణేశ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ ఎం. రఘునందన్ రావు:- అధ్యక్షా, రెవెన్యూ చట్టంలోని లొసుగులను సవరించి, పేద ప్రజలకు ఎక్కువ ఇబ్బందులు కలుగకుండా 10 నుంచి 15 నిమిషాలలో వారికి సంబంధించిన రిజిస్ట్రేషన్‌లు, పాస్‌బుక్కులు, పహాణీలు అన్నీ కూడా క్లియర్ చేయాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. ప్రారంభించిన తర్వాత పెనం మీద నుండి పోయిలో పడినట్లు పంచాయతీలు పెరిగాయి, సమస్యలు పెరిగాయి. ఎమ్మార్వో దగ్గరికి వెళ్లినా, ఆర్డీఓ దగ్గరకి వెళ్లినా నాకు తెలియదని, లేకపోతే సంబంధం లేదని అంటున్నారు. చివరికి ఆ దరఖాస్తును కలెక్టర్ గారి దగ్గర పెట్టమంటారు. ఎమ్మెల్యేలు ఫోన్ చేస్తే కూడా కలెక్టర్‌లు కనీసం స్పందించే పరిస్థితి లేదు. దీనికోసం వకీల్‌ని ఏర్పాటు చేసి కొత్త పంచాయతీ పెట్టడం వల్ల కొత్త సమస్యలు

పెరుగుతున్నాయి. గ్రామాల నుంచి వచ్చే పేద రైతులు ఎమ్మార్వో కార్యాలయానికి రావడమే కష్టమంటే, అక్కడి నుండి వెళ్లి కలెక్టర్‌ని కలిసి దరఖాస్తులు పెట్టాలనేది దీంట్లో సమస్యగా జరుగుతున్నది. ధరణి వెబ్‌సైట్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఈరోజు వరకు ట్రిబ్యునల్ పేరిట జిల్లా కలెక్టర్‌లకు ఇచ్చిన అధికారాల వల్ల సమస్యలు పరిష్కారమైన దానికంటే ఎక్కువ సమస్యలు వచ్చి, కోర్టులకు వెళ్లే పరిస్థితి వచ్చింది. కొత్త పాస్‌బుక్కులకు సంబంధించి ఆన్‌లైన్‌లో చూస్తే డిజిటల్ సిగ్నేచర్ పెండింగులో ఉంది, ఎప్పుడు చూసినా 'D.S. is pending' అనే సింగిల్ లైన్ కనబడుతుంది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్‌ఆర్‌ఐలు కూడా వచ్చి మా ధరణి వెబ్‌సైట్‌ని చూసి సంతోషపడుతున్నారని అన్నారు. ఎన్‌ఆర్‌ఐ పోర్టల్‌లో GPA అనే ఆప్షన్‌ను ఇంతవరకు పెండింగ్ పెట్టారు. ఈ GPA ఆప్షన్ పెండింగ్ ఉండటం వల్ల వారి తల్లికో, తండ్రికో, ఇతరులకో గిఫ్ట్‌డీడ్ లేదా పర్మిషన్, Power of Attorney ఇద్దామనుకుంటే, సదరు వెసులుబాటు లేకపోవడం వలన ఎన్‌ఆర్‌ఐలు బాగా ఇబ్బంది పడుతున్నారు.

రెండవ అంశం, ఈ మధ్యన ల్యాండ్ అక్విజిషన్‌లు కొంచెం ఎక్కువగా చేసి ప్రాజెక్టులు వస్తున్న సందర్భంలో ఏదైనా ఒక నాలా గాని, కాలువ గాని, రోడ్డు గాని పోతే ఆ టోటల్ సర్వే నెంబర్‌ని నాలా పేరిట, రోడ్డు పేరుమీద రాస్తున్నారు. దీని వలన రైతుకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు. తద్వారా రైతుకు జరిగే రెండవ నష్టం ఏమిటంటే, వెబ్‌సైట్ రైతు పేరు చూపించకపోవడం వల్ల ఆయనకు ఉన్న భూమికి వచ్చే రైతుబంధు కూడా రావడం లేదు. ఇంకొక సమస్య ఏమిటంటే, పొరపాటున రైతు చనిపోతే భూమి ఆయన పేరు మీద లేదు కాబట్టి రైతు బీమా కూడా రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దీంట్లో ఈ చిన్న సవరణలు చూడమంటే, ఒక కాల్‌సెంటర్‌ని పెట్టామని చెబుతారు. ఆ కాల్ సెంటర్ ఎప్పుడూ పనిచేయదు. పొరపాటున ఫోన్ ఎత్తితే వాళ్లు ఏమి చెబుతారంటే, మా కలెక్టర్ కార్యాలయం నుంచి దరఖాస్తు పట్టణానికి పోయింది, అక్కడ సిసిఎల్ఏ అని పెద్ద ఆఫీసు ఉంటుంది, అక్కడికి వెళ్లమని చెబుతారు. తహశీల్దార్ ఆఫీస్‌కే రాలేని రైతు సిసిఎల్ఏకి పోవడం ఇబ్బందవుతుంది. ఈ సెషన్స్ తర్వాతనైనా దయచేసి ఈ సమస్యలని పరిష్కరించాలి. ఎవరైనా కంపెనీల పేరు మీద కొనుక్కున్న భూములు, firm పేరుమీద ఉన్నవి ఏవీ కూడా ధరణి పోర్టల్‌లోకి ఎంట్రీ చేయడం లేదు. దానివల్ల సంస్థలు వ్యాపారం చేయాలనుకున్నప్పుడు ఇబ్బందవుతోంది. ధరణి కంటే ముందు రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లు ఒకవేళ మ్యుటేషన్ కాకపోతే దానికి కూడా వెబ్‌సైట్లో ఆప్షన్ లేక ఇబ్బందవుతోంది. ధరణి కంటే ముందు రిజిస్ట్రేషన్ అయిన వాటికి సంబంధించి పాస్‌బుక్కులు ఇవ్వలేదని అలాగే ఎమ్మార్వో సంతకం పెట్టలేదు కాబట్టి పెండింగులో ఉన్న మ్యుటేషన్స్ అన్నీ కూడా ధరణిలో అలాగే పెండింగ్ చూపెడుతున్నారు. ఒక సర్వే నెంబర్‌లో పొరపాటున కొంత ల్యాండ్ ఇప్పటికే అగ్రికల్చర్ నుంచి నాన్ అగ్రికల్చర్‌కి కన్వర్ట్ అయి ఉంటే ఈ రైతుకి ఉన్న భూమిని కన్వర్షన్ చేయమంటే చేయడం లేదు. ఇదొక మేజర్ ప్రాబ్లమ్ అవుతుంది. కాబట్టి వీటి విషయంలో తగిన చర్య తీసుకోవాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

12.00 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్ష, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి విగ్రహాన్ని పంజాగుట్ట చౌరస్తాలో ప్రతిష్టించడానికి మాజీ పార్లమెంట్ సభ్యులు హనుమంతరావు గారు చేసిన ప్రయత్నానికి అడ్డుపడి, వారు తీసుకువచ్చిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి విగ్రహాన్ని తీసుకెళ్లి ఒక స్టేడియంలో ఎక్కడో ఒక మూలన పడేసిన విధానం చాలా బాధ కల్గిస్తోంది. అది డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌గారి విగ్రహానికి మనం ఇచ్చే గౌరవానికి తగినటువంటిది కాదు. అది మనందరికి అవమానం. దయచేసి ఆ విగ్రహాన్ని తెప్పించి పంజాగుట్ట చౌరస్తాలో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

అలాగే దిల్‌సుఖ్‌నగల్‌లో భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, మెట్రో రైల్ ఏర్పాటు చేసే క్రమంలో లారీ వచ్చి ఆ

విగ్రహాన్ని ఢీకొనడం వల్ల కూలిపోయింది కాబట్టి, ఆ లారీ మీద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విగ్రహాన్ని పోలీసు స్టేషన్‌లో ఉంచారు. దానిని తీసుకువచ్చి యథాస్థానంలో పెట్టాలని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు అక్కడికి వెళ్లి శ్రీ రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించే వారు. ఎందుకంటే జాతికోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు ఆయన, కాబట్టి అటువంటి వారి విగ్రహాలను వెంటనే ఆయా స్థానాల్లో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్ష, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోబడతాయి.

శ్రీమతి అజ్మీరా రేఖ:– అధ్యక్ష, మా ఖానాపూర్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. తండాలు, గూడేలను 93 గ్రామపంచాయతీల నుంచి 240 గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసినందుకు మా నియోజకవర్గ ప్రజలు, నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి మేము ఎప్పుడు రుణపడి ఉంటాము. గ్రామ పంచాయతీ భవనాలు లేక ఇంట్లోనే గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసుకుంటే మొన్న కురిసిన వర్షానికి ఆ ఇల్లు కూడా కూలిపోయింది. కాబట్టి మా దగ్గర శాశ్వత పంచాయతీ భవనాలను ఏర్పాటు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:– అధ్యక్ష, నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె.పి. వివేకానంద:– అధ్యక్ష, గంజాయి గత కొన్ని సంవత్సరాలుగా విచ్చలవిడిగా మార్కెట్లో అమ్మకం జరుగుతోంది. ఈ మధ్యన కాబూల్ నుంచి గుజరాత్ మీదుగా మన తెలంగాణ రాష్ట్రానికి రావడం, అదే విధంగా పక్క రాష్ట్రం విశాఖపట్నం నుంచి హైదరాబాదుకి సరఫరా కావడం, అంతర్జాతీయంగా అనేక నగరాల్లో, అనేక గ్రామాల్లో పండించిన గంజాయి మన నగరానికి రావడం చూస్తుంటే భయాందోళన కలుగుతుంది. గంజాయి మత్తుకు అలవాటు పడి యువత అనేక ఇబ్బందులు పడుతున్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పీడీ యాక్టు కేసులు పెట్టినట్లుగానే, గంజాయి పండించిన వారిపై, గంజాయి అమ్మిన వారిపై, గంజాయి సరఫరా చేసిన వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేసే విధంగా ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమ్మూద్ అలీ:– అధ్యక్ష, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోబడతాయి.

శ్రీ బానోత్ శంకర్ నాయక్:– అధ్యక్ష, మా నియోజకవర్గంలోని గూడురు మండలంలోని గొల్లాపూర్ నుంచి అప్రాజ్‌పల్లి వరకు ఆకేరు వాగుపై చెక్‌డ్యాం కమ్ బ్రిడ్జి నిర్మించాలని గతంలో చెప్పాము. అది చాలా అవసరం. అలాగే రెడ్యాల నుండి బ్రాహ్మణలక్ష్మీపురం వరకు చెక్‌డ్యామ్‌లు మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:– అధ్యక్ష, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోబడతాయి.

శ్రీ బాపూరావు రాథోడ్:– అధ్యక్ష, మా నియోజక వర్గంలోని నేరేడుగొండ మండలంలోని కుప్టీ ప్రాజెక్టు నిర్మాణం అక్కడి ప్రజల చిరకాలవాంఛ. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు డీపీఆర్ అన్ని విధాల తయారు చేయడం జరిగింది. మధ్యలో కరోన మహమ్మారి కారణంగా ఆర్థికంగా వెనుకబడ్డాం కాబట్టి ఆపడం జరిగింది. వచ్చే డిసెంబరు మాసం వరకు కుప్టీ ప్రాజెక్టు నిర్మాణానికి భూమి పూజ చేయవల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సింగిడిరెడ్డి నిరంజన్ రెడ్డి:– అధ్యక్ష, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను నేను నోట్ చేసుకోవడం జరిగింది.

వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన విషయాన్ని గౌరవ మంత్రిగారికి తెలియజేస్తాను.

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کے سامنے جس مسئلہ کو پیش کرنا چاہتا ہوں وہ محکمہ برقی کا مسئلہ ہے۔ 2011ء سے خصوصاً ساؤتھ زون اور یاقوت پورہ میں روزانہ چار چار، چھ چھ گھنٹے برقی کی سر براہی منقطع کی جاتی ہے۔ گزشتہ اسمبلی سیشن میں ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے توجہ دلائی تھی تو منسٹر صاحب نے شہر کے ایم ایل ایز کے ساتھ ایک میٹنگ منعقد کی تھی جس میں تمام ایم ایل ایز کی تجاویز وصول کی گئی تھیں، لیکن پھر بھی کوئی خاطر خواہ کام نہیں ہوا۔ شہر میں روزانہ چار چار، چھ چھ گھنٹے تک برقی سر براہی منقطع کی جاتی ہے۔ ساؤتھ زون یعنی پرانے شہر میں بڑے پیمانہ پر کام کرنے کی ضرورت ہے۔ سب اسٹیشنس کی منظوری ہو چکی ہے، لیکن ان کو نصب نہیں کیا جا رہا ہے۔ حکومت کی جانب سے بہت سارے کام منظور ہوتے ہیں، لیکن آفیسرس کی لاپرواہی کی وجہ سے لوگوں کو مشکلات کا سامنا کرنا پڑتا ہے۔ میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ 2011ء سے خصوصاً ساؤتھ زون اور یاقوت پورہ میں بلا وقفہ روزانہ دو، تین تین گھنٹے برقی منقطع کی جاتی ہے۔ آپ اس مسئلہ کی یکسوئی کیجئے۔ میری منسٹر صاحب سے گزارش ہے کہ شہر کے تمام برقی عہدیداروں کو طلب کریں اور مجلس کے ایم ایل ایز کو بلاتے ہوئے ان کی تجاویز لے کر کام کریں۔ میں سمجھتا ہوں کہ تلنگانہ میں برقی کا مسئلہ باقی نہیں رہا، ہر طرف برقی پر کنٹرول ہو چکا ہے، لیکن ساؤتھ زون میں 2011ء سے لے کر اب تک جو حالت ہے، وہ بہت ہی بدترین حالت ہے۔ حکومت کو چاہئے کہ اس پر توجہ دے اور محکمہ برقی کے کاموں میں بہتری پیدا کرکے برقی کی بلا وقفہ سر براہی کرے۔ شکریہ۔

جناب محمد محمود علی(JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی جناب سید احمد پاشاہ قادری صاحب نے جو کہا، اس کو نوٹ کر لیا گیا۔ اگر برقی کا وہاں کوئی مسئلہ ہو تو ضرور اس پر فیصلہ لیا جائے گا۔

శ్రీ తూర్పు జయ ప్రకాశ్ రెడ్డి:- అధ్యక్ష, పంట నష్టం గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆల్రెడీ చెప్పడం జరిగింది. సంగారెడ్డి, సదాశివ్‌పేట, కొండాపూర్, కంది మండలాలలో దాదాపు రెండు వందల మంది రైతులు సుమారు ఐదు వందల ఎకరాలు నష్టపోయారనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే దాదాపు 30 సంవత్సరాల నుంచి రాష్ట్రంలో కానిస్టేబుల్స్‌లకు ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్నారు. సదరు విషయం కోర్టులో పెండింగ్‌లో ఉందని నిలుపుదల చేశారు. సదరు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. అలాగే ఆబ్కారీ శాఖలో కూడా 120 మందికి ఆల్రెడీ ప్రమోషన్లు ఇచ్చారు. 12 మందికి అపాయింట్‌మెంట్ ఇచ్చారు. మిగతా వారికి కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను. కరోన సమయంలో దాదాపు 1600 మంది స్టాఫ్ నర్సులు పనిచేశారు. ప్రభుత్వం వారిని శాశ్వత ప్రాతిపదికపై నియామకాలు చేపట్టాలని ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వచ్చాయి. స్టాఫ్ నర్సులను తొందరగా నియమించి, వారిని ఆదుకోవాలని తమరి ద్వారా గౌరవ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సింగిడిరెడ్డి నిరంజన్ రెడ్డి:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

12.10 మ. **శ్రీ జాజల సురేందర్:-** అధ్యక్షా, గాంధారి మండలంలో గిరిజనులు ఎక్కువగా ఉంటారు. అక్కడ ముఖ్యంగా ఆడపిల్లలు ఇంటర్మీడియట్ వరకు చదివి ఆ తర్వాత డిగ్రీ చేయకుండా డ్రాప్ అవుతున్నారు. కావున అక్కడ ఒక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సురేందర్ గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గంలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులకు రోడ్డు మీద కొంత ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది. కొంత పని జరిగిన తర్వాత కొంత మంది కోర్టుకెళితే, కోర్టులో రాజీ కుదిర్చిన తర్వాత ఫారెస్టు భూమి దాని ముందు ఉందని ఫారెస్టు అధికారులు అడ్డుపడుతున్నారు. మేము చాలాసార్లు కలెక్టర్ గారికి, డిఎఫ్ఓ గారికి చెప్పినా ఫారెస్టు అధికారులు అసలు సహకరించడం లేదు. మేము సహకరించమని మొండికేస్తున్నారు. ఆ భూమి వారికి కేటాయిస్తే ఒక 50 మంది చిన్న వ్యాపారస్తులకు మేలు జరుగుతుంది. ఫారెస్టు అధికారులు కూడా తెలంగాణ రాష్ట్రంలో ఒక భాగం కాబట్టి వాళ్లు అంత నిర్లక్ష్యంగా

వ్యవహరించకుండా, ఫారెస్టు శాఖ మంత్రి ద్వారా కొంచెం ఆ పని చేయించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి గారు ప్రస్తావించిన ఫారెస్టు ఇష్యూను నోట్ చేసుకున్నాం, ముఖ్యమంత్రి గారికి ఈ విషయాన్ని చేరవేస్తాం.

శ్రీమతి బానోతు హరిప్రియ:– ధన్యవాదాలు అధ్యక్షా. దుమ్ముగూడెం నుంచి 276 మీటర్ల ఎత్తులో ఉన్న ఇల్లెందుకు నీళ్లు వస్తాయా రావా అని అక్కడి రైతులు కంగారు పడుతుంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు సీతారామ ప్రాజెక్టు ద్వారా అక్కడ ప్రతి ఎకరానికి నీళ్లు అందించాలని సంకల్పించి సర్వే చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు నేను ఇల్లెందు రైతాంగం తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వైద్యపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ రెండున్నర సంవత్సరాలలో రోడ్ల మీద ప్రమాదాలు జరిగితే 40 కిలోమీటర్లు వెళ్లే లోపు ప్రాణాలు పోతున్నాయి. జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇల్లెందులోని సిహెచ్‌సిలో ప్రాథమిక చికిత్స తప్ప వేరే వైద్యం అందించడం లేదు. కాబట్టి దాన్ని వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ క్రింద మార్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు హరిప్రియ గారు ఇల్లెందులోని సిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేయవలసిన విషయాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం.

శ్రీ చిరుమర్తి లింగయ్య:– అధ్యక్షా, నా నకిరేకల్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల చేనేత కార్మికుల కుటుంబాలు ఉంటాయి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి యార్న్ సబ్సిడీ 15 శాతం ఇవ్వడం జరిగింది. 50 ఏళ్ల వయసు పైబడిన వాళ్లకు పెన్షన్ క్రింద రూ.2016 ఇవ్వడం జరుగుతోంది. నా నియోజకవర్గంతోబాటు భువనగిరి, మునుగోడు నియోజకవర్గాలలో కూడా ఈ వృత్తి మీద ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులలో పెన్షన్ రాని వారున్నారు. వాళ్లందరికీ జియోట్యాగ్ ఇప్పిస్తే ఖచ్చితంగా వాళ్లకు పెన్షన్ వస్తుంది. దయచేసి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, వాళ్లందరూ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు లింగయ్య గారు వారి నియోజకవర్గంలోని చేనేత కార్మికుల పెన్షన్ విషయం ప్రస్తావించడం జరిగింది. నోట్ చేసుకున్నాం.

శ్రీ ఆత్రం సక్కు:– అధ్యక్షా, ధన్యవాదాలు. మా నియోజకవర్గంలోని కుమరం భీమ్ ప్రాజెక్టు ఎడమ కాలువ తెగిపోవడం, అదే విధంగా వట్టి వాగు ప్రాజెక్టులో కుడి కాలువ పూర్తిగా చెడిపోవడం వల్ల అక్కడి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టుల్లో నీటిమట్టం పెరిగిన కొద్దీ గేట్లు ఎత్తడం వల్ల గుండి వాగు మీద వంతెన నిర్మాణం లేకపోవడంతో మొన్న వర్షాలలో ఒకపది మోటారు సైకిళ్లు కొట్టుకుపోయాయి. ఈ రెండు ప్రాజెక్టుల కాలువలు మరమ్మత్తు చేయాలని, అదే విధంగా గిరిజన ప్రాంతాలో మరిన్ని చెరువులు మంజూరు చేసి గిరిజన రైతులు రెండో పంట పండించే విధంగా సహాయం చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆత్రం సక్కుగారు వారి నియోజకవర్గంలో కాలువలు తెగిపోయిన విషయం, ఒక వాగుపై బ్రిడ్జి నిర్మాణం, కొత్త చెరువుల ఏర్పాటు విషయం ప్రస్తావించారు, వాటిని నోట్ చేసుకున్నాం.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి:– అధ్యక్షా, నా నియోజక వర్గంలోని తండాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. నా నియోజకవర్గంలో మొత్తం 183 తండాలున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు 200 నుంచి 300 వరకు జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలు చేయడం వల్ల 46 తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయి. మొన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్లు డ్యామేజ్ అయిపోయి రాకపోకలు బంద్ అయ్యాయి. అదే విధంగా కొన్ని ఆవాస తండాలకు అసలు రోడ్డు సౌకర్యమే లేదు. ఉదాహరణకు మద్దిమడుగు తండా, గిరకబాయి తండా.. ఇలా చాలా తండాలకు రోడ్లు లేవు కాబట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆ తండాలకు అప్రోచ్ రోడ్లు, జి.పి.

బిల్డింగులు, ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంబంధిత మంత్రిగారిని, గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు నరేందర్‌రెడ్డి గారు .. వారి నియోజకవర్గంలో గల తండాలకు సంబంధించి చెడిపోయిన రోడ్ల గురించి, కొత్త రోడ్లు, జి.పి. బిల్డింగులు, సిసి రోడ్ల గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం.

جناب ٹی۔راجا سنگھ (JANAB T.RAJA SINGH): اسپیکر صاحب! آپ نے مجھے جو موقع دیا ہے اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ میں نے پچھلے سات سالوں میں آپ کی موجودگی میں 14 مرتبہ علاقہ دھول پیٹ اور اپنے حلقہ اسمبلی گوشہ محل کے بارے میں آواز اٹھائی ہے، جس کے آپ بھی گواہ ہیں۔ اسی اسمبلی میں سی ایم صاحب نے کہا کہ ہم دھول پیٹ کی عوام کے ساتھ ناانصافی نہیں کریں گے، ان کی سو فیصد باز آبادکاری کے لئے ہم ایک اچھا پروگرام بنائیں گے۔ کل بھی میں نے سی ایم صاحب سے ملاقات کی تو انہوں نے مجھ سے بہت اچھی طرح بات کی۔ لیکن فی الحال دھول پیٹ میں ایک عجیب سی حالت بن چکی ہے۔ گڑمبہ بند ہوا لیکن چند لوگوں نے مجبوراً گانجے کا کاروبار شروع کیا ہے۔ ان کے سامنے اختیار کرنے کے لئے کوئی اور راستہ نہیں تھا، اس لئے انہوں نے گانجے کا کاروبار شروع کیا۔ کوئی شخص اگر غلطی کرتا ہے تو اسی شخص پر اگر محکمہ ایکسائز والے کوئی ایکشن لیتے ہیں تو ہمیں کوئی اعتراض نہیں ہے، لیکن ایک شخص کی غلطی کی وجہ سے اس کے سارے خاندان کو مصیبت میں مبتلا کر دیا جا رہا ہے اور تھرڈ ڈگری ٹارچر کا استعمال کیا جا رہا ہے۔ آج محکمہ ایکسائز کی جانب سے سرجیکل اسٹرائک جیسا ماحول بنا ہوا ہے۔ تو میں آپ سے گزارش کرنا چاہوں گا کہ اگر کوئی ایک شخص غلطی کرے تو آپ اسی شخص پر ایکشن لیجئے نہ کہ اس کے پورے خاندان پر۔ شکریہ۔

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی راجا سنگھ صاحب نے گانجے کے بارے میں جو بتایا، ایکشن تو بہت لیا جا رہا ہے، مگر اس کے ساتھ انصاف کے ساتھ ایکشن لیا جائے گا۔

డా. వి.ఎం. అబ్రహాం:- అధ్యక్షా, ధన్యవాదాలు. జోగులాంబ గద్వాల్ జిల్లాలో లోయెస్ట్ లిటరసీ రేటున్న మండలం గట్టు మండలం. మా అలంపూర్ నియోజకవర్గంలో కూడా లోయస్ట్ లిటరసీ రేటుంది. అక్కడ చాలా మంది అమ్మాయిలు టెన్త్, ఇంటర్మీడియట్ వరకు చదివిన తర్వాత స్టడీస్ స్టాప్ చేస్తున్నారు. మాకు కర్నూల్ చాలా దగ్గర. కర్నూల్‌లో డిగ్రీ చదివితే వాళ్లు నాన్ లోకల్ అవుతారు, ఫీజు రీయింబర్స్‌మెంటు కూడా రాదు కాబట్టి చాలా మంది డ్రాప్ అవుతున్నారు. కావున అలంపూర్‌లో ఒక మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తే బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలకు చెందిన అమ్మాయిలకు చాలా మేలు జరుగుతుంది. ఆ మేరకు చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని, విద్యాశాఖామంత్రి గారిని, వ్యవసాయశాఖా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు డాక్టర్ అబ్రహాం గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్:- అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన అంశం. మా దేవరకొండ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ బిటి రోడ్ల రెన్యువల్స్ జరగాల్సి ఉంది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లు పూర్తయిన రోడ్లన్నింటికీ రెన్యువల్స్ ఇచ్చారు. కానీ అంతకు ముందే 13వ ఫైనాన్స్ కమిషన్‌లో శాంక్షన్ అయిన రోడ్లు ఉండడం వల్ల ఆ రోడ్లన్నీ అందులో మెన్షన్ చేయలేకపోయాము. ఆ రోడ్లు ఐదు సంవత్సరాలు పూర్తయిన నిబంధనలోకి రాకపోవడం వల్ల రెన్యువల్స్ లేక చాలా ఇబ్బందులు అవుతున్నాయి. ముఖ్యంగా చింతపల్లి మండలం, కుర్మేడ గ్రామానికి సంబంధించిన రోడ్డు కావచ్చు, వింజమూరు కావచ్చు, నెలవలపల్లి కావచ్చు, పి.ఏ.పల్లి మండలంలో తండాలకు పోయే కేశవనేనిపల్లి కావచ్చు, కొండమల్లెపల్లి మండలంలో చింతకుంట్లకు పోయే రోడ్డు.. ఇవన్నీ చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి. వాటికి సంబంధించి బిటి రెన్యువల్స్ వెంటనే మంజూరు చేసి ఆ ప్రాంతాలను ఆదుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కోసం హెవీ వెహికిల్స్ పోవడం వల్ల రోడ్లన్నీ కూడా పాడైపోయాయి. వెంటనే రెన్యువల్స్ చేయడానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్ గారు వారి నియోజకవర్గంలోని పంచాయతీ

రాజ్ రోడ్ల విషయాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రి గారికి విషయాన్ని చేరవేస్తాం.

శ్రీ వై. అంజయ్య:- అధ్యక్షా, ఈ విషయం ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి సంబంధించింది. వారు ప్రయత్నం చేస్తున్నారు కానీ కావడం లేదు. ఆర్ఓబి నిర్మాణానికి సంబంధించి కొంత ఇబ్బంది కలుగుతోంది. 27 హెచ్ దగ్గర ఆర్ఓబి లేక పబ్లిక్ చాలా ఇబ్బంది పడుతున్నారు, పబ్లిక్ వాహనాలు గంటల తరబడి వెయిట్ చేయవలసి వస్తోంది. తొందరగా అక్కడ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అంజయ్య యాదవ్ గారు షాద్‌నగర్‌లో ఆర్ఓబి నిర్మాణం విషయం ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం, వెంటనే తగు చర్యలు తీసుకోబడతాయి.

డా. ఎం. సంజయ్:- అధ్యక్షా, జగిత్యాల పట్టణానికి మంజూరైన మెడికల్ కళాశాలను వేర్ హౌసింగ్ కార్పొరేషన్ భవనాలలో ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, నూతనంగా వేర్ హౌసింగ్ కార్పోరేషన్ నుంచి గానీ, ఇతర రకంగా గానీ గోడౌన్‌లు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మా ప్రాంతంలో ధాన్యం అత్యధికంగా వస్తుంది. అదే విధంగా అక్కడ పనిచేసే హమాలీలు కూడా నిరుద్యోగులయ్యారు. కాబట్టి, దీనిని పరిశీలించాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సంజయ్ గారు ప్రస్తావించిన అంశాన్ని నమోదు చేసుకున్నాము.

MR.SPEAKER:- Zero Hour is over.

వాయిదా ప్రతిపాదన

శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు కృష్ణా నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న నీటి పారుదల ప్రాజెక్టులు మరియు గోదావరి నది నీటి వినియోగంపై చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, Tea Break.

(The House then adjourned for Tea Break at 12.23 P.M.,)

1.30 మ. **(After Tea-Break, the House re-assembled at 1.29 P.M.)**

(Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Please resume your seats. Now, short discussion on Government Welfare Programmes in the State of Telangana.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి (ఆర్మూర్):- అధ్యక్షా, దేశంలో అత్యంత ప్రాచుర్యం పొందినటువంటి తెలంగాణ సంక్షేమ పథకాలపై లఘు చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చినటువంటి మీకు, గౌర ముఖ్యమంత్రివర్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సంక్షేమ రాజ్య భావన అనే వెల్ఫేర్ స్టేట్ కాన్సెప్ట్‌ను రాజ్యాంగంలో ఉన్నది ఉన్నట్టుగా తూచా తప్పకుండా పాటిస్తున్నటువంటి విజనరీ ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారంటే, అది గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారని నేను చెప్పక తప్పదు. ఎందుకంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 38 చాలా స్పష్టంగా తెలియజేస్తుంది. Article 38 of the Constitution reads that "The State shall strive to promote the welfare of the people by securing and protecting as effectively as it may a social order in which justice, social, economic and political, shall inform all the institutions of the national life." ఇది రాజ్యాంగంలో పొందుపరచబడ్డది. 28 రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా సంక్షేమం గురించి, సబ్బండ వర్గాలు బాగుండాలని చెప్పి పుట్టిన బిడ్డ నుండి వృద్ధాప్యం వరకు ప్రతి ఒక్కరూ సంక్షేమంగా ఉండాలని, ఈ రాష్ట్రం బాగుండాలని, ఈ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికే ప్రవేశపెట్టారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ సంక్షేమ పథకాల గురించి

మాట్లాడాలంటే షార్ట్ డిస్కషన్ సరిపోదు అధ్యక్షా, లాంగెస్ట్ డిస్కషన్ కావాలి అధ్యక్షా. అలాగే మహాత్మాగాంధీ ఏమి చెప్పారంటే, "Man becomes great exactly in the degree in which he works for the welfare of his fellow men." ఇలా మహాత్మాగాంధీ గారు ఏదైతే చెప్పారో, గౌరవ ముఖ్యమంత్రి గారు దానినే అమలులోకి, ఆచరణలోకి తీసుకువచ్చారు. వారిని అనేకసార్లు మేము తెలంగాణ గాంధీగా పిలుచుకుంటాం.

అధ్యక్షా, ఈ సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందుతున్న వారు మన రాష్ట్రంలో కోటీ యాభై లక్షల మంది ఉన్నారు. సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందుతున్న ఇంత ఎక్కువ మంది భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేరు. అలాగే ఈ సంక్షేమ పథకాల్లో ముసలవ్వలకు రక్షణ, పసిపిల్లలకు పోషణ, ఆరిపోని విద్యుత్తు వెలుగులున్నవి, ఆశలు పండిన రైతుల చిరునవ్వులు, నదులను పొలాల వైపు మళ్లించిన సజీవ ధారలున్నాయి. ఎగిసిపడే సవ్వడుల మత్తడులున్నాయి. తుళ్లిపడే చేపల సందడులున్నాయి. గొర్రెల మందలున్నాయి, గొల్ల, కురువల గుండెల చప్పుడులున్నాయి. సాగులో స్వర్ణయుగాన్ని తలపిస్తున్న సుశ్యామల సశ్యాలున్నాయి. జనాలను తిరిగి గ్రామాల వైపు నడిపిస్తున్న ప్రగతి దారులున్నాయి. అంతేకాదు, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవం ఉంది, సకల జనుల శ్రేయస్సు ఉంది.

అధ్యక్షా, తెలంగాణలో సంక్షేమం అంటే డెఫినేషన్ ఏమిటంటే, శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారే. వారు వెల్ఫేర్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా చరిత్రలో నిలిచిపోతారు. ఎందుకంటే, ఎక్కడ లేనివిధంగా వారు ఈ రాష్ట్రంలో వెల్ఫేర్ అనే కర్మాగారాన్ని నెలకొల్పారు. సంక్షేమం యొక్క మోడల్ తెలంగాణ రాష్ట్రం అయితే ఇక్కడి సంక్షేమ పథకాలన్నింటిని భారతదేశంలోని మిగతా రాష్ట్రాలన్ని కాపీ అండ్ పేస్ట్ చేస్తున్నాయి. కాబట్టి, సంక్షేమానికి మోడల్ స్టేట్ తెలంగాణ అయితే, ఈ దేశంలోని ముఖ్యమంత్రులందరికీ కూడా రోల్ మోడల్‌గా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారని చెప్పక తప్పదు.

అలాగే, పుట్టబోయే పిల్లలు పౌష్టికంగా ఉండాలని పేద, బడుగు బలహీన వర్గాల గర్భిణీ స్త్రీలకు, అలాగే అత్యంక కీలక దశ అంటే స్త్రీలకు గర్భిణీ సమయమే అని వారికి పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతోంది. అలాగే గర్భిణీ స్త్రీలకు ఎక్కడా ఇబ్బంది కలగకూడదని వారి కొరకు అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా 102 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలోనే కాదు, ప్రపంచంలో ఇంత గొప్ప పథకం ఎక్కడా లేదు.

2016లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆర్మూర్‌కు వచ్చినప్పుడు మాకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం జరిగింది. అమ్మఒడి ద్వారా 102 వాహనాల్లో గర్భిణీలను ఆసుపత్రికి చేర్చగానే ఉచితంగా ప్రసవం చేయించడం జరుగుతోంది. అదే ప్రైవేటు ఆసుపత్రిలోనైతే ఒక్కో ప్రసవానికి రూ.50వేలు తీసుకుంటారు. కానీ, కేవలం నా నియోజకవర్గంలోని ఆర్మూర్‌లో 42,000 మందికి ఉచిత ప్రసవాలు చేయించడం జరిగింది. అలాగే, గర్భిణీలకు ఆడపిల్ల పుడితే రూ.13,000/-లు, మగ పిల్లవాడు పుడితే రూ.12,000/- ప్రభుత్వం తరఫున అందజేయడం జరుగుతోంది. అదేవిధంగా ప్రసవం అయినే వెంటనే కెసిఆర్ కిట్ కింద తల్లికి చీర, బిడ్డకు బట్టలు, మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలకు ఉపయోగిస్తున్నటువంటి జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బు, పౌడర్, ఉయ్యాల, దోమలు కుట్టకుండా దోమ తెర, పసిపిల్లలు ఏడవకుండా ఊరుకోబెట్టేందుకు గజ్జలు ఇస్తున్న ప్రభుత్వం మన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను.

మా చిన్నతనంలో జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బులు వాడలేదు, ఏదో లైఫ్‌బాయ్ సబ్బులు వాడేది. అలా కేవలం నా నియోజకవర్గంలోనే 42వేల ప్రసవాలకు గాను, 42వేల కెసిఆర్ కిట్స్ అందజేయడం జరిగింది. ఇట్లా, ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి కంట్లో సంతోషం. రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల జనాభాలో దాదాపు ఒకటిన్నర కోట్ల జనాభాకు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే, ప్రతి ఇంటికి ఒక పథకం వెళుతూనే ఉంది. ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలే కాకుండా రేపు దళితబంధు పథకాన్ని కూడా ఇతర రాష్ట్రాలు

కాపీ కొట్టాల్సిందే అధ్యక్షా. అంటే, ఇంత గొప్పగా ఈ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని తెలియజేస్తున్నాను.

అలాగే గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా మన రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు ఉన్నాయి. కానీ, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి పాలనలో ప్రస్తుతం రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధుల బిడ్డలు తినేటువంటి సన్నబియ్యం అన్నం తింటున్నారు. మా చిన్నప్పుడు కూడా బిసి, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు పోచంపాడు, ఉప్పల్‌వాయి, నాగార్జునసాగర్‌లలో ఉండేటివి. కానీ, ఇప్పుడు మన రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి మూడు గురుకులాలు ఇవ్వాలనే ప్రయత్నం చేస్తున్నారు గౌరవ ముఖ్యమంత్రి గారు. మన రాష్ట్రంలో ఒక్కో విద్యార్థి మీద సంవత్సరానికి దాదాపు లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది.

1.40 ము. ప్రపంచదేశాలలో అభివృద్ధి చెందిన ఏ దేశంలో కూడా విద్య మీద ఇంత ఖర్చు ఏ రాష్ట్రం, ఏ ముఖ్యమంత్రి పెట్టలేదు. విద్యాసంక్షేమంలో భాగంగా కాలేజీ విద్య అయిన తరువాత ఓవర్సీస్ వెళ్ళి విద్యనభ్యసించడానికి విశాల హృదయంతో, ఎముకలు లేని చేతితో రూ.20 లక్షలు స్కాలర్‌షిప్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది.

ఇళ్ళు కట్టి చూడు, పెళ్ళిచేసి చూడు అని తెలంగాణలో ఒక సామెత ఉంది. ఇప్పటికే ఈ రాష్ట్రంలో 100 శాతం సబ్సిడీతో దాదాపు రెండులక్షల పైచిలుకు ఇళ్ళు నిర్మాణంలో ఉన్నాయి. రానున్న రోజుల్లో పేద వర్గాల వారికి ఇళ్ళు కట్టిచ్చే బాధ్యతను ముఖ్యమంత్రిగారే తీసుకున్నారు. ఖచ్చితంగా ఇళ్ళు కట్టిచ్చి తీరుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇళ్ళు అయిన తరువాత పెళ్ళి విషయానికి వచ్చేసరికి గత చరిత్రలో, ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి పథకం కోసం రూ. 1లక్ష116లు ఇస్తున్న ముఖ్యమంత్రి మన కేసీఆర్‌గారని తెలియజేస్తున్నాను.

గతంలో పాలకపక్షంలో ఉన్నవారే ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ఇన్ని పథకాలు మేము చేస్తుంటే కేసీఆర్ గారు ఏమి చేశారు అంటారు. గతంలో ఆడపిల్లకు పెళ్ళి చేయాలంటే ఆర్థిక స్థోమత ఉండేదికాదు కాబట్టి ఆడపిల్ల పుట్టగానే ఆ ఆసుపత్రుల్లోనే వదిలిపెట్టి వెళ్ళేవారు. బస్‌స్టాండుల్లో కూడా వదిలివేసిన సంఘటనలను కూడా చూశాము. ఈరోజు కేసీఆర్‌గారు ప్రవేశ పెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేద పిల్లల పెళ్ళిళ్ళు జరుగుతుంటే చాలా సంతోషంగా ఉంది. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ గారు ఒక మేనమామ పాత్రను పోషిస్తూ కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలకు డబ్బులు అందజేస్తున్న దమ్మున్న ముఖ్యమంత్రి మా కేసీఆర్.

దాదాపుగా 42లక్షల పింఛనుదారులకు దాదాపు రూ.11,000కోట్లు గత చరిత్రలోనే ఎక్కడాలేని విధంగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, నేత గీత, బీడి కార్మికులకు పింఛనులు ఇస్తున్నారు. మా చిన్నప్పుడు వృద్ధాప్య పింఛను రూ.75లు, మేము చదువుకునేటప్పుడు రూ.200లు వచ్చేది. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెసుపార్టీ వాళ్ళు రూ.200లు పెన్షను ఇస్తే, ఆ రెండువందలకు పదిరెట్లు పెంచి రూ.2016 ఇస్తున్నటువంటి ముఖ్యమంత్రి మా కేసీఆర్‌గారు. ఇన్ని డబ్బులను మా ప్రభుత్వం ఇస్తుంటే ప్రతిపక్షం వారు మొత్తం పెన్షన్లు మేమే ఇస్తున్నాము అని ముఖ్యమంత్రిగారి మీద తప్పుడు ప్రచారాలు చేస్తారు.

తెలంగాణలో పింఛను రూ.2016లు ఇస్తుంటే, గుజరాత్‌లో రూ.200 నుంచి 500, మధ్యప్రదేశ్‌లో రూ.600, కర్ణాటకలోరూ.1200, ఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.800, బీహార్, త్రిపురలలో రూ.500, రూ.700 ఇస్తున్నారు. దాదాపు ప్రతీఇంట్లో పింఛనుదారులు ఉంటున్నారు. ఆర్మూరు నియోజకవర్గంలో దాదాపు 15 నుంచి 20 వేల మంది వరకు బీడి కార్మికులు ఉన్నారు. బీడి కార్మికులకు కూడా పింఛను ఇస్తాం అని మాట తప్పకుండా వేలాదిమందికి పింఛనులు ఇచ్చినటువంటి గొప్ప ముఖ్యమంత్రి మా కేసీఆర్. నా ఒక్క నియోజకవర్గంలోనే దాదాపు 56 వేల మందికి పింఛను, 63 వేలమందికి రైతుబంధు వస్తుంది. రెండులక్షల మంది ఓటర్లు ఉన్న నా నియోజకవర్గంలో 42 వేల మందికి ఉచిత డెలివరీలు

అయ్యాయి. ఆర్మూరు నియోజకవర్గంలో ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి కంట్లో ఆనందం కనిపిస్తుంది. ఇంత గొప్ప సంక్షేమం జరుగుతున్న రాష్ట్రం ఏదన్నా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రమే.

1.50 మ. జై కిసాన్ అన్నారు, రైతు కంట కన్నీరు దేశానికి అరిష్టం అంటున్నాయి ప్రతిపక్షాలు. రైతు కడుపు కొట్టి ఏ దేశం బాగుపడదు అన్నాయి. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అన్నాయి. ఈ మాటలన్నీ ఎలక్షన్ వరకే చెప్పాయి. కాని వాస్తవంలో రైతుల సంక్షేమం వారు ఎప్పుడూ కూడా పట్టించుకోలేదు. రైతుల సంక్షేమం కొరకు కేసీఆర్‌గారు ప్రతి పంటకు ఐదు వేలు, రెండు పంటలకు పదివేల రూపాయల చొప్పున ఏడు దఫాలుగా రూ.43,670 కోట్ల రూపాయలు ఇప్పటికి రైతులకు అందించారు. లేకపోతే రైతులు పరేషాన్‌లో ఉండేవారు. పథకాల గురించి రెండు రోజులు మాట్లాడుకున్నా సరిపోదు. షార్ట్ డిస్కషన్ కాదు అధ్యక్షా, లాంగెస్ట్ డిస్కషన్ పెట్టినా కాని సరిపోదు. అరవై మూడు మంది లక్షల రైతులకు రూ.43,670 కోట్లు రైతుబంధు పథకం క్రింద అందించిన గొప్ప నేత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్‌గారు. రైతుబిడ్డ, రైతులకు మహరాజు, నిజంగా రైతుల పాలిట దేవుడు అయినటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు.

ఈ విధంగా ఒక్క రైతుబంధు మాత్రమే కాదు అధ్యక్షా. మనకు ఎవరైనా ఒకరోజు అన్నం పెడితే, అన్నదాతా సుఖీభవ అంటాము. తమరు కూడా రైతుబిడ్డ అధ్యక్షా. స్వయంగా తమరు కూడా వ్యవసాయం చేస్తారు. ప్రతి నిత్యం మనందరికీ అన్నం పెట్టేరైతన్న బాగుండాలని చెప్పి, రైతన్న కళ్లలో ఆనందం చూడాలని చెప్పి, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని చెప్పి అనేక పథకాలు ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చారు. వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రతి నిత్యం పని చేస్తున్నారు. రైతుబంధు, రైతుబీమా, రైతులకు సకాలంలో ఎరువులు, రైతులకు 24 గంటలు కరెంటు ఇటువంటివన్నీ చెప్పింది చెప్పినట్లు, తు.చ. తప్పకుండా అనేక పథకాలు మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టుల నిర్మాణం వల్లనే ఈరోజు వరి ధాన్యం ఉత్పత్తిలో మన రాష్ట్రం ఇండియాలో నెంబర్ వన్‌గా వచ్చింది. దానికి కర్త, కర్మ, క్రియ కేసీఆర్‌గారేనని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇన్ని పథకాలు ఇచ్చినప్పటికీ ప్రతిపక్షాలు అంటున్నాయి అసలు రైతులకు ఏమిచ్చారని. బడ్జెట్‌లో మొత్తం మూడు లక్షలు, నాలుగు లక్షల కోట్లు ఖర్చుపెడుతుంటే, రైతుల కొరకే కేవలం రెండు లక్షల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్న రాష్ట్రం మనది. కళ్లు లేని కబోదుల్లాగా ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి.

మేము చెప్పేది ఏమిటంటే ఇంత గొప్పగా సంక్షేమం జరుగుతుంటే Welfare Stateగా తెలంగాణ గుర్తించబడింది. స్వయంగా దేశ ప్రధానులు ఉన్న రాష్ట్రాలలోనే లేని పథకాలను ఇక్కడ మన గౌరవ కేసీఆర్‌గారు ప్రవేశపెడుతున్నారు. అమూల్యమైన సలహాలు ఇవ్వండి, సూచనలు ఇవ్వండి, ఈ పథకాలలో ఎక్కడైనా లోపాలుంటే విమర్శించండి. గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురండి గాని, అనవసరంగా పొద్దున లేచిన దగ్గర నుండి కేసీఆర్‌గారు ఏం చేస్తున్నారని మాట్లాడుతున్నారు. ఈ విషయం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. వారు రైతుకి ఏం చేశారంటే ఆ నాడు బషీర్‌బాగ్‌లో కరెంటు కొరకు ఉద్యమిస్తున్న రైతులను కాల్చి చంపారు. ఎరువుల కొరకు గంటల తరబడి, రోజుల తరబడి లైన్లలో నిలబెట్టిన విషయం కూడా తమకు తెలుసు. వారు చేసిన కార్యక్రమాలకి తమరే సజీవ సాక్ష్యం అధ్యక్షా. నేను ఇంటర్మీడియట్‌లో ఉన్నప్పుడు వారి కరెంటు గురించి చూశాను. మేము పల్లె నిద్ర, ప్రజా దర్బార్ చేసి ఊర్లలో తిరుగుతున్న సందర్భంలో రాత్రి సమయాల్లో మైకుల్లో చెప్పేవారు– గ్రామ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి. రెండు ఫేజుల కరెంటు పోయింది, మూడు ఫేజుల కరెంటు వచ్చింది అంటూ ప్రకటనలు చేసేవారు. అదీ వారి పాలన. అలాంటిది నేడు గౌరవ కేసీఆర్‌గారు విద్యుత్తు సంస్కరణలు చేసి, దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా, బిజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంటు ఇస్తున్నటువంటి గొప్ప ముఖ్యమంత్రి మన కేసీఆర్‌గారు. రైతుల కళ్లలో,

జీవితాల్లో వెలుగును నింపిన వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారేనని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. వారు కూడా కరెంటు ఇచ్చారు. కాని ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియకుండేది. చీకట్లో పొలానికి వెళుతున్న రైతులకి పాములు కుడతాయా, తేళ్లు కుడతాయా, పొలానికి పోయి, వచ్చేటప్పుడు ట్రాక్టర్లు గుద్దుతాయా ఏమి జరిగేదో ఎవరికే తెలిసేది కాదు. అట్లాంటి కరెంటు వారు ఇచ్చారు అధ్యక్షా. ఆ పరిస్థితి నుండి నేడు 24 గంటల ఉచిత కరెంటు రైతులకు లభిస్తున్నది. నేను ఛాలెంజి చేసి చెబుతున్నాను అధ్యక్షా, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ఎక్కడా ఇవ్వడం లేదు. వారికి కావాలంటే నేను డేటా కూడా ఇస్తాను. ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి సంక్షేమ పథకాలు ఉన్నాయా అని వారిని అడుగుతున్నాను. ప్రపంచ దేశాలతో మనం పోటీ పడాలి. ఇంత గొప్పగా రైతులను ఆదుకున్నటువంటి కేసీఆర్‌గారు రైతుల పాలిట దేవుడని నేను తెలియజేసు కుంటున్నాను.

ఇన్ని పథకాల గురించి నాలుగు గంటలు కాదు, 40 గంటలు మాట్లాడినా సమయ సరిపోదు. నా దగ్గర లబ్ధిదారుల సంఖ్య ఉంది. ఏ ఇంటికి ఏ సంక్షేమం వెళ్లింది, ఎక్కడ అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయి అనే సమాచారం నా దగ్గర ఉంది. వెల్ఫేర్ ఎవరికి అందింది అనే లిస్టు మొత్తం ఉంది. ప్రతిపక్ష నాయకులకు దీనిని తమరు పంపించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే వాళ్లు డేటా లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. ఆసరా పించన్లు 41,78,291 మందికి వచ్చింది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లక్షల సంఖ్యలో అందింది. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పోషక ఆహారం18,86,818 పై చిలుకు మందికి లబ్ధి చేకూర్చింది. అలాగే స్త్రీ నిధి రుణాలు 18 లక్షల మందికి అందింది. కేసీఆర్ కిట్లు ఇప్పటికి దాదాపు 18 లక్షల మందికి అందినాయి. ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యసేవలు పొందుతున్న గర్భిణీలు ఆరు లక్షల పై చిలుకు ఉన్నారు. ఇదే కాకుండా బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇంత ప్యాండమిక్ సిచ్యుయేషన్‌లో, దేశంలో ఎక్కడా ఈ పథకాలు కొనసాగకపోయినా, మన రాష్ట్రంలో ఎక్కడా, ఎటువంటి సమస్యా లేకుండా వీటిని కొనసాగించారు. వృద్ధుల నుండి వికలాంగుల వరకు, పుట్టిన బిడ్డ నుండి కళ్యాణ లక్ష్మి వరకు, కళ్యాణ లక్ష్మి నుండి దళితబంధు వరకు ప్రతి నెలా పింఛన్లు పదవ తారీఖు లోపు లబ్ధిదారులకు చెల్లించారు. ఎక్కడైనా ఆలస్యం జరిగినా ఒక ఐదు రోజులు జరిగి ఉండొచ్చు. మా ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణారావుగారు కూడా ఇక్కడే ఉన్నారు. అంత గొప్పగా పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తూ, ఏ ఒక్క పథకం ఆగకుండా, ఎవరికీ ఇబ్బంది కలుగనివ్వకుండా మేము డబ్బులు ఇస్తుంటే బీజేపీ వాళ్లు మరొక రకంగా అంటున్నారు. వారు బయటనేమో పులుల్లాగా ప్రవర్తిస్తారు. ఇక్కడ అసెంబ్లీకి రాగానే పిల్లులు అయిపోతారు. ఎందుకంటే ఇక్కడ వారి మాటలు రికార్డ్ అయితాయి కాబట్టి.

కేంద్ర ప్రభుత్వమే వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు ఇస్తున్నదని చెబుతున్నారు వాళ్లు. రెండువేల పదహారు రూపాయలు మొత్తం మేమే ఇస్తున్నామంటున్నారు. తరువాత సగం ఇస్తున్నామని చెప్పారు. మొత్తం లేదు, సగం లేదు అధ్యక్షా. కేవలం రూ.217 కోట్లే వారు ఇస్తున్నారు. అలాగే ప్రమాద బీమా పథకం. రైతుల కోసం బీమా అనేది దేశంలోనే ఎక్కడా లేదు. రైతు చనిపోతే కుటుంబం రోడ్డున పడుతుంది, పిల్లలు ఆగమయిపోతారు, చదువుకోవడానికి డబ్బులుండవు. అట్లాంటి రైతుల దురదృష్టం కొద్దీ చనిపోతే 48 గంటల లోపు రైతుబీమా డబ్బు ఐదు లక్షల రూపాయలు, కేవలం 48 గంటల్లో వారికి ఇప్పిస్తున్న దమ్మున్న ముఖ్యమంత్రి మన కేసీఆర్ గారు అని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను.

1100 గురుకులాల్లో మధ్యాహ్నం సన్నబియ్యంతో విద్యార్థులకు భోజన పథకం అమలుజరుపుతూ, ఒక్కొక్క విద్యార్థి మీద రూ.1.25 లక్షలు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పాలనలో పురుగులు పడ్డ బియ్యం, ముక్కిపోయిన బియ్యం, రెండు వందల మంది విద్యార్థుల అస్వస్థత గతంలో ఇటువంటి వార్తలు మేము

పేపర్లలో చూసేవాళ్లం. అబద్ధాలు చెప్పడం లేదు. మా నాయకులను అడగండి, ఇది వాస్తవమా కాదా అని. దానితోపాటు మ్యారేజి ఇన్సెంటివ్ స్కీం, ఓవర్సీస్ స్కాలర్షిప్స్ క్రింద రూ.20 లక్షలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. ఇన్ని పథకాలు అమలుచేస్తుంటే ప్రతిపక్షాలకి ఇవేవీ కనిపించడం లేదు అధ్యక్షా. కాబట్టి ఇన్ని డబ్బులు వృద్ధుల పింఛన్లు కావచ్చు, కళ్యాణ లక్ష్మి కావచ్చు, షాదీ ముబారక్ కావచ్చు, పిల్లల చదువులు కావచ్చు ఇటువంటి అనేక పథకాలకి డబ్బుల పంపిణీ కార్యక్రమాన్ని లారీల్లో తీసుకువెళ్లి డబ్బులు పంపిణీ చేయాలని చీఫ్ సెక్రటరీగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

2.00 మ. ఈ చెక్కులు నేరుగా ట్రాన్స్ఫర్ అవుతుంటే ప్రతిపక్ష నాయకులకు కనపడడంలేదు, వినబడడంలేదు. కళ్లు లేని కబోదుల్లాగా మాట్లాడుతున్నారు. నేను ఎంతో బాధతో, ఆక్రందనతో మాట్లాడుతున్నాను. నన్ను క్షమించండి అధ్యక్షా. మీకు దమ్ము ఉంటే, బి.జె.పి., కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నేను చెప్పిన ఆన్ రికార్డ్ పథకాలు ఏ ఒక్క రాష్ట్రంలో ఉన్నా చెప్పండి నేను శాసనసభ నుండి బయటకు వెళ్లిపోతాను. స్వయంగా దేశ పాలకులైన గుజరాత్, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇటువంటి పథకాలు ఉన్నాయా. ఎంత బాధగా ఉంటుందంటే, నాలుగు లక్షల కోట్ల రూపాయలతో తెలంగాణ ట్యాగ్లైన్ అయిన నీళ్లు, నిధులు, నియామకాలు చేపట్టాము. నీళ్లు లేకపోతే లక్షా, 25కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు వంటివి కట్టి యావత్ తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. నిధులు తెచ్చింది వాస్తవం కాదా, ఇది వెల్ఫేర్ కాదా, తద్వారా తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది వాస్తవం కాదా, పంజాబ్ను దాటిపోయిన మాట వాస్తవం కాదా, నేను మాట్లాడే దానిలో ఏమైనా తప్పు ఉంటే చెప్పండి. ఈరోజు మేము ఇన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నాము.

కొన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి ఉంటే, సంక్షేమం ఉండదు, సంక్షేమం ఉంటే అభివృద్ధి ఉండదు. ఈ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్గారు అభివృద్ధితోబాటు సంక్షేమాన్ని జోడెద్దులతో రెండు ఎడ్లను ఉరికించినట్లు ఉరికిస్తున్నారు. ఇటు అభివృద్ధి అటు సంక్షేమం రెండూ జరుగుతున్నాయి.

"కళ్యాణలక్ష్మి" నుండి "దళితబంధు" వరకు ఎన్నో కార్యక్రమాలను కేసీఆర్గారు చేపట్టారు. రైతుబంధు ద్వారా ముఖ్యమంత్రిగారు రైతులకు బంధువైపోయారు. "దళితబంధు" ద్వారా యావత్ దళిత వర్గాలకు బంధువైపోతారని అపవాదులు వేస్తున్నారు. "కళ్యాణలక్ష్మి" పథకం ద్వారా రూ.1,01,116లు ఇస్తామని అధికార పక్షం అంటే అది కానే కాదు, అసాధ్యమని ప్రతిపక్ష నాయకులు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో చాలా సార్లు సుసాధ్యమని చెప్పారు. The impossible word will say I am possible. ఇవన్నీ మాకు ముఖ్యమంత్రిగారు నేర్పారు. ఏ పథకాన్ని చేపట్టినా నిండు మనస్సుతో ఒక్క పథకాన్ని కూడా ప్రతిపక్ష సభ్యులు అంగీకరించరు. మేము "రైతుబంధు" పథకాన్ని తీసుకువస్తామంటే, అది కానే కాదు, రానే రాదు అని మల్లు భట్టి విక్రమార్క గారు అన్నారు. 24 గంటల విద్యుత్తును ప్రసరిస్తామని ముఖ్యమంత్రిగారు అధికార పక్షం నుండి మాట్లాడితే, అది పాజిబిలిటీ అయితే నేను శాసనసభలోనే ఉండనని స్వయంగా జానారెడ్డిగారు చెప్పారు. మనం ఔను అంటే వాళ్లు కాదని అంటారు.

"దళితబంధు" పథకం సాధ్యమా అని మల్లు భట్టి విక్రమార్కగారు అన్నారు. స్వయంగా వారి నియోజకవర్గంలో 5వేల మందికి రూ.10లక్షల చొప్పున పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోబోతున్నారు. గువ్వల బాలరాజుగారు, గాదరి కిషోర్గారి నియోజకవర్గం లేదా ప్రతిపక్ష పార్టీ సభ్యులు నియోజకవర్గం అని తేడా లేకుండా, పార్టీలకు అతీతంగా ప్రతిపక్ష నాయకుల నియోజకవర్గంలో కూడా ఇస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఏ విధంగా ఉండేదంటే, నీవు కాంగ్రెస్ పార్టీ అయితే నీకు పెన్షన్, ఇల్లు, విద్యుత్తును ఉచితంగా ఇస్తామని చెప్పేవారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ కాకపోతే నువ్వు డబ్బులు కట్టు అనే విధంగా ఉండేది. భట్టి విక్రమార్కగారి నియోజకవర్గంలో కూడా వేశాము కదా, హుజూరాబాద్లో

దాదాపు రూ.2వేల కోట్ల నిధులకు గానూ వెయ్యి కోట్లు మొదటి దఫాలో వేశాం కదా. 18వేల లబ్ధిదారులకు ఇస్తున్నాం కదా.

మిస్టర్ స్పీకర్:– జీవన్‌రెడ్డిగారూ, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎ. జీవన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ అంశం మాట్లాడడానికి షార్ట్ డిస్కషన్ సరిపోదు. లాంగెస్ట్ డిస్కషన్ కావాలి. ఈ వెల్ఫేర్ అంటే మామూలు వెల్ఫేర్ కాదు.

(కాంగ్రెస్ సభ్యురాలు అనసూయ గారి నుండి అంతరాయం)

అక్కా మన ఊర్లో ఎటువంటి పథకాలు వస్తున్నాయి. మీరు మీ నియోజకవర్గానికి వెళ్తే ప్రజలు మిమ్మల్ని ఎంత ప్రేమగా చూసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:– జీవన్‌రెడ్డిగారూ, తమరితోబాటు ఇంకా ఐదు మంది సభ్యులు మాట్లాడాల్సి ఉంది. తరువాత ముఖ్యమంత్రిగారి జవాబు కూడా ఉంది. కాబట్టి, తొందరగా ముగించండి.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, గతంలో రైతు సంక్షేమ పథకాలు ఇవ్వనప్పుడు, వృద్ధులకు, వికలాంగులకు పథకాలు రానప్పుడు, కళ్యాణలక్ష్మి పథకం లేనప్పుడు అందరూ పట్టణాలకు వచ్చేవారు. మల్లారెడ్డిగారు, వివేకానందగారు, గాంధీగారు, గోపీగారు, కృష్ణారెడ్డిగారి నియోజకవర్గాలకు ప్రజలందరూ వచ్చి నివసించేవారు. ఈ పథకాలు, సంక్షేమం, అభివృద్ధి, ముఖ్యమంత్రిగారి పాలన సంక్షేమ రాజ్య పాలన రాజ్యాంగంలోని "ఆర్టికల్–38" చెప్పిన విధంగా పరిపాలిస్తున్న ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో మనం ఉన్నాం. గతంలో పట్టణాలకు రండి అనేవారు. ఈనాడు పట్టణాల నుండి పల్లెలకు తరలి వెళ్తున్నారు. అది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి యొక్క పాలన, వారి గ్రేట్‌నెస్. ఈ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వలసలు ఆగిపోయాయి.

తమరి నియోజకవర్గం (సభాపతిని ఉద్దేశించి) పక్కనే ఉన్న మహారాష్ట్రనుండి కొంతమంది సర్పంచ్‌లు వచ్చి మంత్రి ప్రశాంత్‌రెడ్డిగారు, బాజిరెడ్డిగారి ఆధ్వర్యంలో అప్పుడు నేను కూడా అక్కడ ఉన్నాను. అయ్యా మేము మీ రాష్ట్రంలో కలుస్తాము, మాకు కూడా పథకాలు అమలు చేస్తారా అని కొంతమంది సర్పంచులు వచ్చి మంత్రిగారి సాక్షిగా అన్నారు. సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో లేకపోతే వాళ్లు మన రాష్ట్రానికి ఎందుకు వస్తారు. విద్యుత్తు, నీళ్లు రాకపోతే ఎందుకు వస్తారు. అంతకు ముందు మహబూబ్‌నగర్ జిల్లా నుండి కర్ణాటక రాష్ట్రానికి వలసలు వెళ్లేవారు. ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం నుండి ఇటువైపుకు వస్తున్నారు. ఇవన్నీ చెబితే రామాయణం, వింటే మహా భారతం. గాంధీ మహాత్ముడులాగా చేస్తున్నారు కనుకనే మా ముఖ్యమంత్రి కేసీఆర్‌గారిని తెలంగాణ గాంధీ అని అంటున్నాము. వారు సంక్షేమాన్ని ఫాలో అవుతున్నారు. Man becomes great, exactly in the Degree in which he works for the Welfare of his Fellowmen. తోటి మానవ జాతి కోసం ....

(బి.జె.పి. సభ్యులు రఘునందన్ రావుగారి నుండి అంతరాయం)

రఘునందన్‌రావుగారూ, మీ తొండి పంచాయితీలు ఎందుకండీ. దుబ్బాక నియోజకవర్గంలో మేము పెన్షన్‌లు ఇస్తాం, ఇది తెస్తాం, అది తెస్తాం అని రఘునందన్‌రావుగారు పదే పదే అబద్ధాలు చెప్పారు. మీరు ఏం తీసుకొచ్చారు. ఎక్కడుంది డేటా? ఏం అభివృద్ధి చేశారు లిస్ట్ ఇవ్వండని అడిగితే గమ్మున కూర్చుంటారు. అభివృద్ధి కొరకు శాసనసభలో పైసలు అడుగుతారు.

మాట్లాడే ముందు మంచి సలహాలను ఇవ్వమని నేను ప్రతిపక్ష పార్టీల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇన్ని పథకాలను వివరించడానికి సమయం సరిపోవడంలేదు. సమయాభావం వలన నేను తొందరగానే ముగిస్తాను. ప్రతిపక్ష పార్టీల వారికి కళ్లు కనిపించడలేదు. ఈ పైసలన్నీ వారికి డైరెక్టుగా ఇవ్వాలని ఇంతకు ముందు నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాను.

కంటి వెలుగు పథకం వంటి కార్యక్రమాలు వృద్ధుల గురించి చేశారు. కానీ, ప్రతిపక్షాల వారికి కూడా కంటి వెలుగు కార్యక్రమం ద్వారా క్యాంప్ నిర్వహించి ఆపరేషన్లు చేస్తే,

అప్పుడైనా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు చేసిన పనులను చూస్తారు. చేసింది చేసినట్లు చెప్పండి. చేయంది చేయలేదని చెప్పండి. తప్పులుంటే సూచనలు ఇవ్వండి. విమర్శలు చేయండి. కానీ, ఉదయం లేచిన దగ్గర నుండి అబద్ధాలు చెప్పద్దని ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను. తమరు అవకాశం ఇస్తే, ఇంకా చాలా పథకాలు ఉన్నాయి. కానీ, నేను పది శాతం కూడా చెప్పలేదు. అంత ఎక్కువ పథకాలు ఉన్నాయి.

ప్రతి ఇంట్లో సంతోషం, ప్రతి కంట్లో ఆనందం ఉంది. ఇంత గొప్పగా గతంలో ఏ ప్రభుత్వాలూ చేయలేదు. ఈ సంక్షేమ కార్యక్రమాలను ఇంకా ఇలాగే కొనసాగించాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు 42లక్షల మంది యొక్క ఆశీర్వాదం ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏ ముఖ్యమంత్రికైనా ఉందంటే కేవలం మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికే అని తెలియజేస్తున్నాను. పెద్దల ఆశీర్వాదం ఉంటే, మరో 20 సంవత్సరాలు గౌరవ ముఖ్యమంత్రిగారి పాలన కొనసాగుతుంది. సంక్షేమం, అభివృద్ధి వర్ధిల్లుతుంది, ప్రజలందరూ సంతోషంగా ఉంటారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.10 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర) :–** అధ్యక్షా, సంక్షేమం మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రం ఏర్పడిన ఏడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి మిత్రులు మాట్లాడారు. నేను విమర్శల కోసం మాట్లాడదలచుకోలేదు. సంక్షేమం అనేది మనందరి బాధ్యత, ముఖ్యంగా పాలకులు, ప్రభుత్వాల బాధ్యత. బాధ్యత కలిగిన అంశంపై మాట్లాడేటప్పుడు జరిగిన, జరుగుతున్న, జరగాల్సిన అంశాల గురించి విశ్లేషణాత్మకంగా మాట్లాడుకోవాల్సిన అవసరం ఉన్నందున నేను కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. సంక్షేమం, అభివృద్ధి అనేవి దేశానికి, రాష్ట్రానికి, ప్రభుత్వానికి రెండు కళ్లులాంటివి. సహజంగా ఏ ప్రభుత్వమైనా సంక్షేమం పేరు మీద వారు చేసుకునే కార్యక్రమాలకు సంబంధించి బహుళ ప్రాచుర్యం ప్రచారం చేసుకోవడం అనేది ఆనవాయితీగా వస్తున్నది. స్టేట్స్‌మెన్‌గా ఉన్న పాలకులు ఉంటే తప్పనిసరిగా గతంలో జరిగిన చరిత్ర నుంచి ఇప్పుడు జరిగేది, భవిష్యత్తులో జరగాల్సిన దాని గురించి కూడా స్పష్టంగా మాట్లాడుతారు. ఏడు సంవత్సరాలుగా పాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ సమాజం వెనుకబాటుతనంలో ఉండకూడదని, దోపిడీకి గురికాకూడదని, రాష్ట్రంలో ఉన్న వనరులన్నీ అందరికి సమానంగా పంచబడి తద్వారా రాష్ట్ర ప్రజలందరూ బాగా ఎదగాలనే ఆలోచనతో పోరాటం చేశారు.

శ్రీమతి సోనియా గాంధీగారు యుపిఏ ఛైర్‌పర్సన్‌గా రాష్ట్రంలోని ప్రజానికమంతా ఆ విధంగా ఎదగాలనే ఆలోచనతో ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సహజంగా ఏ రాష్ట్రమైనా, సమాజమైనా ఒక పండులాంటిది. అందులో ఒక భాగం కుళ్లిపోయి మరోభాగం బాగా ఉంటే ఆ పండు తినడానికి ఏ రకంగా పనికిరాదో, అదే విధంగా సమాజంలో కొద్దిమంది వెనుకబడి ఉండి, తినడానికి తిండి లేక, ఉండడానికి ఇళ్లు లేక చదువుకోవడానికి స్తోమత లేక బాధపడుతున్న వర్గాలు ఆ సమాజంలో ఉంటే వాళ్లందరిని బాగు చేసుకుని సమాజంలో సమానంగా తీసుకొనిపోగలిగినప్పుడే ఆ సమాజం బాగుంటుదని, ఆ రాష్ట్రం బాగా అభివృద్ధి చెందిందని చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం నిజంగా ధనిక రాష్ట్రం. అనేక సందర్భాలలో ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రం ధనిక రాష్ట్రమని చెప్పారు. సమాజంలో ఉన్న వారందరికి ఈ ఫలాలు అందాలని కోరుకున్నాము. ఉదాహరణకు దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశ పరిస్థితి ఏ విధంగా ఉండేదో మనందరికి తెలిసిందే. తినడానికి కనీసం తిండి, ఉండడానికి ఇండ్లు కూడా లేకుండేది. కట్టుకోవడానికి సరైన బట్ట కూడా లేకుండేది. Governance is a continuous process అని మనం పదే పదే మాట్లాడుకుంటున్నాము. గతంలో ఉన్న పరిస్థితుల నుంచి ఈనాటి వరకు మనం ఎక్కడివరకు తీసుకొచ్చామని ఒకసారి ఆలోచన చేస్తే స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఆకలితో చనిపోయే పరిస్థితులు ఈ దేశంలో

ఉండేవి. చివరకు అమెరికా లాంటి దేశం నుంచి గోధుమలు, పాలపిండి వంటి వాటిని దిగుమతి చేసుకుని ఈ దేశంలో ఉన్న ప్రజానీకాన్ని ఆకలి చావులతో చావకుండా కాపాడిన పరిస్థితులలో నుంచి పంచవర్ష ప్రణాళికలు తయారు చేసి పారిశ్రామికీకరణను, వ్యవసాయ రంగాన్ని బాగా అభివృద్ధి చేసి, వైట్ రెవల్యూషన్ వంటి అనేక రకాలైన పథకాలతో చివరకు దేశంలో గ్లోబలైజేషన్ జరుగుతున్న పరిస్థితులలో ప్రపంచంతో పోటీ పడే స్థాయికి గత ప్రభుత్వాలు అనేక ప్రణాళికలు కార్యక్రమాలు చేసుకుంటూనే వచ్చాయి. అందులో భాగంగానే ఇరిగేషన్ ప్రాజెక్టులు, అనేక పరిశ్రమలు, సంక్షేమం రంగం కోసం చేపట్టిన అనేక పథకాలు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, భూసంస్కరణల పేరు మీద మిగులు భూమిని తీసుకొని వచ్చి పేదవాళ్లకు పంచిన విధానం, గరీబీ హటావో అనే నినాదం ఇచ్చిన ఇందిరాగాంధీ గారి పాలన కావచ్చు, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో తీసుకొచ్చిన చిన్నచిన్న పథకాలు, ప్రజల ఆసరా కోసం ఇచ్చిన పెన్షన్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇండ్లు అనేక కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చాము. గతంలో రూ.75లు ఉన్న పెన్షను, రూ.200లకు పెంచారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ధనిక రాష్ట్రం ఆదాయం బాగా ఉన్నందున రూ.2,000 చేయడం జరిగింది. ఆ తర్వాత ఎన్నికలు రాబోతున్న సమయంలో మేము కూడా మా పార్టీ అధికారంలోకి వస్తే రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చాము. నిజమే, రాష్ట్రంలో ఆదాయం ఉన్నందున ఇస్తూ వస్తున్నాము. ఈ ప్రాసెస్‌లో కొన్ని సఫలమవుతున్నాయి. కొన్ని పూర్తిగా అమలులోకి రాకపోవచ్చు.

చౌకధరల దుకాణాల ద్వారా బిలో పావర్టీ లైనులో ఉన్న అనేకమందికి తినడానికి కనీసం తిండి ఇస్తే జీవనం కొనసాగిస్తారనే ఆలోచనతో ఈ ఏర్పాటు చేశాము. చౌకధరల దుకాణాల ద్వారా కేవలం బియ్యం మాత్రమే ఇవ్వడం కాకుండా రాష్ట్రంలో ఉన్న మిగతా నిత్యావసర సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నందున బియ్యంతోపాటు, తొమ్మిది రకాల సరుకులు కూడా ఇవ్వాలనే ఆలోచనతో అమ్మహస్తం పేరుతో తొమ్మిది రకాల సరుకులు ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమైనందున ఇంకా ఎక్కువగా ఇస్తారని ఆశించాము కానీ ఎందుకో రాష్ట్ర ప్రభుత్వం కేవలం బియ్యం వరకే పరిమితం చేసి నిత్యావసర సరుకులు ఇవ్వలేని పరిస్థితి గురించి మనం ఆలోచించాలి. వీలైతే అవి కూడా యాడ్ చేసి ఇవ్వాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 11.5శాతం జిఎస్‌డిపి బాగా ఉందని ప్రతిసందర్భంలో మాట్లాడుకోవడం జరిగింది. పర్సెంటేజ్ వైజ్ గ్రోత్ పెరుగుతున్నందున గతంలో ఇచ్చిన దానికి రెండు రెట్లు, మూడు రెట్లు అవసరమైతే నాలుగు రెట్లు ఆదాయం ఇవ్వడానికి అవకాశం ఉన్నది. అలా చేయాలని, కొన్ని పనులు చేశారని మేము ఒప్పుకుంటూనే ఇంకా కొన్ని చేయాల్సిన పనులు ఉన్నాయని అవి కూడా చేయాలని మనవి చేస్తున్నాను. భూమి లేని వారి కోసం, అలాగే పరిశ్రమలలో కూలీలుగా పనిచేసే వారి కోసం ప్రత్యేకంగా ఆలోచన చేసి వారు ఉన్నతంగా ఎదగడానికి కావలసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రత్యేకంగా రూపొందిస్తే బాగుంటుంది. మన దేశంలో మానవ వనరులు అధికంగా ఉన్నాయి. పుట్టిన ప్రతి బిడ్డ నా దృష్టిలో ఈ రాష్ట్ర సంపదగా, దేశ సంపదగా పాలకులుగా ఉన్న వాళ్లు చూడగలిగితే ఆ వనరులను సాధ్యమైనంత పెద్దఎత్తున ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపయోగపడే వనరులుగా చూసుకోవచ్చు. రాష్ట్రంలో మనం చాలా సందర్భాలలో చూస్తుంటాము. ఇది ఏ ఒక్కరివల్ల జరిగిందని, లేకపోతే మీ వల్లనే జరిగిందని, మా వల్ల జరిగింది మేము చేశాము మీరు చేయలేకపోయారని నేను చెప్పడం లేదు కానీ ఉన్న వాస్తవ పరిస్థితులను మనం గమనంలోకి తీసుకొని కనీసం ఏమైనా సహాయసహకారాలు అందుతాయనే ఆలోచనతో తమరి దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. ఉదాహరణకు గ్రామాలలో తిరుగుతుంటే అనేక ప్రాంతాలలో సంచార జాతి ప్రజలు కనిపిస్తుంటారు. వాళ్లు రోజుకు ఒక ఊరు తిరుగుతూ సాయంత్రం సమయానికి మద్యం సేవించి అక్కడే ఉంటూ వాళ్లతోపాటు అమాయకమైన పసి బిడ్డలు కూడా ఊరూరు తిరుగుతుంటారు. వాళ్లకు ఇండ్లు, పాఠశాలలు ఉండవు.

భవిష్యత్తు గురించి ఆలోచన లేదు. కానీ, వాళ్లు కూడా రాష్ట్రంలో పుట్టిన మానవ వనరులు.

2.20 మ. మనం ఏదైతే ఉత్పత్తి చేయలేమో, అదే మానవ బ్రెయిన్ అధ్యక్షా. అటువంటి బ్రెయిన్‌ని ఈరోజు మనం సంపదగా తీసుకుని, చిన్నప్పటి నుంచే పోషకాలతో తయారు చేయగలిగి, విలువలతో కూడిన ఆహారాన్ని ఇవ్వగలిగితే మంచిగా ఎదిగి, రేపటిరోజు ఒక్క రాష్ట్రానికే కాకుండా దేశానికే మేలు జరిగే పరిస్థితి ఉంటుంది. నగరాలలో సిగ్నల్స్ దగ్గర చూస్తుంటాం. పైన బాగా ఎండ, క్రింద వాహనాలు వదిలే కాలుష్యానికి మధ్యలో సిగ్నల్ పడినప్పుడు మనం చూస్తూ ఉంటాం. చిన్న చంటి బిడ్డలను చేతిలో ఎత్తుకొని, బిక్షాటన చేస్తూ, అడుక్కొంటూ ఉంటారు. వాళ్లని చూస్తూ ఉంటే నిజంగా మన దేశం, రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందుతూ ముందుకు పోతుంటే, ఇంకా మన కళ్ల ముందే పాపం ఆ పసిబిడ్డ ఏం చేశాడు, కళ్లు మూసుకుని ఉంటాడు, కాళ్లు వేలాడబడి ఉంటాయి, చేతులు ఒడిలిపోయిన కూరగాయల లాగా వేలాడుతుంటాయి. అటువంటి వాళ్ల గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, ఆ పసి బిడ్డ కూడా మన సంపదే అధ్యక్షా. అటువంటి సంపదను ఆ రకంగా ఒడిలిపోయేటట్లుగా చూస్తూ ఉండటం కరెక్టు కాదని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చాలా ఆసుపత్రుల దగ్గర ఉదాహరణకు బసవతారకం ఆసుపత్రి దగ్గర నుంచి మొదలుపెడితే ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల వరకు ఇలా రకరకాల ఆసుపత్రులకు వచ్చే జనం అక్కడ ఉండే పరిస్థితుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పేషెంట్లు లోపల ఉంటే, బయట ఎవరో కొద్దిమంది దాతలు ఆహారం తీసుకువచ్చి ఇచ్చే ప్రయత్నం చేస్తుంటారు. ఆ పేషెంట్ల కోసం వచ్చిన వారు పెద్దఎత్తున బారులు తీరి ఆ ఆహారం కోసం అక్కడ నిలబడి ఉంటారు. ఆ ఆహారం తీసుకున్న తర్వాత కనీసం కూర్చొని తినడానికి స్థలం గాని, మంచినీటి వసతి గాని ఉండదు. అటువంటి స్థలాల్లో కూడా కొన్ని షెడ్స్ ఏర్పాటు చేయడంతోపాటు కొద్దిగా మంచినీటి వసతి కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అవసరమైతే ప్రభుత్వం నడుపుతున్న 5 రూపాయల భోజన పథకాన్ని అటువంటి ఆసుపత్రుల దగ్గర ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రకంగా గతంలో బిక్షాటన చేసిన సంఘటనలు జరిగినప్పుడు నాకు బాగా గుర్తు ఉంది. ఆ మధ్యకాలంలో ఆపివేశారు. 1978 సంవత్సరంలో కోనేరు రంగారావు గారు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సందర్భంలో శంకరన్ గారు సోషల్ వెల్ఫేర్ శాఖలో సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఆ సమయంలో ఆ విధంగా బిక్షాటన చేస్తూ, నిరుపయోగంగా మారుతున్న మానవులందరి కోసం ఒక హాస్టల్ లాంటిది ఏర్పాటు చేసి, అందులో వారందరిని తీసుకుని పోయి కొద్దిగా శిక్షణ ఇప్పించి, కొద్దికాలం నడిపారు. ఆ తరువాత రోజులలో అది ఆగిపోయింది. ప్రస్తుతం నడవడం లేదు. ప్రభుత్వం నిజంగా సంక్షేమం గురించి ఆలోచన చేస్తున్నట్లయితే, మరొక్కసారి ఆలోచన చేసి ఆ హాస్టల్ నడిచే విధంగా ముందుకు తీసుకుని పోవాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

ప్రభుత్వం డయాలసిస్ అన్ని జిల్లాల్లో ఉచితంగా చేస్తోంది. కాని చాలా సందర్భాలలో గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడి పేషెంట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మని మాకు చెబుతున్నారు. ఆర్టీసి బస్సులో రవాణ కొరకు మేము ఖర్చు పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నాం, కాబట్టి కనీసం కన్సెషన్ పాస్ లాంటిదో లేకపోతే ఉచితంగానో ప్రయాణం చేసుకోవడానికి అవకాశం ఇప్పించే విధంగా చూడమని చెబుతున్నారు. అలాగే సఫాయి కార్మికులు, బండలను కొట్టే వారి జీవితాల గురించి ఆలోచన చేసి, వారు ఉన్నతంగా ఎదగడానికి, ఈ సమాజంలో బతకడానికి వారికి ఇచ్చే జీతాలను కొద్దిగా పెంచాలని ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ సమాజంలో అందించగలిగినప్పుడే నిజమైన సంక్షేమాన్ని రాష్ట్రంలో తీర్చిదిద్దగలం. ప్రతి నెలా పెన్షన్స్ తదితర కార్యక్రమాలు

తాత్కాలికంగా వారు బతకడానికి పనికి వస్తుంది తప్ప, భవిష్యత్తు తరాలను నిర్మించడానికి మాత్రం తప్పనిసరిగా వైద్య, విద్య మీద ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి నిర్మాణం చేయగలిగినప్పుడు, భవిష్యత్తులో ఎదిగి, వారంతా కూడా ఉపయోగపడతారని నేను ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. దాంట్లో భాగంగానే నిన్న వారు చెప్పిన పల్లె దవాఖానాలు పెద్ద ఎత్తున అన్ని గ్రామాలలో సాధ్యమైనంత తొందరగా ప్రారంభించగలిగితే మంచిదని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యకు సంబంధించి, గతంలో ప్రభుత్వం చాలా సందర్భాలలో ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందరికీ ఒకే రకంగా అందేటట్లుగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతీ మండలంలో కనీసం మూడింటిని ఏర్పాటు చేస్తామన్నారు. బాలబాలికలకు సపరేటుగా ఏర్పాటు చేస్తామన్నారు. కాని ప్రభుత్వం ఇంతవరకు ఆ కార్యక్రమాలు మొదలుపెట్టలేదు. కనీసం ఇప్పుడైనా కొన్ని మండలాలలో దశల వారీగా మొదలుపెడితే భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలు వాటిని కొనసాగించే పరిస్థితి ఉంటుంది. ఆ సమయంలో మీ ప్రభుత్వమున్నా, మా ప్రభుత్వమున్నా ఎవరనేది తెలియదు కదా. మనం వేసే పునాది ఆ విధంగా చేయగలిగితే గ్రామాలలో ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రపంచీకరణ జరుగుతున్న ఈ పోటీ పరీక్షలలో తట్టుకుని నిలబడగలుగుతారు.

గ్రామాలలో తెలుగుమీడియం చదువుకుని వచ్చిన పిల్లలకు, ఇక్కడ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుకున్న పిల్లలకు కలిపి ఒకటే పరీక్షలో పోటీ పెడితే ఖచ్చితంగా గ్రామాలలో తెలుగుమీడియం చదువుకుని వచ్చిన పిల్లలు వెనుకబడే ఉంటారు. మనం అనుకున్న లక్ష్యాలను చేరడానికి దూరమవుతుంది కాబట్టి ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎల్‌కెజి నుచి పిజి వరకు ఉచిత విద్యను కొన్ని మండలాలలో అయినా దశల వారీగా పనులు ప్రారంభించి, వాటిని ఏర్పాటు చేయండి. ఒక సెంటర్‌లో ఎల్‌కెజి నుంచి పిజి వరకు చదువుకోవాలని ఆసక్తి ఉన్న అన్ని వర్గాల వారికి ఉచితంగా అక్కడ చదువు చెప్పబడుతుంది, ఉచిత వసతి కూడా ఏర్పాటు చేయబడుతుంది, అందరికీ ఒకటే మీడియంలో నాణ్యమైన విద్య ఇవ్వబడుతుంది. ఆ విధంగా చేయాలని, చేస్తారని నేను ఆశిస్తున్నాను.

అలాగే గతంలో ప్రభుత్వం 57 సంవత్సరాలకు పెన్షన్స్ ఇస్తామని చెప్పడం జరిగింది. కాని ఇంకా మొదలు పెట్టలేదు. విడో పెన్షన్స్, ఓల్డేజ్ పెన్షన్స్ అలాగే అర్హత ఉన్న వారు పెన్షన్స్ కోసం దరఖాస్తు చేసుకుని చాలా సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారు. చాలా మండలాలలో కొన్ని వేలు పెండింగులో ఉన్నాయి. అవి కూడా క్లియర్ చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో అసైన్‌మెంట్ ల్యాండ్స్ క్రిందనో లేకపోతే ఇండ్ల పట్టాల క్రిందనో వారికి ఇచ్చిన భూములను చాలా సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం అనేక కారణాల చేత వెనక్కి తీసుకోవడం జరిగింది. భూమి అనేది చాలా విలువైనది. భూమి ద్వారా ఆయనకు ఆత్మ గౌరవం కూడా వస్తుందనే ఆశతో ఆనాటి ప్రభుత్వాలు భూములు ఇవ్వడం గాని, వాళ్లు దాన్ని కాపాడుకుంటూ రావడం గాని జరుగుతున్నది. అటువంటి భూములకు సంబంధించి ప్రభుత్వాలు ఏ అవసరమున్నా, ఎక్కడి నుంచైనా భూసేకరణ చేయవచ్చు గాని అసలే భూమి లేని వారికి ఎవరో కొద్దిగా భూమి ఇస్తే, ఆ భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం వల్ల ఉపయోగం లేదు, లేకపోగా ఇంకా నిస్తేజంగా వారు మారే ప్రమాదం ఉంది. కాబట్టి అటువంటి భూములను తీసుకోకుండా ఉండే విధంగా ఆలోచన చేయాలని నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఉదాహరణకు ఒక సంఘటన మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. దీనిని పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను.

(ఇంతలో బెల్ మోగింది)

నేను చెప్పేవన్నీ సూచనలే సార్, ఎక్కడా డీవియెట్ కావడం లేదు, వేరే రకంగా కూడా మాట్లాడటం లేదు.

మిస్టర్ స్పీకర్:- త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, నేను చెప్పేవన్నీ మనందరం కలిసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం ఆలోచన చేసి పని చేయాలని చెబుతున్నాను. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి, వరాట్లాడి, సమాధానమిస్తారని నేను ఆశిస్తున్నాను. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తొర్రూర్ గ్రామంలోని సర్వే నెం.383/1లో గల 85 ఎకరాలు 1940 సంవత్సరం నుంచి 2019 సంవత్సరం వరకు వంశపారం పర్యంగా దాదాపు 200 దళిత కుటుంబాలు సాగు చేసుకుంటూ వచ్చాయి.

2.30 మ. మధ్యలో 2008వ సంవత్సరంలో రాజీవ్ స్వగృహ ఇండ్లను నిర్మిస్తున్నాం దానికోసం భూసేకరణ చేస్తున్నామని ఆనాటి ప్రభుత్వం రాజీవ్ స్వగృహ కోసం సేకరణ చేసే క్రమంలో భాగంగా వారికి ఆనాడు ఉన్న విలువ ప్రకారం 23 లక్షల 50 వేలు ఉంటే ఒక లక్షాయభైవేలు ఇచ్చి మిగతా డబ్బులు ఇస్తాం లేకపోతే ఈ భూమిని తీసుకోము, అప్పటి వరకు మీరే సాగు చేసుకోవచ్చని చెప్పారు. అక్కడి రాజీవ్ స్వగృహ ఇల్లులు నిర్మిస్తామో లేదో అనే నుమానంతో. అంతిమంగా రాజీవ్ స్వగృహ నిర్మించలేదు అప్పటి నుంచి వారు సాగు చేసుకుంటూ వస్తున్నారు. ఆ క్రమంలో ఈ మధ్య కాలంలో మొన్న ఎంఆర్వోగారు వెళ్లి మీరు సాగు చేసుకునే కార్యక్రమాన్ని ఆపండి, రాజీవ్ స్వగృహ పేరు మీద ఉంది. ఇది మేము తీసుకుంటున్నాము. దీనిని వేలం వేయబోతున్నాం అని చెప్పి వారిని ఖాళీ చేయించే పరిస్థితి. ఆ భూమిని సాగు చేసుకుంటున్న రెండు వందల కుటుంబాల వారు ఒక్కసారే రోడ్డున పడితే ఎంత బాధ ఉంటుందో ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అవి జరగకుండా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఇండ్ల స్థలాలకు సంబంధించి గత ప్రభుత్వాల హయాంలో చాలా చోట్ల భూములు సేకరించి ఇండ్ల స్థలాలకు ఇచ్చేవారు. ఆ విధంగానే మన రాష్ట్రంలో దాదాపు అన్ని గ్రామాల్లో ప్రతి దగ్గర కాలనీలు ఏర్పడ్డాయి అంటే ఆ విధంగా భూములు సేకరించి ఇచ్చినవే. మనం ఏడు సంవత్సరాల నుంచి ఎక్కడా భూములు సేకరించి ప్లాట్లు చేసి ఇవ్వడం లేదు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అర్హత కలిగిన వారందరికి మంజూరు చేసే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం వస్తే ఒక ఇల్లు కాదు డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టుకోవచ్చు అని ఈ ప్రభుత్వం హామీ ఇస్తే చాలా మంది దానికోసం ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదు. ఇండ్ల స్థలాల పంపిణీ జరగడం లేదు. డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా రావడం లేదు. ఇండ్ల స్థలాలు కోసం గ్రామాల్లో భూములు సేకరించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా స్వంత భూమి కలిగిన వారికి ఐదో, ఆరో లక్షల రూపాయల ఇచ్చి ఇల్లు నిర్మించుకోమని ఎన్నికల సందర్భంగా కూడా చెప్పారు. ఆ విధమైన ఆలోచనను అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాలలో చాలా మందికి ఇండ్ల స్థలాలు ఉన్నాయి. వారికి ఇండ్లు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారు పేరెంటల్ అప్రోచ్‌తో పదే పదే చెబుతుంటారు, నిజంగా నేను దానిని స్వాగతిస్తున్నాను. పాలకులు ఎప్పుడూ కూడా పేరెంటల్ అప్రోచ్‌తో రాష్ట్రంలో ఉండే ప్రజలు తప్పు చేస్తే కూడా పొరపాటున ఏదైన మాట్లాడితే కూడా దానిని మన్నించి వారికి న్యాయం జరిగేటట్లుగా చూడడం అనేది ప్రభుత్వానికి ఉండాల్సిన హ్యూమన్ యాంగిల్ అధ్యక్ష. రాష్ట్రంలో పనిచేస్తున్న కొన్ని వేల మంది ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్లలో చాలా మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారున్నారు. ఉద్యోగాలు రాక సొంత గ్రామాల్లో అందుబాటులో ఉండే ఇజీయస్‌లో పని దొరికింది కదా అని ఫీల్డ్ అసిస్టెంట్లుగా జీవనం సాగిస్తూ, పెళ్లిలు చేసుకుని కుటుంబాలను కూడా ఎస్టాబ్లిష్ చేసుకుని కొన్ని వేల మంది ఉన్నారు. వీరంతా కూడా బలహీన వర్గాలకి చెందిన వారు, పేదలు, గిరిజనులు, దళితులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు, వారందరిని ఒకేసారి సమ్మె చేశారనే కారణంచేతనో, దేని కారణం చేతనో ప్రభుత్వం వారందరిని తొలిగించింది. ఇదే విషయాన్ని పొద్దున మా గౌరవ సభ్యురాలు సీతక్క గారు కూడా ప్రభుత్వానికి దండం పెట్టి విజ్ఞప్తి చేసింది. నేను కూడా పదే పదే దండం పెట్టి చెబుతున్న

వారంత పేదవారు కాబట్టి ఒకసారి తిరిగి ఆలోచించి ఏమైన తప్పు చేసివుంటే మన్నించి వారిని తిరిగి విధుల్లోకి తీసుకుంటే కనీసం చాలా మందికి నిరుద్యోగ సమస్య తీరుతుందని నేను భావిస్తున్నాను.

MR.SPEAKER:- Please, conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్ష, అలాగే ఇంకొక చిన్న సమస్య. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు సబంధించి, ఆయన ప్రత్యేకంగా వచ్చి నన్ను కలిశారు. నిజామాబాద్ జిల్లా మల్లెపాడు శివారు, బందపల్లి కృష్ణా అనే వ్యక్తి సరిహద్దులో దేశ సేవ చేసి 1998వ సంవత్సరంలో పదవి విరమణ చేశాను. నాకు మంగల్‌పాడు గ్రామంలో సర్వే నెం. 55/19లో ఎ.1.20 గుంటల భూమిని ప్రభుత్వం ఇచ్చింది. నా కుమార్తె వివాహం నిమిత్తం సదరు భూమిని అమ్మకం చేయడానికి No Objection Certificate కోసం జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పిస్తే వారు ఈ సమస్య ధరణి పోర్టల్ ఉంది, No Objection Certificate ఇవ్వలేనని చెబుతున్నారు. గత ఆరు నెలల నుంచి సదరు సర్టిఫికెట్ గురించి తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. ఇది రాష్ట్రంలో ఉన్న మాజీ సైనిక ఉద్యోగులందరి సమస్య. దయచేసి ప్రభుత్వం పరిశీలన చేసి, వారు పది సంవత్సరాల తరువాత ప్రభుత్వం వారికిచ్చిన భూమిని అమ్ముకోవడానికి అవకాశం ఉందంటున్నారు, ఒకవేళ అది చట్టపరంగా ఉంటే పరిష్కరించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే సంక్షేమం అనేది మనం నిరంతరం కొనసాగించాల్సిన అంశం, అభివృద్ధితోపాటు సంక్షేమం జరగాల్సిందే. ఈ సంక్షేమం అనేది మనందరి బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తిసూ, మా ప్రభుత్వం మాత్రమే చేస్తుంది. గత ప్రభుత్వాలు చేయలేదు. గతంలో అక్కడ కుర్చున్నవారంతా ఏం చేశారని పదే పదే వారు మాట్లాడుతూ చెబుతున్నారు. మీరే మీరే అంటే ఎవరు అధ్యక్ష? మేము కాంగ్రెస్ పార్టీ వారము, అంతకు ముందు తెలుగుదేశం పార్టీ ఉంది. ఆ పార్టీలలో మేము ఉన్నాం, మీరు కూడా ఉన్నారు. అది బాగాలేక తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు అని మీరు ప్రయత్నం చేశారు, మా నాయకత్వం ఆలోచన చేసింది అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మన లక్ష్యాలు ఎమిటీ, ఏం చేయబోతున్నాం అనే విషయాలు మాట్లాడుకోవాలి తప్ప, పదే పదే మీ ప్రభుత్వ హయాంలో అది చేయలేదు ఇది చేయలేదు అంటున్నారు. అది బాగాలేకనే కదా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంది. కాబట్టి దయచేసి దానిజోలికి పోకుండా – ఇంకోమాట కూడా నేను చెప్పదలచుకున్నాను. కరెంటు మేమే ఇచ్చాం, హైదరాబాదు నగరానికి తాగునీరు మేమే ఇచ్చాం అని అంటున్నారు. మీరు హైదరాబాదుకు ఏ ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకువచ్చారు. మంజీరా నది నుంచి మేమే తీసుకువచ్చాం. కృష్ణా నుంచి ఫేజ్– I,II మేమే తీసుకువచ్చాం. గోదావరి, శ్రీపాద యల్లంపల్లి నుంచి ప్లాన్ చేసి మేమే తీసుకువచ్చాము. గండిపేట నుంచి అప్పటి ప్రభుత్వం వారు చేశారు. ఇవి కాకుండా మీరు హైదబాదుకి తీసుకువచ్చిన నీళ్లు ఏం ఉన్నాయి. Sir, it is a continuous process. ఏ ప్రభుత్వాలు ఉన్నా చేస్తునే ఉంటారు. అందులో భాగంగా చేస్తున్నారు. కరెంటు కూడా అలాగే. 24 గంటలు కరెంటు ఎలా ఇచ్చారు? అప్పటి ప్రభుత్వాలు మొదలు పెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తై ప్రొడక్షన్‌లోకి వచ్చాయి కాబట్టి, ఇవ్వగలిగారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొదలైన ప్రాజెక్టులు యాదాద్రి, భద్రాద్రి మరియు చత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంట్. యాద్రాద్రి పూర్తి కాలేదు, భద్రాద్రి పూర్తి కాలేదు. ఛత్తీస్‌ఘడ్‌తో నుంచి వచ్చిందో రాలేదో నాకు తెలియదు. మరి ప్రొడక్షన్ ఎక్కడి నుంచి తీసుకువస్తున్నాం. గత ప్రభుత్వాలు మొదలు పెట్టినవే కదా. కాబట్టి మనం పదే పదే వారు ఇవ్వలేదు, మేమే ఇచ్చామని చెప్పడం సరైనది కాదు. వాళ్లు మొదలుపెట్టారు, పునాదులు వేశారు, చేసుకుంటూ వచ్చారు, మనం చేసుకుంటూ పోతున్నాం. వీటన్నింటి ద్వారా ఈరోజు వచ్చే ఆదాయం కూడా గతంలో ప్రభుత్వాలు వేసిన పునాదుల ద్వారా వచ్చిన దానిలో నుంచే వస్తున్నాయి.

దానిని మనం సద్వినియోగం చేసుకుని ముందుకు పోయే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలి. ఇటు

అభివృద్ధి, అటు సంక్షేమం చేసే విధంగా ముందుకు పోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, నేను సూచించిన వాటిలో సంక్షేమ కార్యక్రమాలను తప్పనిసరిగా చేస్తారని ఆశిస్తు ముగిస్తున్నాను.

2.40
3.10
మ.

